REGISTER No. M. 1118. సాలుడా సం॥ 1-కి రూ. 24-0-0. విడిపత్రిక 1-కి 0-1-6.

ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపఁబడును 3/1019

Post Box No. 212. Telephone No 2544

సంపుటము ౧౭ | చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 29-వ తేదీ బుధవారము | సంచిక ౨౫౨
Vol. 17 | MADRAS, WEDNESDAY, 29th JANUARY 1930 | No. 252

శ్రీ శుక్లనామ సంవత్సర పుష్యమాస బహుళ అమావాస్య

2-వ ఆంధ్రరాష్ట్ర అర్చక మహాసభ

భీమవరములో శ్రీమాన్ డి. హెచ్. వి. రంగాచార్యులుగారి అధ్యక్షోపన్యాసము

(సోమవారం తరువాయి)

ఈనాంపట్టాలు


ఈనాంపట్టాలను గురించి కొంతమనవి. ఈనాంస్టేటుమెంట్లు, ఈనాంరిజష్టర్లు తయారుచేయబడినవి. ఈనాంరిజష్టర్ల ననుసరించి ఈనాంపట్టాలు యివ్వబడినవి. కాని ఈయూటికి ఒకదానికొకటి సంబంధము లేకనేలేదు. ఈనాంస్టేటుమెంటు యొక్క 6-వ కలము ఈనాము లక్ష్యమైన విషయము తెలియచేయుటకు ఏర్పాటుచేసినందున ప్రతి ఈనాంరిజష్టరులో ఈ 6-వ కలములో, నిత్యనైవేద్యదీపారాధనకనియు, ధూపదీపనైవేద్యమునకనియు వ్రాయబడియున్నది. దీనినిబట్టి ఈనాంరిజష్టరుయొక్క 8-వ కలము తయారుచేయబడినది. ఈనాము యెందుకొరకుపుట్టబడ్డది ఈ 8-వ కలము తెలుపును. ఈనాంస్టేటుమెంటుయొక్క 6-వ కలములో తెలియచేయబడిన, నిత్యనైవేద్య దీపారాధన ధూపదీపనైవేద్యము అను పదములను యింగ్లీషువారు మార్పులలో ఒక్కొక్కసెక్షను ఆఫీసరు ఒక్కొక్క విధముగా మార్చినారు. కొందరాఫీసర్లు పూజకనియు, కొందరాఫీసర్లు నిత్యనైవేద్యమునకనియు, కొందరాఫీసర్లు సంతతము నౌకరీనియు, కొందరాఫీసర్లు నౌకరీచేయుటకనియు, దేవాలయసంరక్షణకనియు వ్రాసియున్నారు. ఎవరెట్లు వ్రాసిన అట్టి ఈనాం కమీషనరుగారు ఛాయులర్సిగారు మరుచుకొంతో సర్వలోకంబూరాదాయని ఈనాంపట్టాలు యిచ్చుటలో వీటన్నిటికిని దేవాలయసంరక్షణ అను ఒకేపదమును ప్రయోగించినారు. ఈనాంస్టేటుమెంట్లు, ఈనాంరిజష్టర్లు, ఈనాంపట్టాలు ఇట్టి అంకతవకలతో కూడికొనియున్నవి. ఈనాం ఈనాంపట్టాలయొక్క 3-వ కలములోని విషయములు సరిగా జరుగబడినంతకాలము నిరభ్యంతరముగా అనుభవింప గలందులకు మీకును మీ వారసులకును పన్ను లేకుండా ఈనాము ఖాయపర్చబడినది - అని వ్రాయబడియున్నది. హక్కులోనికి నాధ్యులయుండరు లేరు. ఇందుచే ఈ భూములు అర్చకులకు యిచ్చినట్లు స్పష్టమగుచున్నది. గనుక ఈనాంపట్టాలు కూడా అర్చక ఈనాముతేయని చాటుచున్నవి చెప్పుచున్నవి

92వ సెక్షను స్కీముదావాలు

సివిల్ ప్రొసీజరుకోడ్డు 92 వ సెక్షను స్కీముదావాలను గురించి కొంతమనవి చేయవలసియున్నది. ఈ సెక్షనుక్రింద తేబడిన దావాలు దాదాపు యూపత్తుపలుకుబడిగల గ్రామసమూహములవలన తేబడినవి అయియున్నవి. తిరికివిరుద్ధముగా, అర్చకుడు యేకాకియై అనేకసందర్భములలో యీదావాలలో పనిచేయవలసివచ్చినది. అర్చకుడు కోర్టుకొక్క తనహాజరుకు తాను పనులు కొందుకొనవలెనన్న అర్చకుని కేసరికమ్మచే పరితుగు పలహాను యిచ్చి వాదించు న్యాయవాదులు దేవాలయఅర్చకుని యందు న్యాయమైన మన్యములూ గలిగిన గ్రామస్థులందరు యేకీభవించి అర్చకునిపై దండెత్తుటవలన అర్చకుడు అక్రమస్థుడుగా కన్పట్టుట కవకాశములు కలిగించినం దేవాదాయములనేడి సత్యదూరములను కొన్ని యూహాపోహాలను ఆధారము చేసికొని న్యాయమూర్తులు దేవాలయపు భూములనేడి అభిప్రాయమునకులోనైరి. సిద్ధిపరులకు అర్చకుల తమవాక్కులను సమర్థించుకొనుటకు న్యాయసభలో నివేదించవలసిన సందర్భముచేసినంతయు నివేదించి వ్యాజ్యమాడిరి. ఇట్టి వ్యాజ్యములన్నింటిలో, ఆగమశాస్త్రములను, ఆచారసాంప్రదాయములను, అనుసరించి, న్యాయాన్యాయముల నిర్ణయించి అర్చకులకు అనుకూలము చేసినారు. దేవాలయ భూములని, న్యాయమూర్తులు యూహించుటకు కారణములు దేవాదాయమని ఈనాంరిజష్టరులో వ్రాసియుండుటయే అయియున్నది, దేవాదాయమని వ్రాసియున్నంతమాత్రమున దేవాలయపు భూములని భావించుట తప్పని ఇటీవల న్యాయమూర్తులగు రామేశంపంతులుగారు తీర్మానించినారు ఎ. ఐ. ఆర్. 1928 వ సంవత్సరము మద్రాసు 282 పేజీలో చూడిన తెలుపకగలరు. ఈ తీర్పు తదనంతరం సివిల్ ప్రొసీజరుకోడ్డు 92 వ సెక్షను దావాలు అంతరించినవి.

ప్రభుత్వపరిపాలన

దాదాపు దేవాలయ స్థాపనలు యావత్తు హిందూ ప్రభువులవలను, జమీందారులవలను జరుగబడినవి. వారి స్వంతద్రవ్యములవలన వారిచే పరిపాలింపబడినవి. అటుపై వచ్చిన ప్రభుత్వములు అంతగా జోక్యము కలిగించుకొనలేదు. మాది చూపనట్లు యూరకొనినవి. ప్రస్తుతపు మన బ్రిటీషు ప్రభుత్వము 1817 వ సంవత్సరములో జోక్యము కలిగించుకొనినది. పరిపా,



ధికారము చీనియ్యాబోర్డుకు యివ్వబడి 1817 మొదలుకొని 1840 వరకు బోర్డువల్ల పరిపాలింపబడినవి. ఇట్లయ్యును అర్చకుల స్వాధీనమందున్న క్షేత్రములలోనున్న యీ భూములు అర్చకులకే వదలివేయబడినవి. అర్చకుల భూములైనందుకు ప్రబలనిదర్శనము. క్రైస్తవ మిషనరీల సలహాలచే 1840 మొదలుకొని పరిపాలనయందు ప్రభుత్వలోకము వదలుకొనినది. 1858 వ సంవత్సరములో అప్పటి చక్రవర్తినియగు విక్టోరియా మహారాణిగారు మతధర్మములతోగాని మతపూజలతోగాని లోకులకు కలుగజేసుకొనుదురా తాము కోపోద్రిక్తులము మా గాఢమైన ఆగ్రహమునకు పాత్రులగుదురని మేము కట్టిగ మందలించుచున్నామని రాజశాసనము నొకదానిని ప్రకటించిరి. వీరి ఆజ్ఞను శిరసావహించి 1860 వ సంవత్సరము 20-వ నంబరు ఆక్టును ఇండియా గవర్నమెంటువారు జారీచేసిరి. కమిటీలకు పరిపాలన యొప్పగించిరి. ఈ శాసన మంత తృప్తికరముగ లేదని 1870 వ సంవత్సరములో కీర్తిశేషులగు ఆనరబిల్ రామయ్యంగారు వేరొకబిల్లును తెచ్చిరి. కాని, బిల్లు అసంపూర్తిగా నున్నదని అడ్వకేటు జనరల్ గారు అంగీకరించక త్రోసివేసిరి. ఇందుచే కమిటీవారు వేరొకబిల్లును తెచ్చిరి కాని ఇండియా గవర్నమెంటు అంగీకరించినదిగాదు. తరువాత వేరొకకమిటీ యేర్పడి వేరొకబిల్లును తెచ్చెను. అదియును యిండియాగవర్నమెంటువారిచే అంగీకరింపబడినదిగాదు. ముస్తఫాగుయల్ల బిల్లుకూడా యిదేవిధముగ త్రోసివేయబడినది. ఆనరబిల్ శ్రీనివాసయ్యంగారు 1913 వ సంవత్సరములో వేరొకబిల్లును తెచ్చిరి ఈ బిల్లుకూడా త్రోసివేయబడినది తరువాత ఆనరబిల్ గోవిందరాఘవయ్యరు శేషగిరయ్యరుగార్లు వేరొకబిల్లును తెచ్చిరి ఇదియు అంగీకరింపబడినదిగాదు. ఆటుపై ప్రస్తుతపు మతధర్మాదాయముల చట్టము తేబడినది.

మతధర్మాదాయముల శాసనము

ప్రస్తుత మతధర్మాదాయముల శాసనోత్పత్తికి కారణము, బ్రాహ్మణ బ్రాహ్మణేతర వైమనస్యము దేవాలయములలో మఠములలో బ్రాహ్మణాధిక్యత ఎక్కువ. బ్రాహ్మణాధిక్యత నణగద్రొక్కి అప్పట్లో బ్రాహ్మణేతరపక్షమునకు నాయకుడుగను ప్రభుత్వమునకు ప్రధానమంత్రిగను నున్న పానుగంటి రామరాయణింగారు, హిందూమత ధర్మాదాయముల సక్రమపరిపాలన కనుసరించినవతో మతాంతరులగు మహమ్మదీయులయొక్కయు, క్రైస్తవులయొక్కయు, యూరోపియను సభ్యులయొక్కయు సహాయముచేతను, ప్రభుత్వానుగ్రహముచేతను, శాసనముగ ఆమోదింప చేయుకొనగలిగిరి. బ్రాహ్మణాధిక్యత నణగద్రొక్కుటకే గాకున్న, సక్రమపరిపాలన యుద్దేశమైన, మహమ్మదీయుల ధర్మాదాయములకు యేల చెప్పరు. క్రైస్తవమత ధర్మాదాయములకు ఏల చెప్పరు ఒక హిందూమత ధర్మాదాయములకే చెప్పనేల? ఇందుచే బ్రాహ్మణాధిక్యత అణగద్రొక్కుటకే యనుట స్పష్టము. 1922 వ సంవత్సరం డిశంబరు నెలలో ఈబిల్లు శాసనసభకు రాబడినది 1923-వ సంవత్సరం మార్చి నెలలో సెలెక్టుకమిటీరిపోర్టు రాబడినది ఏప్రియల్ నెలలో ఆక్టుగా చేయబడినది. శాసనసభవారిచే ఆమోదింపబడిన చట్టములు గవర్నరుయొక్కయు గవర్నరు జనరల్ గారియొక్కయు అంగీకారము పొందనిది అమలులో పెట్టుటకు అవకాశములు లేవు. ఇందుచే ప్రప్రథమమున గవర్నరుగారి అంగీకారమునకు పంపబడినది గవర్నరుగారికి పంపిన చట్టములు అంగీకారముతోనో అనంగీకారముతోనో వెంటనే వచ్చుచుండెడివి. కాని యీ ఆక్టు విషయమై అట్లుగా జరిగినది మాత్రముగాదు. అలస్యము కాబడినది. ఇందుచే గవర్నరుగారు అంగీకరింపరని ఆశపడినారు. కాని అట్లుగా జరిగినది మాత్రముగాదు క్రొత్తకవున్సిలు వచ్చువరకు ఆపి, తమకు తోచిన సవరణలు సూచించి విమర్శించు క్రొత్త కవున్సిలుకు గవర్నరుగారు పంపినారు. ఆక్టు చేసినప్పుడు లేని క్రొత్తమెంబర్లు వచ్చిరనియు ఇందుచే ఆక్టునంతయు పునర్విమర్శింపవలెననియు 1924-వ సంవత్సరము జనవరి కవున్సిలులో సత్యమూర్తిగారు, రామలింగారెడ్డిగారు ఆక్షేపణలు పెట్టినారు. కాని నిష్ప్రయోజనము గాబడినవి కొందరుమెంబర్లు కొన్ని క్రొత్త సవరణలు పెట్టినారు కాని, గవర్నరుగారు అంగీకరించినవారు గాదు ఆక్టును గురించిన విమర్శన 1925 వ సంవత్సరము మార్చి ఆఖరువరకైనను అపవలసినదిగా రామనాథపురం జమీందారుగారు తీర్మానమును వొకదానిని తెచ్చినారు గాని మెజార్టీ లేనందున వీగిపోయినది గనుక కొన్ని సవరణలతో ఆక్టు ఆమోదింపబడినది. గవర్నరుగారియొక్కయు గవర్నరు జనరల్ గారియొక్కయు ఆమోదము పొందబడినది వెంటనే అమలునందు పెట్టబడినది గాని ఆక్టు అశాస్త్రీయమని అమలుపరచుటకు పోయిన బోర్డుకు ఆటంకములు గలిగినవి. ఆక్షేపణలు వచ్చినవి, దావాలు తేబడినవి ఇందుచే, శాసననిర్మాతయగు పానుగల్లు అశాస్త్రీయత నొప్పుకొని తిరిగి చట్టసవాదమును ఆపినారు

గాని, ఆపాదించిన అశాస్త్రీయతమాత్రము అంతరించదు. అష్ట అశాస్త్రీయతను, అవకతవకతను, గమనించుటచేగాబోలు ప్రభుత్వపక్షమున ప్రధానమంత్రిగారు, నేరొకనట్లు తెచ్చెదమని చెప్పుచున్నారు. చాలున్నారు. వీరయత్నము పెట్టుచున్నారుగాని, మరల్పుయింతవరకు కుదిరినదిమాత్రముగాదు మంత్రిగారి అష్టపై అతి నిరాశచేసుకొని బోర్డు మునిస్వామి నాయుడుగారిని ఆశ్రయించినది గాబోలు గట్టిమనకు సవరణలు పెట్టినారు. రామారాయణింగారి చట్టము ఒకగుటికే మ్రింగవన్న మునిస్వామి నాయుడుగారి సవరణలు కుడిని కుడికిలోని జీవుని కూడా మ్రింగెదమనుచున్నవి. మునిస్వామి నాయుడుగారి సవరణలకే భాయపడిన మతము నమసియుండుటయూ, ఆలయములు అంతరించుటయూ, మతము మంటగలయుటయూ, మతవర్గములు బలించుటయూ నిజము. నిర్వివాదము చట్టమునగల అక్రమములకు అన్యాయములకు అంతేలేదు ఏ ప్రభుత్వము ఎన్నడు కేవలనిపై మాత్రము వన్ను విధించదు గాని, యీ చట్టము కేవలపైగూడా శిస్తు విధించి తన దుఃఖవ్యక్తాంతము వెల్లడించుకొనుచున్నది. ప్రజల సాంప్రదాయములను సాకల్యముగా తెలుగని రాజనీతిస్థలకార్యనిర్వాహకులచే కూర్చబడి సంస్థానిర్మాణము గావించుచున్నది పరిపాలనయందు మతముపై మతాంతరులకు స్థానము కల్పించి మతనిర్మూలనము చేయుచున్నవి. దేవాదాయములను తదితరములకు వినియోగింప యవకాశమిచ్చి దాతలయుద్దేశ్యముల ము భంగిరచుచున్నది ఏ మతధర్మ పరిపాలనా విధానములు ఆ మతధర్మశాస్త్రగ్రంథ నిబంధనల ప్రకారము ఉండవలెను విరుద్ధముగా నుండరాదు అట్లుగా జరుపరాదు, జరిగినయెడల మహాపాతకము. .... ధర్మశాస్త్ర .... కర్మ ....

శాస్త్రవిధిని ఉల్లంఘించి తిరుగువారు తన యాజ్ఞావ్యతిరిక్తులనియూ శ్రీ మహాభారతములోని భగవద్వాక్యము ఆలయపరిపాలనా విధానములు ఆగమశాస్త్రబద్ధములు. ఈ శాసనమ ఆగమశాస్త్రములకు విరుద్ధముగా ఏర్పరచబడినది. ఆగమశాస్త్రములు త్రోసివేయబడినవి. ఇందుచేతకూడా అష్ట అశాస్త్రీయమని చెప్పకతప్పదు. శాసన ప్రభావ మిదికలిని యుండినదియున్నది.

బోర్డు

ఇక శాసననియమితయగు బోర్డు అక్రమప్రవర్తనము, అధికార దుర్వినియోగము గురించి కొంత మనవి చేయవలసియున్నది. అక్రమాన్యాయములలో కూడా క్రమపద్ధతులు గలవు బోర్డు అనుసరించుచున్న అక్రమాన్యాయములలో అట్టి క్రమమార్గములే లేవు. అక్రమపరంపరలేను, దర్శకుల ... అక్రమప్రవర్తన ... అపారము. ఇందుకు కారణము లేకపోలేదు బోర్డు నిరాధారమగుటచే కంట్రిబ్యూషను ఆధారముగా కల్పించబడినది. ఈ కంట్రిబ్యూషను దేవాదాయములపై మాత్రమే యేర్పరచబడినది అర్చకాదాయములపై చెల్లబడలేదు. దేవాదాయములపై వచ్చు కంట్రిబ్యూషనుతో బోర్డు సాంవత్సరికపు ఖర్చులకు చాలదు ఇందుచే లోటును పూర్తిచేసికొనవలసిన బాధ్యత వ్యక్తిగతముగా బోర్డుమీద పడినది లేకున్న బోర్డువారు ఉద్యోగస్థుల ... బోర్డువారికి ఉద్యోగములు ... ఇందుచే నలుప్రక్కల పొంచియున్నది. అర్చకుల భూములు స్వామివారి పేరుతో నున్న అవకాశమును చూచుకొనినది దేవాలయపు భూములుగా నిర్ణయించుటకు నడుముకట్టినది అర్చకులు ట్రస్టీలుగా చెప్పుతూ, అక్రమపరిపాలన యనెడి తొందరపాటు ఆలోచించుచు అర్చక ... దేవాదాయములగా నిర్ణయించుచు ఫిర్యాదులను చేయుటకు ప్రారంభించినది లేని అధికారమును గ్రహించుకొని అర్చక ... యిచ్చుచున్నది అర్చకులు అస్తు లని చెప్పి ట్రస్టీలు పారంపర్యపు హక్కులను భంగించుచున్నది అర్చకులు ట్రస్టీలు ... వ్రాయుచున్నది నూతన ట్రస్టీలను నియమించుచున్నది అర్చకులపై ఎగదోలుచున్నది, కలహములను పెంచుచున్నది. వ్యాజ్యములను పెంచుచున్నది. ధన వ్యయమును కలిగించుచున్నది అయినను లక్ష్యము ఆశ్రయించినది ... అర్చకులను బోర్డుకు ఎక్కించినది అర్చకుల ... అక్రమాన్యాయములు చేయుచున్నది అర్చకుల మొగలు అలికినది అర్చకస్వత్వములు భంగించుటకే అవశ్యముగా ... అర్చకులు చెప్పుకొనవలెనని వ్రాసికొనవలసినది గమ

నింపకున్నది. ఇష్టవచ్చినరీతిని సంచరించుచున్నది. అర్చకుల భూములు లాగుకొనువారికి ట్రస్టీపదవు లిచ్చెదనని, శిక్షయు ముగ చెప్పుచున్నది. చాటుచున్నది. అర్చకహక్కులను కాపాడు అష్టులోని సెక్షనులను ఉపేక్షింపదు అనుసరింపదు. అమలులో పెట్టదు.

మతములను దేవాలయములను సరిగా ఉంచబడుచుండునట్లును యీవస్తు మతసంబంధమైన ఎండోమెంట్లును సరిగా పరిపాలించబడును ఏ కార్యములకొరకు అవి స్థాపింపబడినవో లేక వుంటూవున్నవో ఆ కార్యములకు క్రమముగా వినియోగింపబడుచుండునట్లును, నిశ్చయము చేసికొనగలుగుటకు న్యాయమైనట్టియు అవసరమైనట్టియు యేవస్తువులను బోర్డు చేయవచ్చునని అష్ట యొక్క 18 వ సెక్షను 2 వ క్లాజు చెప్పుచున్నది తమభూములని చెప్పు అర్చకులవాదమును నిరాకరించినను యీ సెక్షనులో "ఎందుకొరకు ఉంటూవున్నవో" అని చెప్పియున్న ప్రకారమైనను అర్చకులస్వాధీనభుక్తములో నున్న భూములు అర్చకుల స్వాధీనభుక్తముల కే వదలివేయవలెను. భంగపరచుటకు అర్చకుల కట్టి యవకాశములు లేవు అర్చకులు అర్చకత్వ నౌకరిని చేయుచున్నందుకు అర్చకులవారితో పీకములుగాను, ఆనాది నుండి అర్చకులభూములుగా వుంటూవున్నవి. "ఎందుకొరకు వుంటూవున్నవో" యని చెప్పియుండుటచే ప్రస్తుతము ఉన్న రీతిని అర్చకుల స్వాధీనభుక్తములలోనె వుంచవలెన

(సశేషము)

సంపూర్ణస్వాతంత్ర్య దినోత్సవము

ఆంధ్రదేశము

అమృతలూరు

స్వగ్రామమున సంపూర్ణ స్వాతంత్ర్యోత్సవము అత్యుత్సాహముతో జరుపబడెను. ఉదయం శ్యాంసుందరాచార్యులుగారు స్వచ్ఛందసేవకుల జాతీయగీతములతో పతాకోత్సవము అత్యంత శోభాయమానముగా జరుపబడి దేశభక్తుల యొక్క [illegible] నెలకొల్పబడెను. సాయంకాలము సభయందు హిందువులును మహమ్మదీయులు క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు సలిపినపిదప స్వాతంత్ర్య ప్రకటన తీర్మానము చదువబడి సభికులచే ఏకగ్రీవముగా [illegible] ఆమోదింపబడెను. ఈ ఉత్సవమునకును, సభకును పెక్కుండు [illegible] సర్వవర్గముల వారును విచ్చేసి జాతీయైక్యమును సూచించిరి. గ్రామమునందంతటను "జాతీయ పతాకమును పూజింపుము స్వాతంత్ర్య సమరమున వెనుకంజ వేయకుము" మొదలగు ఉద్బోధకర వాక్యములుగల పెద్దప్రకటనములు అంటింపబడెను. ప్రజలంగా అత్యుత్సాహముతో నున్నారు. (స్వంత విలేఖరి)

[illegible] (సత్తెనపల్లి తాలూకా)

ఈ గ్రామ కాంగ్రెస్ సంఘమువారి యాజమాన్యము క్రింద 26-1-30 తేదిని సంపూర్ణ స్వాతంత్ర్య దినోత్సవము అతి వైభవముగ జరుపబడినది. ఉదయము మొదటి గంటకు పతాక మెత్తబడెను. తదనంతరము గ్రామసంకీర్తనము గావింపబడెను. మధ్యాహ్నము సుమారు రు 60-0-0 ఖాదీ అమ్మబడెను. క్రొత్త కాంగ్రెస్ సభ్యులను చేర్చుటైనది. సాయంకాలము 5 గంటలకు బహిరంగసభ గావింపబడి గ్రామస్థులెల్లరిచే సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము ఏకగ్రీవముగ నంగీకరింపబడినది.

గ్రామ కాంగ్రెస్ సంఘము కార్యదర్శి

ముక్కొల్లు

బందరుతాలూకా ముక్కొల్లు గ్రామవాసులు అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గమువారి తీర్మానానుసారముగా 26-1-30 తేదిన ఉదయం 8 గంటలకు కొండకొండ గంగాధర శాస్త్రిగారి అధ్యక్షతక్రింద జాతీయపతాకోత్సవము భజన శ్రీమేళము భజన వాద్యములతో పూర్తిగావించి సాయంత్రం 5 గంటలకు పమ్మెంట అక్కయ్యనాయుడుగారి అధ్యక్షతక్రింద సుమారు 300 మంది కలిసిన సభలో సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము ఏకగ్రీవముగ ఆమోదింపబడియుండెను. బందరు తాలూకా పాటిను హైస్కూలునుండి 3 విద్యార్థులు వచ్చి కొంతసేపు ఉపన్యాసము గావించిరి. (ఒక విలేఖరి)

గుంటూరు వైశ్యయువతీ విద్యాలయము

ఈ 26 తేదిన యీ విద్యాలయపు బాలికలచే ప్రాతఃకాలమున పుష్పాంజలిచేత జాతీయగీతములతో భారతమాతకును, మహాత్మాగాంధిగారికిన్నీ పూజయొనర్పబడి విద్యాలయాధ్యక్షురాలైన జాతీయపతాకము శ్రీమతి కాసంగి శేషమాంబగారిచే నెలకొల్పబడినది. ఈ మహోత్సవమునకు విద్యాలయములో హిందీ ఉపాధ్యాయులుగానున్న శ్రీయుత ఉమ్మెత్తల వెంకటనారాయణప్పగారు కాంగ్రెసువారి ఆజ్ఞయైన సంపూర్ణ తీర్మానమును చదివి వినిపించగా అందరు ఆ తీర్మానమును ఏకగ్రీవముగా నామోదించిరి. తిరుపతి సాయంత్రము 4 గంటలకు పురపాలక పుస్తక భాండాగార ఆవరణమందు జరుపబడిన సమావేశమందు యీవిద్యాలయము బాలికలచే సభా ప్రారంభమున జాతీయగీతములు పాడబడెను. (ఒక విలేఖరి)

ముస్తాబాదా

ఈ 26-1-1930 తేదిన దినము సాయంకాలము 5 గంటలకు, బాలగంగాధర పుస్తక భాండాగారమున సభ్యులు సమావేశమై తిమ్మరాజు సీతారామారావుగారి అధ్యక్షతక్రింద సభజరిగి, సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానము బలపరచబడినది. తీర్మానకర్తలు [illegible] ఫిర్కా కాంగ్రెసు సంఘసభ్యులను చేర్చడమయినది.

తిమ్మరాజు సీతారామారావు

పెదపూడి

26-1-30 తేదీని ఉదయం 8 గంటలకు పతాకమహోత్సవము మంగళవాయిద్య సమేతముగ జాతీయగీతములతోను పతాకముల ప్రభలతోను [illegible] జాతీయతా [illegible] స్వచ్ఛంద యువకులచే నత్యంత జయప్రదముగ నిర్వర్తింపబడినది. తదనంతరము సుమారు పదిగంటలకు పతాకరాజము గ్రంథాలయ సమీపమున శ్రీయుత తుమ్మల కోటయ్యగారిచే ఎత్తబడినది. మరియును పతాకరాజమునకు [illegible] శ్రీ కృష్ణమూర్తి చౌదరిగారిచేతను [illegible], రామకోటయ్యగారిచేతను ముట్టింపబడినది. ఆనాడు పదిగంటలు మొదలుకొని సాయంకాలము మూడుగంటలవరకు యింటింటికిని దిరిగి జాస్తి వెంకట నరసయ్య చౌదరిగారిచే [illegible] రూప్యములకు ఖద్దరు విక్రయింపబడెను. సాయంకాలము నాలుగుగంటలకు బహిరంగసభ శ్రీయుత కుంకర వెంకట్రామయ్య చౌదరిగారి అధ్యక్షతక్రింద జరుపబడినది. అఖిలభారత కాంగ్రెసు సంఘమువారిచే ప్రకటింపబడిన తీర్మానము చదువబడి జయజయ ధ్వానములతో సభ జయప్రదముగా ముగింపబడినది. (పురవాసి)

పినాకినీ సత్యాగ్రహాశ్రమము, పల్లిపాడు

అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహక సమితివారి యాజ్ఞానుసారము వారేర్పరిచిన కార్యక్రమము ప్రకారము పినాకినీ సత్యాగ్రహాశ్రమమునందును, పల్లెపాడు గ్రామమునందును "సంపూర్ణస్వాతంత్ర్య మహోత్సవము" జరుపబడినది. ఉదయము 8 గంటలకు ఆశ్రమమున పతాకమహోత్సవము జరుపబడెను. మహోత్సవమునందు అనేకమంది ఆదిమాంధ్రులు, కొందరు మహమ్మదీయులును పాల్గొనిరి. సుప్రసిద్ధమగు "విజయీవిశ్వతిరంగాప్యారా" యను పాట పాడినపిమ్మట పతాకమహోత్సవము ముగింపబడెను. తరువాత ఆశ్రమవాసులు కొంతసేపు రాట్నముల వడికిరి. మధ్యాహ్నము 1 గంట మొదలు సాయంకాలము 5 గంటలవరకును చుట్టుపట్ల పల్లెలయందు ఖద్దరు వస్త్రములు అమ్మబడెను. సాయంకాలము 5 గంటలకు తీర్మానము చదివి వినుపించుటకు గ్రామవాసులకు సౌకర్యముగ నుండనందున పెక్కుమంది రాలేదు. అందువలన రాత్రి 7½ గంటలకు మరల సమావేశము జరుగునని చాటింపబడెను. ఈ సమావేశమునకు సుమారు 100 మంది పల్లెపాడు గ్రామవాసులు శ్రీయుత గుఱ్ఱాల మల్లరామిరెడ్డిగారి యాధ్యక్షతక్రింద సమావేశమైరి. కాంగ్రెసు వారి తీర్మానమంతయు చదివి తేటతెల్లముగా సభ్యులెల్లరకు చెప్పబడినది. తరువాత తీర్మానముయొక్క తీవ్రతను గ్రహించియు, అట్టి తీర్మానము ఆచరణలో పెట్టుటకు కావలసిన శక్తిని కూర్చియు, సభ్యులలో కొంతవడి [illegible] జరిగినపిదప తీర్మానము ఏకగ్రీవముగ నందరును ఆమోదించిరి.

పల్లెపాడు ఆశ్రమమునందు ప్రస్తుతము ఆరోగ్యము కొరకై నివసించుచున్న శ్రీయుతులు మోటూరు సత్యనారాయణగారు (దక్షిణ భారత హిందీప్రచార సభ - ప్రచారకార్యదర్శి) దినమంతయు కార్యక్రమమునందు పాల్గొని యుత్సవమును జయప్రదముగ నిర్వహించుటకు తోడ్పడిరి.

(ఒక విలేఖకుడు)

పోకూరు

కందుకూరు తాలూకా పోకూరు గ్రామమునందు 26 వ తేదిని సంపూర్ణస్వరాజ్య దినోత్సవము మహోత్సాహముతో జరుపబడినది. రాత్రి జరిగినసభకు అనంత లక్ష్మీనరసింహంగారు అగ్రాసనాధిపత్యమును వహించిరి. సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము ప్రతిపాదింపబడి సుమారు 300 సభ్యులచేత ఏకగ్రీవముగా నామోదింపబడినది. తరువాత చిన్నలు పెద్దలు గ్రామస్థులందరును మహోత్సాహముతో మిగుల శ్రద్ధతో పతాకములతోను భజనలతోను, మహాత్మునకు జయధ్వానములతోను స్వాతంత్ర్య గీతములతోను మహాత్ముని చాయాపటమును గ్రామమంతటను అర్ధరాత్రమువరకు ఊరేగించిరి.

(కార్యనిర్వాహకుడు)

బొడంపాడు

ఈ 26-1-30 తేదీ సాయంత్రం 5 గంటలకు అఖిలభారత కాంగ్రెసు సంఘమువారి ఆజ్ఞానుసారం సభ గావింపబడి సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానం చదువబడి యేకగ్రీవముగ అంగీకరింపబడినది. (ఒక విలేఖరి)

కుమ్మమూరు

కాంగ్రెసుకమిటీ తీర్మానము ప్రకారము మా గ్రామములో 26 వ తేదీ సాయంకాలము గ్రామస్థు లందరును మ రా శ్రీ [illegible] కోటయ్యగారి యాజమాన్యమున సమావేశమై 25 గురు సభ్యులతో నొక కాంగ్రెసు సంఘము స్థాపింపబడినది. కాంగ్రెసు తీర్మానము లన్నియు ప్రజలకు బోధింపబడి ప్రజలచే ఏకగ్రీవముగ నామోదింపబడెను. ఇంతటినుండి, ఖద్దరు వస్త్రములనే దీక్షగ ధరించుటకు తీర్మానింపబడినది. మ రా. శ్రీ [illegible] లక్ష్మీనారాయణ, గోపాలకృష్ణయ్య, వెంకటసుబ్బయ్యగార్లు కాంగ్రెసు, ఖద్దరు, అస్పృశ్యతలను గూర్చి విపులముగ నుపన్యసించిరి. శ్రీయుత కోటయ్యగారు ఖద్దరువిక్రయమై ప్రజలనుండి [illegible] గంభీరోపన్యాసము గావించిరి. ప్రజలత్యుత్సాహవంతులై యుండిరి. విదేశవస్త్రబహిష్కారముతో సభ జయప్రదముగ ముగిసెను.

సూరపనేని లక్ష్మీనారాయణ.

గోవాడ

శ్రీయుత గొల్లపూడి సీతారామ శాస్త్రిగారి నాయకత్వమున జయప్రదముగా జరిగినది. ఉదయం నగర సంకీర్తన మొనర్పబడెను. శ్రీ గోపాలస్వామివారి ఆలయములో ప్రతిష్ఠించిన 80 అడుగుల ఎత్తుగల కర్రమీద ఉదయం 8 గంటలకు శ్రీ సీతారామ శాస్త్రిగారిచే జాతీయపతాక నెలకొల్పబడెను. భారతమాత మహాత్మాజీ జవహర్‌లాల్ ప్రభృతి నాయకుల పటములు బండిపై నలంకరించి జాతీయ జండాలతో భజనలు మేళతాళములు కూడిరాగ మాలపల్లి సహా గ్రామమంతయు ఉదయం సాయంకాలము ఊరేగింపు జరిగెను. ప్రొద్దున మధ్యాహ్నం రు 101-7-8 లు విలువగల ఖద్దరువస్త్రములు విక్రయింపబడెను. నాలుగు రాట్నములమీద కొంతకాలము నూలువడికిరి. సరిగా సాయంత్రం 5 గంటలకు చేసిన బహిరంగసభలో సంపూర్ణ స్వాతంత్ర్యతీర్మానము చదువబడి ఏకగ్రీవముగా సభికులచే నంగీకరింపబడెను. 16 నూలు వారల కానుకలు ప్రజలు సమర్పించిరి. 32 గురు కాంగ్రెసు సభ్యులుగ నీడు చేరిరి. 140 మానికెల బియ్యమును రు 11-0-0 లు విలువగల పప్పును రు 38-10-0 లు రొక్కమును చందాలుపరిచి మధ్యాహ్నం 400 మంది బీదలకు అన్నదానము చేయబడెను. విష్ణు, శివాలయములయందు అభిషేకము, పూజలు [illegible] జరుపబడెను. నిల్వ 50 మానికెల బియ్యమును రు 8-11-6 లు రొక్కమును మున్నవి. [illegible] కానుకలు 16 వారలును, [illegible] సమర్పించిన వారలు 60 న్ని సభాధ్యక్షులు శాస్త్రిగారికి సమర్పించిన [illegible] మహాత్మాజీకి పంపబడుచున్నది.

- గోవాడ కాంగ్రెసు కమిటి సెక్రటరీ

మోపర్రు

ఈనెల 26 వ తేది ఆదివారమునాడు ఉదయము తెనాలితాలూకా మోపర్రు గ్రామములో సంపూర్ణ స్వాతంత్ర్యోత్సవము జయప్రదముగ జరుపబడెను. నాడు ఉదయము 7 గంటలకు ఉత్సవము ప్రారంభింపబడెను. బాలురు భజనలు చేయుచు జాతీయకీర్తనలు పాడుచు ముందు నడచుచుండిరి. వారిముందు మంగళతూర్యనాదములు గావించుచు మేళగాండ్రు నడచుచుండిరి. భజనకు వెనుకగ భారతమాతయొక్కయు సర్వలోక ప్రశంసనీయుడగు గాంధిమహాత్మునియొక్కయు చిత్రపటములను బట్టుకొని స్వచ్ఛందసేవాదళము నడచుచుండెను. గాంధిమహాత్మునిపటమును భారతమాత పటమును పుష్పహారాలంకృతములై, సుందరవంతములై యుండెను. జాతీయపతాకముగూడ నీరీతిగా నూరేగింపబడెను.

ఉత్సవమునందు వృద్ధులు యువకులు బాలురునందరు పాల్గొనిరి. స్త్రీలీయుత్సవమును జూచి అత్యంతసంతోషముతో కానుకలు పండ్లు మొదలగునవి సమర్పించిరి. స్వచ్ఛందసేవకులు కొందరు ఖద్దరువస్త్రములను విక్రయించుచు గ్రామమంతయు తిరిగిరి. ఉత్సవమునందు పాల్గొనినవారందరును గాంధిమహాత్మునకు జై, పండిత జవహర్‌లాలునకు జై, యని మిన్నుముట్టు దిక్కులు పిక్కటిల్ల ఉద్రేకపూరితముగ కేకలువేయుచు నడచిరి.

[illegible] గ్రామమునకు మధ్యభాగమందు జాతీయపతాక స్థాపితము జరిగెను. మేళతాళము లన్నియు నొక్కపారిగ మ్రోగెను. భారతమాతకు జై మున్నగు కేకలతో స్వచ్ఛంద సేవకులు కొబ్బరికాయలను కొట్టి జాతీయ పతాకమునకు [illegible] లొనర్చి వచ్చిన ఫలహారముల నారగించి వెళ్లిపోయిరి.

సాయంత్రము 3 గంటలకు జాతీయపతాకమువద్ద నొక్క సభ జరిగెను. సభలో అఖిలభారత కాంగ్రెసు సభవారిచే ఆమోదింపబడిన తీర్మానము చదువబడెను. జను లందరు శాంతచిత్తులై తీర్మానమును సావధానముగ నాలకించి ఏకగ్రీవముగ నామోదించిరి.

సాయంత్రము 5 గంటలకు కాంగ్రెసు సంఘమునందు సభ్యులు చేర్చుకొనబడిరి. అంతటితో సభ ముగింపబడెను.

గ్రామవాసి.

కదిరి
(స్వకీయవిలేఖరి)

జనవరి 27. — నిన్నటి తేది 26-1-30 ఆదివారము పట్టణ కాంగ్రెసు సంఘ యాజమాన్యమున సంపూర్ణ స్వరాజ్య దినోత్సవము జయప్రదముగ జరుపబడెను. ముందు దినమునాడు జరుగవలసిన కార్యక్రమ ప్రకటన కరపత్రములును, అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గమువారు ప్రకటించిన తీర్మానానువాద తెలుగు కరపత్రములు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిచే పంపబడినవి గ్రామమునందు పంచిపెట్టబడెను.

ఉదయము 8 గంటలకు గాంధి చౌకునందు (శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి ఆలయము ముందర) స్వరాజ్యపతాకము ఎగురవేయబడి ప్రదక్షిణపూర్వకముగ వందనోత్సవము జరుపబడెను

సాయంత్రము 5 గంటలకు ఎం॥ రా॥ శ్రీ ఎ సుబ్బయ్య, బి ఎ బి ఎల్ గారి యధ్యక్షతను బహిరంగసభ జరుపబడి ఎట్టియుపన్యాసములు లేకుండనే కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ ప్రకటిత సంపూర్ణ స్వరాజ్యసంబంధ తీర్మానములు చదువబడి ఏకగ్రీవముగా ఆమోదింపబడెను

ఆ ధ్యక్షునకు వందనములు సమర్పించుటతో సభ ముగిసెను

సంపూర్ణ స్వరాజ్యాదర్శముగ మార్పబడిన కాంగ్రెసు మతము నంగీకరించుచు నూతన వత్సరమునకు కాంగ్రెసు సభ్యులుగ కొందరు చేరిరి.

విశాఖపట్టణము

(స్వకీయవిలేఖరి)

జనవరి 27.— కాంగ్రెసు మహాసభాదేశానుసారము నిన్న 26 తేదీని సంపూర్ణ స్వరాజ్యదినోత్సవము ప్రకారము గను జయప్రదముగను జరిగినది ప్రాతఃకాలమున జాతీయగీతములతో నగరసంకీర్తనము, దేవాలయముల యందభిషేకము సత్వర స్వరాజ్యప్రాప్తికి ప్రార్థనలును జరిగెను తదుపరి సముద్రతీరమున బ్ర॥ శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారిచే జాతీయపతాకారోహణము గావింపబడెను. పలువురు సమావేశమై స్వరాజ్యపతాకమునకు నమస్కృతుల గావించిరి. పిమ్మట శ్రీయుతులు దిఘుమర్తి వెంకటరామస్వామి, బి ఏ బి ఎల్ కొల్లూరు సూర్యనారాయణగుప్త, బి.ఏ చిన్నకోట జగన్నాథగుప్త, పురిపండా అప్పలస్వామి అయ్యగారి వెంకటేశ్వర్లు, ప్ర ధ వెంకటాచార్యులుగారును మరికొందరు విద్యార్థులును కలసి ఖద్దరును భుజములపై నిడుకొని వీధులయందువిక్రయించిరి మధ్యాహ్నము 3 గంటలనుండి 4 గంటలవరకు మూలపడుకబడెను 4 గంటలకు జాతీయపతాకముల తోడను, భారతమాత, మహాత్మాగాంధి చిత్రపటములతోడను, సంపూర్ణస్వాతంత్ర్యోత్సవము నగరవీధులందు బయలుదేరెను సాయంకాలము 5 గంటలకు సముద్రతీరమున గొప్పబహిరంగసభ సమావేశమయ్యెను కొలదిమాసములనుండి యింతటిసమావేశము జరిగియుండలేదు, ప్రార్థనానంతరము శ్రీమారేపల్లి రామచంద్రశాస్త్రిగారు సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానము అదివరకే కరపత్రముల మూలమున విరివిగ ప్రచురింపబడిన దానిని సభలో చదివి దీనిని సభ్యు లామోదింపవలెనని కోరిరి శ్రీ కొల్లూరు సూర్యనారాయణ గుప్తగారు ఆ తీర్మానమును ఆంగ్లమున చదివిన పిమ్మట సభ్యులందరును చేతులెత్తి ఏకగ్రీవముగ తీర్మానము నంగీకరించిరి జాతీయగీతములతో సభాకార్యక్రమము ముగిసిన పిమ్మట శ్రీయుత రామచంద్రశాస్త్రిగారు ప్రస్తుతము మండలనాయకులను నిర్బంధించెదరని తీవ్రముగ ప్రబలియున్న వదంతిని మదినిడుకొని నిర్బంధవిధానమువలన సంపూర్ణ స్వరాజ్యోద్యమమునకు భంగము రాదనియు, ఇనుపసంకెలకు వెరచు రోజులు గడచెననియు ప్రభుత్వమువారు పలుపదలచుకొనిన ఎట్టి కార్యమునకైనను తాము సిద్ధముగ నున్నామనియు, చంపినను కాల్చినను శాంతముతో ధైర్యముతో ఎదుర్కొనుట శాంతియుతమగు సంపూర్ణస్వరాజ్య సమరవీరులకు కర్తవ్యమనియు మొదలగు విషయములను ఉద్రేకపూరితులయి యుపన్యసించిరి. "సంపూర్ణ స్వరాజ్యకీజై" అనుధ్వనులతో సభ ముగిసెను

సుభాషచంద్రబోసు హిందీపాఠశాల

శ్రీ వారణాసి భానుమూర్తిగారిచే నెలకొల్పబడిన సుభాష్ చంద్రబోసు హిందీపాఠశాల నిన్న సాయంకాలము కాంగ్రెసు నాయకులచే తెరువబడెను కాంగ్రెసు నాయకులును, తదితర హిందీ ప్రేమికులును పలువురు విచ్చేసిరి

బెంగాలు నాయకుల నిర్బంధము

జనవరి 26 —వంగదేశనాయకులగు శ్రీయుతులు సుభాష్ చంద్రబోసు ప్రభృతుల నిర్బంధము ఈ పట్టణమునందలి కాంగ్రెసువారిలో అలజడికలిగించినది నిన్నటి సాయంకాలము కాంగ్రెసువారి యాజమాన్యమున బహిరంగసభ జరిగెను శ్రీయుత పండిత మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి శ్రీయుతులు మారేపల్లి రామచంద్రశాస్త్రి దిఘుమర్తి వెంకటరామస్వామి, కందాళ సర్వేశ్వరశాస్త్రి, తెన్నేటి విశ్వనాథముగారు ఉపన్యసించిన పిదప ఈక్రింది తీర్మానము అంగీకృతమయ్యెను

తీర్మానము

"స్వరాజ్యాభిలాషను దేశీయులలో ప్రచారము చేయుటయే తదర్థమై ఊరేగింపులును, సంకీర్తనములును, సభలును జరుపుట భారతీయుల సామాన్యహక్కై యున్నది అవాక్కు

లను సంరక్షించుటకొరకు చెరసాలకు వెళ్ళిన శ్రీయుత సుభాష్ చంద్రబోసు, కిరణచంద్రరాయి, దాసగుప్త మొదలగు దేశభక్తులత్యాగదీక్షను ఈ సభవారు అభినందించుచు, వారు లేనికాలములో వారికార్యములను కలకత్తావారలు సమగ్రముగా నిర్వహింపవలెనని కోరుచున్నారు"

ఆంధ్యక్షుని ఉపసంహారోపన్యాసముతో సభ ముగిసెను

కొమరవోలు

మా గ్రామములో ది 26-1-30 తారీఖున సంపూర్ణ స్వాతంత్ర్యోత్సవము జరుపబడినది ఉత్సవమునందు గ్రామస్థులకేకులు పాల్గొనిరి సాయంత్రం గం 2 నుండి గం 5 వరకు మంగళవాద్యములు జయజయధ్వానములు మిన్ను ముట్ట మహాత్మాగాంధి తిలక్ మొదలగు నాయకుల చిత్రపటములతోనున్ను జాతీయపతాకములతోనున్ను ఊరేగిరి మహిళామణులనేకులు హారతులొసంగి తమకు గల హృదయపూర్వక విశ్వాసమును వెల్లడించిరి అనంతరము సరిగ గం 5 కు మహాత్ముని స్వాతంత్ర్య ప్రకటనము సభికుల కెరింగించినపిమ్మట సభ ముగింపబడెను

(ఒకవిలేఖరి)

* * * *

గుంటూరు వైశ్యయువతీ విద్యాలయము చందాదారులకు విజ్ఞాపనము

ఈ విద్యాలయములో గుమస్తాలుగానున్న మంత్రిరఘురామారావుగారున్నూ 2 వమిడిమర్రి శ్రీరాములుగారును, యీ విద్యాలయములో వారి ఉద్యోగములనుంచి తొలగింపబడిరి గనుక వారు చందాలనిమిత్తమైవచ్చినయెడల చందాల నీయకుండ నుండుటకు ప్రార్థన

కాకంగి శేషమాంబ

కార్యదర్శిని

భట్టిప్రోలు

26-1-30 తేదీ ఉదయం 8 గంటలకు కాంగ్రెసు ఆదేశానుసారముగా కాంగ్రెసు సభ్యులును పురజనులును మేళతాళములతోనున్నూ జయజయ ధ్వానములతోనున్నూ ఉత్సవమునకు బయల్వెడలి సరిగా నియుక్తసమయమునకు స్వాతంత్ర్య పతాకమును మహాత్మా గాంధి వైశ్య గ్రంథాలయమున స్థాపించిరి ఆరోజు సాయంత్రమునకు 5 గంటలవేళ మద్దుకూరి రావుగారి యాజమాన్యము క్రింద సభ జరుపబడి, అఖిలభారత కాంగ్రెసు సంఘము వారిచే తీర్మానింపబడిన తీర్మానములు సభలో చదివి వినిపించగా ఆమోదింపబడెను (ఒకవిలేఖరి)

నిడదవోలు

స్వతంత్ర ప్రకటనదినము ఈ గ్రామమున మహోత్సాహముతోడను, వైభవముతోడను జరుపబడినది ఉదయమున వాద్యవిశేషములతోడను, జెండాలతోడను యుత్సవము జరుపబడినది సరిగా యుదయము 8 గంటలకు డాక్టరు రామమూర్తి శర్మగారి వైద్యాలయమున కెదురుగా నున్న మైదానముమీద శ్రీయుత మంగిపూడి పురుషోత్తమ శర్మగారి యధ్యక్షతక్రింద జండా యుత్సవము జరుపబడినది మధ్యాహ్నము 2 గంటలకు మరల గొప్ప జండాయుత్సవము పురవీధులవెంట బయలుదేరె సరిగా సాయంకాలము 5 గంటలకు శ్రీయుత శర్మగారి యధ్యక్షతక్రింద మహాసభ సమావేశము కాబడినది లాహోరుకాంగ్రెసు సభా తీర్మానములు మహాసభవారిచే ఏకగ్రీవముగా నంగీకరింపబడినవి (ఒకవిలేఖరి)

పోతునూరు

ది 26-1-30 తేదీని ఏలూరు తాలూకా పోతునూరు గ్రామమున వుదయం 8 గంటలకు జాతీయ పతాకోత్సవము జరుపబడినది సాయంకాలం వూరేగింపులో గ్రామ కలాపములంతయు పద్దకు వచ్చి 5 గంటలకు గ్రామ సంఘము సమావేశమై అఖిల భారత కాంగ్రెసు సంఘమువారు నిర్ణయించిన "సంపూర్ణ స్వాతంత్ర్య" తీర్మానము అధిక సంఖ్యాకులచే ఆమోదింపడెను పలువురు సభ్యులుగా చేరిరి (ఒకవిలేఖరి

కలవపాముల

పశ్చిమ కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా కలవపాముల గ్రామములో ఉదయము తొమ్మిది ఘంటలకు కొందరు యువకులు చేరి జయజయ ధ్వానములతో జాతీయ సంపూర్ణస్వాతంత్ర్య పతాకమును నెత్తిరి

సాయంకాలము అయిదు గంటలకు పతాకచ్ఛాయక్రింద ఆల్ ఇండియా కాంగ్రెసు వర్కింగు కమిటీవారు తెలియచేసిన తీర్మానమును వెల్లడిచేసి సమ్మతిలు గైకొనడమైనది అందరు అంగీకరించిరి. (ఒకవిలేఖరి)

నోటీసు

బెజవాడ గాంధినగరములో నివేశనస్థలములు

పుయ్యూరు రాజా ఎస్టేటువారికి చెందిన పూరావావుమువద్ద నున్న నివేశనస్థలము షుమారు య 3-0 ల. షుమారు 500 గజముల చొప్పున పీరైన లాట్లుగా ది 30-1-30 తేదీనుండి ప్రతిదినం వుదయం 7 ఘంటలనుండి 11 ఘంటలవరకు, సాయంత్రము 4 గంటలనుండి 6 ఘంటలవరకు పూరావావుములో వేలం వేయబడును

ముఖ్యగమనింపు —ఇంకను వివరములు తెలిసికొనగోరువారు, దేవరకోట కృష్ణమూర్తిగారు, పూలబావివీధి బెజవాడ వద్ద తెలిసికొనవచ్చును

పుయ్యూరు ఎస్టేటు, } అంగర లక్ష్మీపతిరావు,
మా ణి కీ డు } పెర్సనల్ అసిస్టెంటు.

వృత్తాంతలేఖలు

బాపట్ల

(స్వకీయవిలేఖరి)

స్వాతంత్ర్య దినవుత్సవము

26-1-30 తారీఖున వుదయం మల్లాది యజ్ఞనారాయణ గారును ఖద్దరుడిపో మేనేజరు బొద్దుపల్లి వెంకటసుబ్బయ్యగారును యిల్లుయిల్లు తిరిగి మూడురూపాయిల విలువగల ఖద్దరునమ్మియుండిరి. పట్టణకాంగ్రెసుసంఘమునకు మెంబర్లను కూడను చేర్పియుండిరి సాయంత్రము వేదాంతం వాసుదేవరావుగారి అధ్యక్షత క్రింద ఖద్దరుషాపుకు ఎదురుగా సభజరుపబడెను. కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారిచే తీర్మానింపబడి ఆంధ్రపత్రిక వారిచే తెనుగుచేయబడిన తీర్మానము సభలో వాక్రుచ్చబడెను అధ్యక్షునికి వందనములతో సభముగిసెను.

దొంగతనము

బాపట్లనుండి జమ్ములపాలెం కాల్వరోడ్డుమీద 25వ తారీఖున ప్రొద్దున 5 గంటలకు ఒక ఒంటెద్దుబండిలో ముగ్గురు మనుష్యులుపోవుచుండిరట అందులో యిద్దరు ఆడువాండ్రట ఒక మైలున్నరదూరము పోయినతరువాత ముగ్గురు దొంగలు బండికి అడ్డమువచ్చి బండిలోని పెట్టెయు కొంత సొమ్మును హరించిరని తెలియుచున్నది పోలీసువారు కొంతమందిని అరెస్టుచెసినారు పోలీసు విచారణ జరుగుచున్నది.

తాలూకాబోర్డు నామినేషన్

రేటు పూటుకూరి వెంకటేశ్వర్లగారి స్థానమున బాపట్ల కాపురస్థుడును వైశ్యకులజుడును, బొల్లిశెట్టి ఆదినారాయణ గారి కుమార్తునగు శ్రీయుత బొల్లిశెట్టి సీతారామయ్యగారిని జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు నియమించియుండిరి నిరంతరము జిల్లాలో దేశసేవచేయు మద్దివారి కుటుంబమునకు సీతారామయ్యగారు అల్లుడు

ఖద్దరు హాకింగు

ఖాదిషాపు 3 రోజులనుంచి సక్రమముగా నడచుచున్నది లోగడ జరిగిన పొరపాట్లు యికముందు జరుగవని శ్రీయుత వేమూరి నారాయణమూర్తిగారు బాపట్ల వచ్చి స్వయముగా చెప్పియుండిరి శ్రీయుత రామినేని అప్పయ్యచౌదరిగారు బాపట్ల తాలూకా మూల మూలల కూడా ఖద్దరు హాకింగుకు వెళ్లియుండిరి

ప్లీడర్ల సంఘము

గవర్నమెంటు ప్లీడరు పం, శే, త కాయిగారి సలహామీద బాపట్ల ప్లీడరు సంఘమువారు అబ్బరాజు చిన బ్రహ్మయ్యగారిని బాకొటుగా పేర్కొనుచు తీర్మానించియున్నారు అందుమీదట అబ్బరాజు చినబ్రహ్మయ్యగారు తన సంగతి వినకుండ తీర్మానించకూడదనియు తాను చెప్పవలదిని మరల విచారణచేయవలయుననియు ఒక అర్జీ ప్రెసిడెంటుగారికి పెట్టుకొనిరట

కావలెను

శ్రీ కారాంయెస్టేటుకు అనుభవము గలిగిన యొకఫారెస్టు రేంజరు కావలసియున్నది.

యీ దిగువ చిరునామాకు వారివారి క్వాలిఫికేషనులతో ది 15-2-1930 సం॥రం లోపల దరఖాస్తులు పంపవలెను.

కె సోమనాథం,

దివాన్ కారాంయెస్టేటు, తుని (తూర్పుగోదావరి జిల్లా)

ఘనసారచందిని 3

సెగరోగములకును, స్త్రీల కుసుమవ్యాధులకును, శ్వేతమునకు, ఎరుపు, తెలుపు, పసుపు, మొదలగు అంటు సెగరోగములను, స్త్రీలకు సంభవించు కుసుమ రోగములను, నిర్మూలనము గావించును సీసా 1-కి రు 1-8-0

దీనికి అనుపానముగా చందిని అత్తరు నుపయోగించుట ముఖ్యము. చందిని అత్తరు సీసా 1-కి రు 1-4-0. వి పి. ఖర్చులు ప్రత్యేకము

ఓ. కె. ఎ. అండుకో, ఆయుర్వేదనములయం- పెరిదేపి, నెల్లూరుజిల్లా

భీమునిపట్టణము

ఈ నెల 25 వ తేది శనివారము 4½ గంటలకు పురపాలక సన్మాన పాఠశాలా భవనంబున నభినందనసభ జరుపబడినది. అయ్యలది మ రా శ్రీ రావుబహద్దరు గొట్టిముక్కల జగన్నాథ రాజుగారు బి. ఎ బి యల్ (డిస్ట్రిక్టుబోర్డు అధ్యక్షులు విశాఖపట్టణము) గావించిన సత్పరిపాలనమునకు మెచ్చుకొని వారికీ నూతన సంవత్సర సందర్భమున శ్రీప్రభుత్వమువారు "రావుబహద్దరు" బిరుదునొసంగి గౌరవించియున్నందున రాజుగారిని యభినందించుటకు భీమునిపట్టణవాసులు పురపాలక సంఘాధ్యక్షులగు రావు సాహెబు చిలకా సంజీవిరావు నాయుడుగారి యాజమాన్యమున ప్రత్యేకముగా సభ సమావేశపరిచిరి. ఆసభకు విశాఖపట్టణమునుండియు, దరితర ప్రాంతములనుండియు శ్రీజగన్నాథ రాజుగారి మిత్రులు పలువురేతెంచిరి సభాప్రదేశము పేక్యూనిరంగు తోరణములతోడ గడురమణీయముగా నలంకరింపబడి యుండుటచే ప్రేక్షకజనానందకరముగ నుండెను సభాప్రారంభమున బాలికలు స్వాగతగీతములు పాడి మంగళహారతి నొసంగి బహూకరించిరి అనంతరము సంజీవరావు నాయుడు గారు అభినందనపత్రము చదివి సుందరరజితపాత్రలను పన్నీరుబుడ్డిని రాజుగారికి సమర్పించిరి. పిమ్మట మ రా రా శ్రీ తెన్నేటి వరహేంపాచూర్తి బి ఎ యల్. టి గారిచే నభినందన పద్యరత్నములు చదువబడినవి అనంతరము సభాధిపతులు లేచి తమకు గావించిన సత్కారమునకు పురపాలక సంఘాధ్యక్షులకును పౌరులకును కృతజ్ఞతా వందనము లర్పించి సంగ్రహముగ నుపన్యసించిరి సభ్యులకు ఫలాహారవిందు విరివిగ జరిగి తాంబూలాదులు పంచిపెట్టబడెను తదనంతరము దేశమందు అనుకరణ చక్రవర్తి యనిపేరొందిన శ్రీమాన్ సీతారామాచార్యులు వారు సహజ వాగ్ధోరణితో కలియుగ విచిత్రములు మార్పులు మున్నగునవి వివరించుచు సభ్యులను కడుపుబ్బునట్లు నవ్వించ జొచ్చిరి ఆది వినుటచే నాచార్యులవారి యద్భుత చాకచక్యము మిక్కిలి ప్రశంసింపబడెను సభాకార్యక్రమము మంగళ గీతములతోడను రాజభక్తి గీతములతోడను సమాప్తినొందెను

(ఒకవిలేఖరి)

పాణకా గోవిందురెడ్డిగారు
అసెంబ్లీసభకు అభ్యర్థులు

బత్తిని పెరుమాళ్లనాయుడుగారిస్థానే వీరు రాగోరదరు

(స్వకీయవిలేఖరి)

పాణకా గోవిందురెడ్డిగారు (జిల్లా ఎడ్యుకేషనలు కౌన్సిలు అధ్యక్షులును, మద్యపాననిషేధ ప్రచార సమితికి అధ్యక్షులును, నెల్లూరు జిల్లాబోర్డు వైసుప్రెసిడెంటుగా నుండినవారును)—అసెంబ్లీ సభ్యత్వమునకు అభ్యర్థులుగా నున్నారు.

గుంటూరు నెల్లూరుజిల్లాలకు ఇదివరలో అసెంబ్లీ సభ్యులుగా నుండి విరమించిన బత్తిని పెరుమాళ్లనాయుడుగారిస్థానే వీరు ఎన్నుకొబడుటకు కోరుచున్నారు (తంతివార్త)

జవ్హారిలాలు నెహ్రూగారి శపథము

స్వాతంత్ర్య సంకల్పము ప్రకటింపబడినది గనుక జాతీయపతాక ప్రతిజ్ఞ నిలుపవలెను

అలహాబాదు, జనవరి 28:— పండిత జవ్హారిలాలు నెహ్రూగారు ఈ క్రిందిరీతిగా పత్రికా ప్రకటన చేయుచున్నారు:—

సంపూర్ణ స్వరాజ్య మహోత్సవము దేశమంతటను జయప్రదముగా జరిగినది. అన్ని సంఘములవారును అన్ని మతములవారును స్థిరసంకల్పులై ప్రశాంతముగా యీమహోత్సవమును జరిపిరి. బొంబాయి నగరము కలకత్తా నగరములలో వేలకొలది జనులు యీ స్వాతంత్ర్య సంకల్పమును ప్రకటించిరి. గ్రామములలోని జనులుకూడ సమావేశమై యీ తీర్మానమును ప్రకటించిరి. లాహోరు నగరములో జరిగియుండిన కాంగ్రెసు సభ అఖిలభారత జాతీయమహాసభ తిరస్కరించిన సంపూర్ణస్వాతంత్ర్యము ... జాతీయాదర్శముగాని ప్రపంచమునకు చాటెను. గత ఆదివారమునాడు భారతజాతి ... ప్రతిజ్ఞను ... బంధములను తెంపుకొనుటకు నిశ్చయించినట్లుగా ... ప్రకటించెను. స్వాతంత్ర్య పతాకము ... ప్రతిష్ఠ పొందెను. భారతీయు లందరును సంపూర్ణ స్వాతంత్ర్యమే కావలెనని శపథము బట్టిరి. కాబట్టి మనముపతాక ప్రతిష్ఠలను స్థిరపరచుకొన్న సంకల్పమును విడనాడరాదు. మన జాతీయపతాకకు యెట్టి అగౌరవము కలుగనీయరాదు.

మహోత్సవములు వైభవముగా జరిగినవి. కాని బొంబాయి నగరమునందు కొంతకలవరము కలిగినది. అంటే సంగతిని ... తెలియవచ్చినది గనుక అందును గూర్చి ... చేయజాలను. జాతీయపతాక ... అగౌరవము జరిగినను మనము నిర్లక్ష్యము చేయజాలము. మా దురదృష్టవశాత్తున పతాకకు ... కార్మికుల రక్తవర్ణ పతాకమును గౌరవమునందు ... కార్మికుల రక్తవర్ణ పతాక ... మనకు ... విద్వేషముగా నున్నది. ... భారతదేశములోని జనసామాన్యము విదేశీయుల ... చేయబడుచున్నది. ఇట్టిస్థితి ... దేశమును విడిపించి జనులకు స్వాతంత్ర్య మొసంగవలెనని ... స్వాతంత్ర్యమునకే యీపతాక చిహ్నముగా నున్నది. భారతదేశ ... అలంకారముగా ... భారతీయుల ... జాతీయ పతాకమును భారతీయులుగాని విదేశీయులుగాని ఎవరును ... అగౌరవము చేసినను మనము సహింపరాదు. ... మనకెట్టి సంబంధమును యుండరాదు. స్వాతంత్ర్యపతాకము ... పవిత్రమైనదిగా భావింపవలెను. (శ్రీ ప్రె.)

పటేల్-ప్రభుత్వగాథ

పటేలుగారును వ్యాపార సంఘము పోష్టునాయకులును సంప్రదించుట

జాతీయవ్యాపారనాయకులు సమాలోచించుట

ఢిల్లీ, జనవరి 28:— రాజప్రతినిధి యస్. ఆర్. ... గారిని దర్శించుటకు వచ్చిరి. శ్రీ పటేలుగారు ... లింసే, ఎన్. ఆర్. ... గారలతో సంప్రదించెను. ... రాజప్రతినిధియు, పటేలుగారును ప్రభుత్వమునకును భారతజాతీయ వ్యాపారులకును మధ్యవర్తిత్వము ... వహించి ... నాయకుల సహాయము పొందిరి. ఇంకను తీవ్రమైన ... మార్గము కొరకు కేవలము తెలియుచున్నది. మహాత్మా గాంధీగారు, ఎమ్. ఆర్. జయకర్, ఎన్. సి. కేల్కర్, ఎమ్. ... ప్రభృతులు కలసి నిర్ణయములను చర్చించిరి. ... రాజప్రతినిధి ... సమాధానము చేయుటకు ప్రయత్నించుదురని, యూహింపబడుచున్నది. (అ. ప్రెస్.)

బొంబాయి బ్రాహ్మణేతరమహాసభ

పూనాలో జరుగను

పూనా, జనవరి 27:— ఈసంవత్సరపు బొంబాయిరాష్ట్ర బ్రాహ్మణేతరమహాసభ పూనాలో జరుగును. దీనికి ముఖ్య కార్యకర్తలు ... కృషిచేయుచు అధ్యక్షత వహించుటకు ... సమ్మతించిరి. (శ్రీ ప్రెస్.)

బరంపురములో పోలీసువారి సోదాలు

అనేకయిండ్లు సోదాచేయబడెను

బరంపురం, జనవరి 27.— నేటి ఉదయము బరంపురములో అనేకుల ఇండ్లు క్లబ్బు మందిరములు, విద్యార్థుల నివాసగృహములు పోలీసువారిచే సోదాచేయబడెను. (శ్రీ ప్రె.)

స్థానిక వార్తలు

శ్రీ బి. సూర్యనారాయణరావుగారి 74 వ జన్మదినోత్సవము — శ్రీ బి సూర్యనారాయణరావు గారి 74 వ జన్మదినోత్సవము హాలన్ మరన హాల్లిలో రాబో వు ఫిబ్రవరి 5 వ తేదీని జరుగును

రాజమహేంద్రవరము — శ్రీ యం రామస్వామిగారు ఇంతి యా ప్రభుత్వ విద్యాశాఖ సహాయకార్యదర్శి సెలవు ఉ ...యమున ఢిల్లీకి వెళ్లిరి.

డా॥ ఆర్ ఆదికేశవగారు ఆరోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు హైదరాబాదునుండి సెలవు ఉ యమున మద్రాసుకు తిరిగి వచ్చిరి

మద్రాసు జాతీయ స్వచ్ఛంద సేవకదళము - పైదళము యాజమాన్యమున రేపు సాయంకాలము 6 గం తిరా ముల పార్కునందు బహిరంగసభ జరుగును కొందరు ప్రముఖ కాంగ్రెసువారలు "భారతమాతపట్ల మనయొక్క విధి" అను విషయముగూర్చి ఉపన్యసించెదరు

మద్రాసు విశ్వవిద్యాలయ ఉపన్యాసము:— మద్రాసు విశ్వవిద్యాలయము యాజమాన్యమున రేపు సాయంకాలమున 5 గం పచ్చయప్ప కళాశాలలో శ్రీయుత విద్వాన్ యమ్ విశ్వనాథశాస్త్రిగారు (హైదరాబాదు) తెలుగు వినుకొండ యొక్క చరిత్రము గూర్చి ఉపన్యసించెదరు

శ్రీమత్ స్వామి వివేకానందగారి 68 వ వార్షికజన్మదినోత్సవము — శ్రీమత్ స్వామి వివేకానంద గారి 68 వ వార్షిక జన్మదినోత్సవమును, పచ్చయప్ప విద్యార్థి వసతిగృహ సభ్యులు రాబోవు ఫిబ్రవరి 1 వ తేదీని సాయంకాలము 4-30 గం జరిపెదరు ఈ సందర్భమున స్వామి వివేకానందగారి చిత్రపటము బహిరంగపరుపబడును

వి టి సి చెంగల్వరాయనాయకర్ ధర్మములు - చింతాద్రిపేట కోత్రియందారగు శ్రీ టి ఎ రాజగోపాల నాయుడుగారు కవతంత్రి కీ॥ శే॥ జి ఏ ఆదికేశవులునాయుడుగారి ప్రథమ వార్షికము సందర్భమున, నిన్న 28 వ తేదీని వి. టి సి చెంగల్వరాయనాయకర్ అనాథ శిశుశరణాలయమునకు సంబంధించిన బాలురకు వృష్టాన్న భోజనము పెట్టిరి

మద్రాసునందలి మరణసంఖ్య — గత 25వ తేదికి అంతమగు వారమున మద్రాసునందు సంవత్సరమునకు సగటున వెయ్యింటికి 44 మరణములు సంభవించెను ఈ వారమునకు ముందువారమున వెయ్యింటికి 46 8 మరణములు సంభవించెను 22 మందికి స్ఫోటకవ్యాధి తగిలెను వారిలో ముగ్గురు చనిపోయిరి అటులనే ప్లేగు 1 రు, టైఫాయిడు జ్వరమువలన 3 రు మశూచికమువలన 4 రు యితరజ్వరములవలన 35 మంది చనిపోయిరి.

ఆరోగ్యవారము-శిశుప్రదర్శనము — మద్రాసు కార్పొరేషను వారిచే ప్రతిసంవత్సరమును జరుపబడు ఆరోగ్యవారము శిశుప్రదర్శన ఉత్సవములు యస్ ఐ ఏ ఏ సంఘము వారిస్థలమున రాబోవు ఫిబ్రవరి 25 వ తేదీని ప్రారంభమై మార్చి 8 వ తేదీవరకు జరుగును మద్రాసు గవర్నరుగారును లేడీ బీట్రిక్సు స్టాన్లీగారును ఫిబ్రవరి 25 వ తేదీని సాయంత్రము 4-30 గం॥ యీ ప్రదర్శన ప్రారంభోత్సవమును సలుపుటకు దయతో అంగీకరించియున్నారు

పశ్చిమ గోదావరిజిల్లా వాలంటీరు సమావేశము

ఫిబ్రవరి 5 వ తారీఖున జరుగవలెనని యిదివరలో ప్రకటింపబడిన పశ్చిమగోదావరిజిల్లా వలంటీరు సమావేశము జరుగదు. ఎప్పుడు జరుగునది ముందు ప్రకటింపబడును. (తంతివార్త).

బ్రిటిషు ప్రభుత్వమువారు అష్టనలు హ్లాదాను ప్రభుత్వ పరచవలెనను తీర్మానమును కామన్సుసభలో భిన్నాభిప్రాయము లేకయే ఆమోదించెను

సంపూర్ణస్వరాజ్య మహోత్సవము

తూర్పుకృష్ణాజిల్లా

ఎలకుర్రులోను ముక్కొల్లులోను

పోలీసువారి జులుము

(స్వకీయ విలేఖరి)

తూర్పుకృష్ణాజిల్లాలోని గ్రామాదులందు 45 చోట్ల సంపూర్ణస్వరాజ్యమహోత్సవము జరుపబడినట్లుగా జిల్లా కాంగ్రెసు కమిటీవారికి వార్తలు వచ్చినవి ముక్కొల్లులోను, ఎలకుర్రులోను రెవిన్యూ ఇనస్పెక్టరులును, పోలీసు వారును సభలలో తిరిగి యీ యుత్సవములను వారు జరుపరాదని బెదిరించిరి ముక్కొల్లులోని యువకులను పోలీసువారు బలవంతముగా కొట్టి గలాటాలు చేసిరి తామే యీ యుత్సవమును సభలు జరిపిరి అని బహుళ చెప్పిరి

కాంగ్రెసుయొక్క సిద్ధాంతము మార్పుబడినందున కాంగ్రెసు సభ్యులు క్రొత్తగా చేర్చబడుచున్నారు ఇంతవరకు 800 మంది చేర్పబడిరి

పట్టాభిసీతారామయ్యగారు నిన్నటిదినము కవుతవరములో నొక బహిరంగసభయందు ఖద్దరునుగూర్చి యుపన్యసించిరి

సంపూర్ణస్వాతంత్ర్యమునుగూర్చి బోధించిరి

(తంతివార్త)

* * *

మదనపల్లి

పోలీసువారి జులుము

(స్వకీయ విలేఖరి)

మదనపల్లిలో 26-వ తేదిని సంపూర్ణస్వాతంత్ర్య మహోత్సవము జరిగెను జాయింటు సబు మేజిస్ట్రేటుగారును, పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు గారును కాంగ్రెసుసర్కిలు కమిటీ తీర్మానము ముద్రింపబడిన కరపత్రములకు కొందరి యిండ్లలోనికిపోయి సోదాచేసి తీసికొనిరి. బి యస్ శేషగిరి రావుగారి యింటను సీతారామారావుగారి యింటను ఆదినారాయణయ్యగారి యింటను శివరామశాస్త్రిగారియింటను, నరసింహాచార్లుగారింటను పోలీసువారు ప్రవేశించిరి వీరందరును స్లిప్ దక్క శేషగిరి రావుగారి గుమాస్తా ఎవరికి ప్రకటనపత్రములను పంచి పెట్టెనో తెలిసికొను మదనపల్లి సవ దవి పోలీసువారు అతని వెంటబెట్టుకొని వెళ్లిరి

పోలీసువారు జులుముచేసినప్పటికిని సాయంకాలము 5 గంటలకు నరసింహాచారిగారి యింటివద్ద సభ జరుపబడెను ఏకగ్రీవముగా తీర్మాన మామోదింపబడెను

జాయింటు మేజిస్ట్రేటుగారును అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటుగారును పుంగనూరుకు వెళ్లిరి అటునున్న సబు మేజిస్ట్రేటుగారిని సబు ఇనస్పెక్టరును మరికొందరు కానిస్టేబిలులను వారితో కలిసి పుంగనూరు వీధులలో తిరిగిరి పోనున్న గారియిల్లును బి యస్ శేషగిరిరావు నివసించుచున్న యింటిని సోదాచేసిరి శేషగిరిరావుగారి యింట్లో పోలీసువారు సీలు వేసినది అలాగేయున్నది

రంగంశెట్టిగారు ఖద్దరు విక్రయము చేయుచు యీ గ్రామములోనున్నారు. పోలీసువారు రంగంశెట్టిగారిని కనిపెట్టి చూచుచున్నారు (తంతివార్త)

* * * *

శ్రీ మహారాజా సంస్కృతకళాశాల—విజయనగరము

మహాత్మగాంధి మహాశయుని యాదేశానుసారముగ నీనగరమునగూడ (26-1-30) ప్రాతఃకాలమున పతాకోత్సవము సాయంసమయమున సభయు జరిగినవి. నాడు సంస్కృతకళాశాలా విద్యార్థులు చూపిన యుత్సాహముమిక్కిలి మహాత్మని రాకరహితోద్యమ ప్రచారము దేశ మెల్లెడలనున్న పూర్వకాలమున నిట్టిసమయముతో ఉత్సాహముగ కర్తవ్యతత్పరతను, నప్పటి విద్యార్థులు చూపియుండలేదు ఈ వత్సరమున కాలమంది విద్యార్థులు వైశ్యర్థులై సంపూర్ణభినివేశముతో సముధికోత్సాహముతో సభను బతాకోత్సవమును వకీలవైభవోపేతముగ నిర్విఘ్నముగ శాంతియుతముగ జరుపుట కడుంగడు శ్లాఘనీయము ప్రాతఃకాలమున విద్యార్థులందరు సుస్నాతులై స్వదేశీయవస్త్రములధరించి జాతీయపతాకమునూని పురవీధుల పవిత్రనామముల నుచ్చరించుచు జాతీయగీతికల గాన మొనరించుచు మాకనో త్తేజమును గలిగించు పద్యములబాడుచు కర్తవ్య ప్రబోధము చేయుచు స్వరాజ్యమైదానమునందలి పతాకరాజము దరిచేరి విర ధీరభక్తితో స్వేచ్ఛ దేవతాస్మరణ పూర్వకముగ సంపూర్ణస్వరాజ్య మభిలషించి ప్రణమిల్లిరి అనంతరము కళాశాలలో నొక చిన్న సభ జరిగి అందు పతాకోత్సవాభిప్రాయమును ప్రస్తావము చేయుచు విద్యార్థులు కర్తవ్యమును కుటుంబ గూడదని కళయుంచి

న్యాయస్థానవార్తలు

మద్రాసు బీచిరోడ్డునందు నిర్లక్ష్యముగా బండివిడిచినందులకు శిక్ష

గత డిసెంబరు 5 వ తేదీని పప్పుస్వామి, కుప్పుస్వామి అనువారు మద్రాసు బీచిరోడ్డునందు యినుపసామానులతో నింపిన యొక ఎద్దుబండిని, నిర్లక్ష్యముతో నడిపియుండిరి ఆసమయమున నొక యూరోపియనుని మోటారుబండి సావకాశముగ పోవుచుండె నెదురుగా నున్న మోటారుబండిలో ఉన్న వారికి యినుపసామానులు తగులుటచే గాయములు తగిలెను మోటారుబండియు చాలావరకు చెడిపోయెను. ఈసంగతి వెంటనే పోలీసువారికి తెలుపబడుటచే పప్పుస్వామి కుప్పుస్వామి అను వారలను పోలీసువారు అరెస్టు చేసిరి. కేసును జార్జిటవును పోలీసుకోర్టు మేజిస్ట్రేటు, క్యాస్టిలినో గారు విచారించి ముద్దాయీలిద్దరకు, ఒక్కొక్కరికి 25 రూపాయీలు జరిమానా విధించిరి జరిమానా మొత్తము వసూలైనయెడల 25 రూపాయీలు రాజ్యసపత్నికి నొసగునటుల తీర్పుగావించిరి

యస్. ఐ. ఏ. ఏ.

టెన్నిసు పందెములు

సన్నాహక ఫలితములు

యస్ ఐ ఏ ఏ వారి యాజమాన్యమున నిన్నటి సాయంత్రము ఒక పురుషుల డబుల్సు పోటీ, ఒక మిక్స్డు డబుల్సు పందెము, సెమిఫైనల్సు పందెములలో నోడిన యిరువురకు సింగిల్సు పందెమును జరిగెను సింగారవేలు, ఏ సుబ్బయ్యగార్లు మాధవరావు సాంబశివరావుగార్లతో నాడి 6—1, 6-2 తో రెండు సెట్టులలోనే సాధించిరి మాధవరావు సాంబశివరావుగారలు చెన్నపట్టణ వారాంతపు పందెములలో పాటిచేయుటకు ప్రథమ ప్రయత్నమే యైనను, ప్రసాద్, రంగయ్యగార్లను వెంకట్రామన్, నారాయణన్ గార్లతో సమ్యగముగా వాడి వారల నోడించుటచే ఫైనల్సువరకు వీరు నిశ్చయముగ వత్తురను ఆశను బలిగొల్పిరి కాని నిన్నటిదినము చాలా ఆశాభంగమును బాటిలైను సింగారం సుబ్బయ్యగార్లు నిన్న బాగుగనే ఆడిరి కాని సాంబశివరావు మాధవరావులు తమ మునుపటి పూర్వము పందెములందు చూపిన ప్రావీణ్యతను ధైర్యసాహసములను ప్రకటించియుండలేదు

సెమిఫైనల్సులో నోడిన యస్ వెంకట్రావు, సి జె మల్లెన్ గార్ల సింగిల్సు పందెము చాలా ఉద్రేకముగ కలుగజేసెను 6 - 1 తో మల్లెను మొదటి సెట్టును, 6-1 తో వెంకట్రావు రెండవ సెట్టును గైకొనిరి మూడవ సెట్టు చాలా ఉత్సాహపూరితముగ నుండెను. మల్లెను మొదటి నాల్గు ఆటలను జయించి ఐదవ ఆటలో నుండు నడచుచుండగ వెంకట్రావు పట్టుదలను ఆటను జయించెను అదిమొదలు క్రమముగ ఆటను జయించి 8, 6 తో కడపటి సెట్టును గెలిచి మల్లెను నోడింపజాలెను ప్రారంభమునందియు తగినంత జాగరూకతతో నాడిన మల్లెను నోడించుటకు వెంకట్రావుగారింత శ్రమపడవలసివచ్చెడిది గాదు

మిక్స్డు డబుల్సులో సింగారం, వాషింగ్టన్ సతిగార్లు ప్రసాద్, రాబిన్సన్ సతిగార్ల నోడించిరి.

కాంగ్రెస్ వారిని జాతీయపార్టీకి మార్చుయత్నములు

ఢిల్లీ, జనవరి 27 — భారత శాసనసభలో మహమ్మదీయులనందరిని ఏకము చేయుటకు ప్రయత్నములు విఫలముకాగా యిదివరకు కాంగ్రెసులో చేరియుండిన ముస్లిమ్ వాదులను జాతీయపక్షమున చేర్చుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

మధురలో కాంగ్రెసు ప్రచారము

మధురలో కాంగ్రెసు సభ్యులు మొదటిగా చేర్చుకొనబడుచున్నారు. మధుర, రామనాథ జిల్లాల నుండి ప్రచారకులను సేకరించి, మిక్కిలి యుత్సాహమును జూపించుచున్నారు

ఖద్దరుధారణ మనకాదరణీయమని ప్రతిపాదించిరి అప్పుడు విద్యార్థులందరు నవ్యోదయము నూతనవికాసము అభినవశక్తి కన్పట్టినది. సంస్కృతవిద్యార్థు లీరీతి నిరూపితోత్సాహము బ్రదర్శించుచేసికొని కర్తవ్యదీక్షబూనుటెంతయు శ్లాఘ్యము చాలమంది కాంగ్రెసు సభ్యులుగ జేరిరి తత్త్వమును దెలియజేయుచు సభ్యుల సముద్యమమునకు దైన్యకథలు గాకున్నా రెంతయో శ్రమించినారు ఈ కళాశాలలోని విద్యార్థులు ఇకముందు విద్యాభ్యాసనమునకై వచ్చెడి విద్యార్థులకు దేశము నకన్న సంస్కృత విద్యార్థులను దవితర విద్యార్థి యువకులకును నాదర్శప్రాయులు కాగోరుదురని విశ్వసించెద ఇటువంటి నిరోధికోత్సాహముతో నుండెదరు గాక. - మాధవుడు.

చెన్నపురి శాసనసభ

లోకలుబోర్డుల చట్టము

౹౨౭౭ సాంఘిక ప్రాతినిధ్యసమస్య

చెన్నపురి, జనవరి 29 :—చెన్నపురి శాసనసభ, ఈ యుదయము 11 గంటలకు తిరిగి సమావేశమైనపుడు, లోకలు బోర్డు శాసన సవరణచిత్తుపై చర్చ సాగింపబడెను.

ప్రశ్నోత్తరముల యనంతరము లోకలుబోర్డుల చట్టము పై నింకను చర్చజరిగెను. ప్రజాశ్రేయస్సునకు భంగకరమని తోచినప్పుడు జిల్లాబోర్డు మొదలగు యాజమాన్యములకు, తీర్మానమును, లేక పనిని మొదలగువానిని సస్పెండుచేసి, ఆ విషయమును ప్రభుత్వమువారికి నివేదించవలెను. అపుడు ప్రభుత్వమువారు జిల్లాబోర్డువారికి తమ వైఖరిని వివరించుటకు తగ అవకాశమొసగి పిమ్మట ఉత్తరువుల గావించెదరు అని డాక్టరు సుబ్బరాయనుగారు 88-వ సెక్షను కుపపాదించిన సవరణయందు ప్రజాశ్రేయస్సునకు భంగకరమగును అను పదములకు బదులు 4 క్లాజు (సి)యందుదహరింపబడిన అను పదముల చేర్పవలసినదని ఎస్. కుమారస్వామి రెడ్డిగారు ప్రతిపాదించిన సవరణయును మొదట చర్చకు తేబడెను. ఉస్సాసాహెబు నాగన్న గౌడు గార్లు సవరణల నెదుర్చుచు, జిల్లాబోర్డువారు జాగ్రత్తగ ఆలోచించి గావించిన నిర్ణయములను రద్దుచేయుటకు కలెక్టరునకధికారమొసగుట స్థానికస్వపరిపాలనకు భంగకరమనియు, బోర్డు గౌరవమునకు భంగకరమనియు నుడివిరి.

వోటునకు పెట్టగా రెండు సవరణలును అంగీకరింపబడెను. 86 గురు అనుకూలముగను 7 గురు మాత్రము ప్రతికూలముగను సభ్యులు వోటిచ్చిరి.

లోకలుబోర్డుల రద్దుచేయుట

45 వ సెక్షనునందు, లోకలుబోర్డును రద్దుపరచి తిరిగి ఎన్నికల జరుపుటకు స్థానికప్రభుత్వమున కధికారమొసగుచుండెను. తిరిగి ఎన్నికలు జరుపకుండ, రెండువత్సరములవరకును రద్దుచేసియుంచుటకు ప్రభుత్వమువారి కధికారమొసగుచు శ్రీ ఆర్. శ్రీనివాసన్ ... 45 (ఎ) సెక్షను చేర్పవలెనని ప్రధానమంత్రిగారు సవరణను ప్రతిపాదించిరి. రెండువత్సరములకు బదులు ఒక వత్సరము అను పదములను చేర్పవలెనని బి. మునుస్వామి నాయుడుగారు సవరించిన సవరణను ప్రతిపాదింపగా, మంత్రిగారు అంగీకరించిరి. ఈ విధముగ సవరింపబడిన ప్రతిపాదన సభవారిచే నంగీకరింపబడెను.

ప్రత్యేక నియోజకవర్గములు

తాలూకాబోర్డు సభ్యుల యెన్నికలపద్ధతి 48 వ సెక్షను వంక నిర్ణయింపబడెను. ప్రత్యేకింపబడిన స్థానముల కేయే వర్గములనుండి యెన్నికలు జరుగవలెనో నిర్వచింపవలెనని యు, సంయుక్త నియోజకములే యుండవలెననియు ఇందు నిర్వచింపబడెను.

పి. ఇ. వృద్ధగారు, అల్పసంఖ్యాక వర్గములకు ప్రత్యేకింపబడిన స్థానములకు ప్రత్యేక సాంఘికనియోజకవర్గముల నేర్పరచవలెనని గోరుచు సవరణను ప్రతిపాదించిరి.

వి. వి. మునుస్వామి పిళ్లెగారు సవరణను బలపరచుచు, నిమ్నజాతుల వారిపుడు, సంయుక్త నియోజకవర్గములందు పోటీచేయుటకు తగిన ఆర్థికస్థితియందు లేరనియు, నిజమగు నిమ్నజాతుల ప్రతినిధులు స్థానికసంస్థలందు ప్రవేశింపవలెనని యెడల ప్రత్యేక నియోజకవర్గములు గావలెననియు నుడివిరి. సహజానంద, కలీపుల్లా, అబ్దుల్ రజాక్, గార్లు సవరణ బలపరచిరి. మూర్తిగారు (నామినేటెడు ఆదిద్రావిడ) సవరణ నెదుర్చుచు, నిమ్నజాతులకు సంయుక్త నియోజకవర్గములే శ్రేయస్కరములని నుడివిరి.

ఉస్సాసాహెబుగారు సవరణ నెదుర్చుచు, సంయుక్త నియోజకవర్గములందు అల్పసంఖ్యాకవర్గములు సరియగు ప్రాతినిధ్యము దొరకదని భయపడుట కాధారము లేదనియు, ప్రత్యేక నియోజకవర్గము లందు [illegible] సంయుక్త నియోజకవర్గము లందే అల్పసంఖ్యాకుల హక్కులు ఎక్కువ గౌరవింపబడునని యు వారి స్థితి ఎక్కుడు అభివృద్ధినందుననియు నుడివిరి. అల్పసంఖ్యాకులకు, అధిక సంఖ్యాక ప్రాతినిధ్యము, లభించునని వీరు నుడివిరి. అధికసంఖ్యాకులగు హిందువులు, అల్పులగు మహమ్మదీయులను, ప్రజా సంస్థలకెన్నుకొనుటకష్టమగును జరుగాదు లేదనియు, అల్పసంఖ్యాకులకు అధిక సంఖ్యాకులకు పరస్పర విశ్వాస ముండవలెననియు నుడివిరి.

ఎస్. శివరాజుగారు (ఆదిద్రావిడ నామినేటెడ్) సవరణను బలపరచిరి.

సర్ కుమారస్వామి పాత్రోగారు సవరణను బలపరచిరి.

బి. మునిస్వామినాయుడుగారు సవరణ నెదుర్చుచు, ప్రత్యేక నియోజకవర్గములు ప్రస్తుత పరిస్థితులలో నిమ్నజాతుల అభివృద్ధికును మహమ్మదీయ అభివృద్ధికును బాధకరమనియు, ప్రత్యేక నియోజకవర్గములగుచో రెండుమూడు జిల్లాలకు వ్యాపించును గనుక అభ్యర్థులు వోట్ల ప్రచారము గావించుకొనుట చాల కష్టసాధ్యమగుననియు నిర్ధనులగు అల్ప సంఖ్యాక అభ్యర్థుల కది అసంభవమనియు సంయుక్త నియోజకములు చిన్నవి గనుక, చాల సులభముగ పోటీ చేయవచ్చుననియు నుడివిరి.

డి. బి. ఆర్. ఎస్. ఆరోగ్యస్వామి మొదలియారు (క్రైస్తవ) సవరణ నెదుర్చుచు, అల్ప సంఖ్యాక వర్గములు, అధిక సంఖ్యాకుల అభిమానమును సంపాదింపవలెననియు తమంతట తామేమియు చేయజాలరనియు నుడివిరి. ప్రత్యేక నియోజక వర్గములు అల్ప సంఖ్యాక సమస్యల నెట్లు పరిష్కరింపగలవో నా కర్థమగుటలేదు. భారత క్రైస్తవ లసభలో నైదుగురు గల రు 140 మంది సభ్యులుగల ఈసభలో మేమైదుగురము ఏమి చేయగలము. మే మేమి చేసినను, అధికసంఖ్యాకుల సహాయము చేతనే సాధింప గలుగుచున్నాము గాని మాయంతట మేమేమియు చేయజాలము, సంయుక్తనియోజకవర్గములు, అల్పసంఖ్యాకులకు చాల లాభకరములు.

ఆర్. శ్రీనివాసన్ గారు సవరణను బలపరచిరి.

డా॥ టి. శేషగిరిపిళ్లెగారు సవరణ నెదుర్చుచు, సంయుక్త నియోజకవర్గముల వలన నిమ్నజాతులు సాంఘికముగ చా ల అభివృద్ధి నందుదురనియు ప్రత్యేకనియోజకవర్గముల నేర్పరుచుచో నెడల వారు నిమ్నజాతులుగనే యుందురనియు నుడివిరి.

శ్రీమతి డాక్టరు ముత్తులక్ష్మిరెడ్డిగారు సవరణ నెదుర్చుచు, "స్త్రీలకు ప్రత్యేకనియోజకవర్గము అక్కరలేదని మనవి. ఆంగ్లదేశమునవలె గాక ఈదేశమున స్త్రీల యభివృద్ధికి పురుషులే కారకులు. స్త్రీల యభివృద్ధికి వారపుడును అడ్డుపడలేదు. వారి సహాయము లేనిది స్త్రీలింత యభివృద్ధికి వచ్చియుండెడివారు గాదు. అంతియగాక ప్రత్యేక నియోజకవర్గము లేర్పరచవలెనని సరియగు స్త్రీలకు విజయము సంభవింపదు. స్త్రీలు సాధారణముగ భార్యాభర్తల పరాయణులగుటచే, విద్యావంతులును సంస్కార ప్రియులను అగు స్త్రీలకు ప్రాతినిధ్యము లభింపజాలదు" అని ముత్తులక్ష్మిరెడ్డిగారు వచించిరి.

కేశవన్నగారు సవరణను బలపరుచ, బ్రాహ్మణులను చేర్చకొన నిరాకరించిన జస్టిసు పక్షనాయకులగుమును స్వామినాయుడుగారు ప్రత్యేకనియోజకవర్గముల నెదుర్చుట ఆశ్చర్యకరముగనున్నదని సామువెలు ఆరోగ్యస్వామి నాయుడుగారు పాత్రోగారు ... ప్రశ్నించిరి.

ప్రధానమంత్రి చర్చకు ప్రత్యుత్తర మొసగుచు, సవరణ నెదిర్చిరి.

దొరైరాజుగారు సవరణను బలపరచిరి.

బి. ఎ. పాల్దాణాగారు సవరణ నెదుర్చుచు, భారత క్రైస్తవులు, ప్రత్యేకనియోజకవర్గములు, అల్పసంఖ్యాకవర్గములకును, దేశమునకును కూడ అనిష్టదాయకములని భావించుచు న్నారని ప్రకటించుచు, లాహోరులో జరిగిన భారత క్రైస్తవ మహాసభవారు గావించిన తీర్మానము నుదహరించిరి.

సవరణను వోటునకు పెట్టగా వీగిపోయెను. 24 గురనుకూలముగను 89 గురు ప్రతికూలముగను సభ్యులు వోటిచ్చిరి.

సభవారు రంజాను పండుగకై ... లేచిరి.

డక్కాలో హిందూమహమ్మదీయ కొట్లాటలు

పరిస్థితులు చక్కబడుచుండుట

కలకత్తా జనవరి 28—డక్కాలో కలిగినహిందూమహమ్మదీయ వైషమ్యములు ఇప్పుడు చాల తగ్గిపోయినవని పోలీసు కాపలా యింకను కాయబడుచున్నది. ఈ ఉదయము మేజిస్ట్రేటు అధ్యక్షతను జరిగిన శాంతి సభలో 7 గురు మహమ్మదీయులును, 7 గురు హిందువులును కలసినసంఘ మేర్పరుపబడెను. ఈసంఘము ఇరుపక్షములవారికి సాంఘిక సామరస్య మేర్పరుచును.

ప్రభుత్వమువారు నిషేధించిన కరపత్రములు

బెంగాల్ ప్రభుత్వమువారు హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ సంఘమువారి ప్రకటన గల కరపత్రమును 'బాంబుల తత్వము' అను గ్రంథమును రాజద్రోహకరమగుటచే నిషేధించిరని బెంగాల్ ప్రభుత్వమువారి ప్రత్యేక గజెటు తెలుపుచున్నది. (ఫ్రీ ప్రెస్)

డక్కా అల్లరులు

(అసోసియేటెడ్ ప్రెస్)

డక్కా, జనవరి 28—ఇచ్చట హిందువులకును మహమ్మదీయులకును కలిగిన వైమనస్యము యథాపూర్వముగానున్నది. ఆయుధపాణులగు భటులు అక్కడక్కడ కాపుగాచి వీధులలో పోలీసులు తిరుగుచున్నారు. నిన్న రాత్రి పట్టణములో నచ్చటచ్చట కొట్లాటలు జరిగెనని తెలియుచున్నది. మునిసిపల్ ఆవరణములో 144 సెక్షను జారీచేయబడినది. మూడురోజుల వరకు కల్లుసారాయిలను అమ్మరాదని ఉత్తరువులు జారీచేయబడినవి. మహమ్మదీయ దుండగీండ్ర గుంపు లాటీలను, ఇనుపచువ్వలను బూని ఒక హిందువుని యింటిపై బడి తలుపులు బద్దలుకొట్టుచు, [illegible] చెను. ప్రక్కయింటి ... వచ్చి ఇతనిపన యుచితమని ... గా వారికి ... సభను గావించెను. డక్కా నవాబుగారి యధ్యక్షత క్రిందను, శాంతిప్రయత్నములు చేయుటకు ఏర్పాటు చేయబడెను. (అ. ప్రె)



మధ్యవర్తి పరిష్కారము

కామన్సు సభవారు మధ్యవర్తిపరిష్కారమునకు సంబంధించిన ఒకబిల్లును ఆమోదించి, దూరదృష్టి జూపిరి. ప్రపంచశాంతి నొకవంక గోరుచు, జాతులమధ్య జనించెడి తగాదాలను అంతర్జాతీయ న్యాయస్థానముద్వారా పరిష్కరించుకొనుటకు సంసిద్ధత జూపనియెడల, శాంతి ఎట్లు సురక్షితముగ నుండును? లేబరు ప్రభుత్వమువారీ యభిప్రాయమును మొదటినుండియు పట్టుదల జూపుచున్నారు. కాని, కన్సర్వేటివు పక్షమువారు వెనుకను యిప్పుడును గూడ తమ ప్రాతికూల్యమును విడువలేదు. సర్ ఆస్టిను ఛేంబర్లేనుగారి కింకను మధ్యవర్తిపరిష్కారము పట్ల సుముఖత గుదురలేదు. ప్రపంచశాంతి యన్నియు, యుద్ధబహిష్కారమనియు, ఆడంబరములను మాత్రము వెలిబుచ్చి, వానికొరకై యిసుమంతయు కార్యాచరణ పనికిరాదను భావము, ఛేంబర్లేనుగారి ప్రసంగమునందు గన్పించును. హెండర్సనుమంత్రిగారు ప్రతిపాదించిన యేర్పాటుయందును, నిర్బంధపరిష్కారమును సూచించుట లేదు. ఒకకక్షివారు మధ్యవర్తుల పరిష్కారమును గోరుదురో, రెండవ కక్షివారు దీనికి అభ్యంతరము తెలుపగూడదని మాత్రమే, ప్రస్తుతపు ఏర్పాటు గోరుచున్నది. దీని కయినను, నాల్గు మినహాయింపులు గలవు. కనుక మధ్యవర్తిపరిష్కారపు ఏర్పాటుకు బలము చాల తగ్గుచున్నది.

బ్రిటీషు సామ్రాజ్యమునందలి వివిధజాతుల మధ్య జనించు వివాదముల నిట్లు పరిష్కరింప వీలు లేదు. ఇట్టి మినహాయింపు, బ్రిటీషుసామ్రాజ్యభాగముల స్థితిని నిస్సహాయముగ నొనర్చుచున్నది. బ్రిటీషు సామ్రాజ్యమునందయినను, మధ్యవర్తిపరిష్కారము నేల ప్రవేశపెట్టగూడదో తెలియదు. ఇంగ్లండుకును హిందూదేశమునకును మధ్య జనించిన విభేదముల నీరీతిన పరిష్కరించుచో, పరిస్థితులు త్వరలో చక్కబడగలవు. ఏదేశపు అంతరంగిక ప్రశ్నలనయినను, ఇట్లు పరిష్కరింప వీలులేదని, రెండవ మినహాయింపు తెలుపుచున్నది. అంతరంగిక ప్రశ్నల నయినను, ప్రపంచశాంతికి భంగము కలిగించునని తోచినపుడు, అంతర్జాతీయ న్యాయస్థానపరిష్కారమునకు పంపుట మేలగును. ఇతర శాంతిపరిష్కారసాధనము లున్నపుడు, ఈ సాధనము వర్తింపదని, మూడవ మినహాయింపు తెలుపుచున్నది. నానారాష్ట్రసంఘమునందు ఇంగ్లండుతోబాటు, మిగిలిన సామ్రాజ్యభాగములు గూడ సభ్యలుగ నున్నపుడు, వివిధ జాతులకును వర్తించు ఏర్పాటు వీనికిగూడ వర్తించుట లాభకరమగును. దీనికి తోడుగ, బ్రిటీషు నౌకలకు సంబంధించిన సముద్రస్వాతంత్ర్యమును నాల్గవ మినహాయింపుగ నెన్నుకొనవలెనని, ఛేంబర్లేనుగారు కోరుచున్నారు. హెండర్సనుగా రిందు కంగీకరింపరయిరి. తుదకు ఛేంబర్లేనుగారి సవరణ కామన్సుసభచే నిరాకరింపబడెను. హెండర్సనుగారి ప్రతిపాదనము నెగ్గెను.

ప్యారిసునందు ప్రపంచమునందలి వివిధ జాతులచే నామోదింపబడిన యుద్ధబహిష్కారపు ఒడంబడిక కాగితముపై నిలిచియున్నది, ఆచరణలోనికి వచ్చు మార్గము గనబడుటలేదు. ప్యారిసు సమావేశము ఆదర్శమును సిఫారసుచేసెను గాని, దానిని చేరుటకు సాధనములను నిర్ణయింపదయ్యెను. ఆయుధవిసర్జన మొకసాధనముగ సామాన్యముగ నంగీకరింపబడుచున్నను, ఈ విషయమై యింకను ప్రారంభపు ఏర్పాటు యయినను జరుగలేదు. ఇంతకాలమునకు కామన్సు సభ మధ్యవర్తి పరిష్కారపు ఏర్పాటు నామోదించెను గాని, దీనికి సూచింపబడిన మినహాయింపులవలన అనుకూలఫలము గలుగునని తోచదు. లండనులో నిపుడు జరుగుచున్న నౌకాసన్నాహ సమావేశ మెంతవరకు అనుకూలఫలము నొసగునో తెలియదు. నౌకల విషయమున అమెరికా, ఇంగ్లాండుతో సమానస్థానము గోరుచున్నది. ఏదేశమును తన నౌకల సంఖ్యను చాలవరకు తగ్గించుటకు ముందుకు రాకున్నది. ఏదేశమున కయినను ఇతరులకన్న ఎక్కువసంఖ్య గల నౌకలుండగూడదను నిర్ణయము జరుగుచో, అనుకూలపరిష్కారము గుదురును. యుద్ధపు లోకమందు తావు లేదనియు మానసికపరివర్తనము జరిగెననియు సకలజాతులను మనఃస్ఫూర్తిగ విశ్వసించుచో, నట్టి నిర్ణయము జరుగ వీలగును. ఇటులనే వాయువిమానముల విషయమునను, సైన్యముల విషయమునను, యుద్ధబహిష్కారవిశ్వాసము ననుసరించి, గరిష్ఠపు సంఖ్యలను నిర్ణయింపవచ్చును. అందుకు మారుగ, పరస్పరభీతియు, అవిశ్వాసమును ప్రబలుచుండువరకు, పరిష్కారము కుదురుట దుర్లభమగును. యుద్ధబహిష్కారము కేవలము కాగితములపై బసియుండవలసివచ్చును. మధ్యవర్తిపరిష్కారమయినను, నానారాష్ట్రసంఘసభ్యలకు మాత్రమే వర్తించును. ఈ సంఘమునందు జేరని జాతులు పెక్కులుగలవు. ఇవియన్నియు, యుద్ధబహిష్కారాదర్శము నామోదించియుండెను. దానిని జేరుటకు వలయు సాధనములను నిర్ణయించి, వానిని నిక్కచ్చిగ కొనసాగింపనంతవరకు, ఎట్టిప్రయోజన ముండజాలదు. మధ్యవర్తిపరిష్కారపు ఏర్పాటు, శాంతిరక్షణకు కొంతవరకు తోడ్పడగలదని ఎంచవచ్చును. కాని, వివాదములను నిర్బంధముగ మధ్యవర్తులపరిష్కారమునకు పంపవలయు ననుఏర్పాటు లేక, ఆయాజాతుల విచక్షణకు వదలిపెట్టునంతవరకు, అన్నిజాతులును ఈ విషయమై సమానోత్సాహము జూపునని తోచదు. మేమిదివరకు సూచించినటుల, ప్రపంచశాంతికొరకు బాహ్యపు ఏర్పాటు లెన్నిటిని సూచించినను, జాతీయమనస్సులకు గల కారణములను ముఖ్యముగ నివారింప బూనుకొనవలయును. సర్ ఫాటర్స్‌గారు చెప్పినటుల, శాంతి సమస్య కేవలము రాజకీయసమస్య మాత్రము గాదనియు, మంత్రాంగముద్వారనే యిక్కట్టును సాధింప వీలు లేదనియు, దీనియందు నైతిక ఆముష్మికప్రశ్న లిమిడియున్న వనియు, వివిధజాతులును గ్రహించుట యవసరము. అంతర్జాతీయ వ్యవహారములకు ధర్మము నాధారముగ జేకొనవలయును. అట్టి ప్రయత్న మిపుడు గనుపింపదు. కేవల, పరస్పరలాభదృష్టినే ఆధారము జేసికొని, యీ వ్యవహారమును పరిష్కరించుకొనవలయు నను తలంపు గనుపించుచున్నది. ఇట్టి తలంపు మార్పు జెంది, నూతనాధారముపై అంతర్జాతీయ వ్యవహారములను నెలకొల్పుట యావశ్యకమని, విదిత మగుచున్నది.

పంచాయతులు: మంత్రిగారి సవరణ యోడుట

లోకలు బోర్డుల సవరణ చట్టము, స్థానిక స్వపరిపాలనమునకు పంచాయతుల సాధారముగ జేకొనుచున్నది. అట్టి స్థితిలో, గ్రామము లన్నిటిలోను పంచాయతులను స్థాపించి, వానిని మండల పరిపాలనకు మూలాధారము గావింపనిదే, క్రొత్త ఏర్పాటువలన ప్రయోజనముండదు. వేయిమంది ప్రజలుగల గ్రామమున కొక పంచాయతిని స్థాపింపవలయునని, సెలక్టు కమిటీవారు కోరియుండిరి. కాంగ్రెసు సభ్యులు హాజరులేని యవకాశము జూచికొని, ప్రధానమంత్రిగారట్టి మార్పును తొలగింప జూచిరి. ఇందునిమిత్తము వీరొక సవరణను నిన్నటి దినము ప్రతిపాదించిరి. వీరి సవరణ కాంగ్రెసు పక్షీయులకు గూడ వెగటుగ దోచెను. తుదకు ప్రధానమంత్రిగారి సవరణ వోడిపోయెను. ఇంతమాత్రపు ఓటమిచే, వీరు తమపదవికి రాజీనామా నీయరని తెలిసిన విషయమే యయినను, స్థానికస్వపరిపాలనము గూర్చి వీరి యభిప్రాయము లెంత సంకుచితముగ నున్నవో గ్రహింపవచ్చును. మ్యునిసిపలు చట్టము విషయమున సెలెక్టు కమిటీవారు గావించిన విశాలమగు మార్పులను వీరు నిష్ఫలము గావించిరి. యుక్తవయస్సు వచ్చినవారికి వోటుండవలెనను మార్పును, వీరు రద్దుగావించిరి. టీకాలవిషయమున నిర్బంధపద్ధతి పనికిరాదను భావము ఇంగ్లండు మున్నగు నాగరిక దేశములలో ప్రబలియున్నది. హిందూదేశమునందు గూడ నట్టి యభిప్రాయము రానురాను ప్రబలమగుచున్నది. పాల్ఘాటు మున్నగు ప్రదేశములలో సత్యాగ్రహము నవలంబించిన వార్తలుగూడ వినుపించెను. ఇట్టి సందర్భములను గుర్తించి, నిర్బంధపద్ధతిని మానివేయవలయునని, సెలెక్టుకమిటీవారు కోరగా, వీరి ఏర్పాటును మంత్రిగారు త్రోసివేయించిరి. మ్యునిసిపలు చట్టమును, లోకలుబోర్డుల చట్టమునుగూడ వీరు సంకుచితముగావింపనెంచుట జూడ స్వపరిపాలనము లభించువరకు, విశాలమగు స్థానికస్వపరిపాలనము లభింపజాలదను నమ్మకము మరింతగ బలపడక మానదు.

విదేశవార్తలు

నౌకాదళ నిర్ణయసభ

గురువారము జరుగును

(వైర్లెస్)

రుగ్బీ, జన 29:— నేను నౌకాదళనిర్ణయసభా ప్రతినిధి నాయకులు సమావేశమైరి. ఆయా ప్రభుత్వములవారి సందేశముల చాలవరకు ఏర్పడిన వనిరి. నిండోలగమున చర్చించుటకు ఏర్పాటులను చేయుచున్నవనిరి. ప్రతివారము బుధవారమునాడు మంత్రివర్గ సభలు జరుగుచున్నవి. బ్రిటిషు ప్రతినిధుల సౌకర్యమును గమనించి, నౌకాదళనిర్ణయసభను గురువారము సల్పెదరు. సభాభవనమునకు 80 మంది పత్రికా ప్రతినిధులు వచ్చెదరట. ప్రక్కగదులలో నున్నవారికిగూడ వినిపించునటుల శబ్దాతిశయ యంత్రములను వినియోగింతురట. కార్యక్రమమును నేటిసాయంత్రపు సభలో అంగీకరించిరి కాని విషయమును ఎత్తుకొనుటలో వెనుక ముందుగ వచ్చులనుబట్టి జరగవచ్చునని యనుచున్నారు. కార్యక్రమము నేర్పాటుజేసి నడిపించుటకు ఒక ఉపసంఘమును నియమించిరి ఇంగ్లండు సభలో పైకి కనిపించునంత [illegible] కాని వ్యవహారములు అంతసులభతరముగ లేవని ప్రతినిధుల నిపుణులు చెప్పుచున్నారు. బ్రిటిషు, జపాను పరస్పర రాయబారములు బ్రిటిషు జపాను ప్రతినిధులు చర్చించిరి కొన్ని విషయములను నిపుణుల నివేదిక కొరకు తెలియజేసిరి.

అమెరికా బ్రిటను సమానత్వముగ నుండుటకు ఇద్దరి నౌకాబలములు ఒకటిగ సమానముగ నుండునటుల సభయందు ఒడంబడిక జేసికొనవలెనని స్టిమ్సన్ గారు అమెరికను ప్రతినిధి నాయకుడు తెలిపెను. ఆ యభిప్రాయమును బ్రాడ్ కాస్టు చేసెను. ఇద్దరి బలములు సమానముగ నున్నచో పరస్పరవిశ్వాసమునకు పరస్పర ఆయుధనిగ్రహమునకును కారణమగు ననిరి. ఇద్దరి నౌకాదళములు సమానముగ నుండునటుల ఉభయులను నిర్ణయముగ దళములను తగ్గించవచ్చును. గ్రేటుబ్రిటను ఎంతవరకు తగ్గించిన అమెరికా అంతవరకు తగ్గించవలెననిరి. అమెరికాతో సమానముగ నౌకాదళము నేర్పరచుకొనుటకు బ్రిటను అంగీకరించవలెనని [illegible] చెప్పుటచే అనురక్తి తగ్గినదనిరి. కోపము చిరాకు పోయినవనిరి. 1927 వ జనీవా సభ [illegible] తీసినవనిరి. ఈ సభకు వచ్చిన వారితో క్రూయిజరులను డిస్ట్రాయరులను సంఖ్యలో పాటిలేకుండ ఒడంబడికను జేసుకొన వాంఛించితి మనిరి. జలాంతర్గాములను అంతరింపజేయుటకు ఒడంబడికను జేసికొన గోరుచున్నామనిరి. వాటిని పూర్తిగా తీసివేయ వీలులేకున్న వాటి సంఖ్యను సాధ్యమైనంత త్వరలో తగ్గించుటకు ప్రయత్నించెదమనిరి. పోయిన యుద్ధముల నిర్ణాక్షిణ్యముగ వర్తక నౌకలను ముట్టడించినటుల జరుగకుండుటకు షరతులను జేసుకొనవలెననిరి వాషింగ్టన్ ఒడంబడిక కార్యక్రమముకంటె తక్కువగ గూడ యుద్ధనౌకల సంఖ్యను తగ్గించుటకు అమెరికనులు ఆలోచించుచున్నారు. క్రూయిజరులు డిస్ట్రాయరులు జలాంతర్గాములను గూర్చి ఒడంబడికను జేసుకొనుట అంతర్జాతీయ సుహృద్భావమునకు వీలగును. కొన్ని దేశములకు ఖర్చుతగ్గును. మనకు ముఖ్యముగ (అమెరికనులకు) యుద్ధనౌకలకార్యక్రమమున ఖర్చుతగ్గును. అది ఏర్పడినగాని ఒక్క యుద్ధనౌకలకే రాబోవు ఆరుసంవత్సరములకు 200000000 డాలరులు ఖర్చగును. ఆపైఆరుసంవత్సరములకు ఇంకొక 400000000 డాలరు లగుననిరి.

పూర్ణస్వరాజ్యతీర్మానము

స్టాకు ఎక్స్చేంజి పడిపోవుట

(వైర్లెస్)

రుగ్బీ, జన 28:— ఇండియాలో ప్రభుత్వమువారు చేసిన ఋణములను ఒప్పుకొనువారము గామని భారత కాంగ్రెసు ప్రకటించినందున లండను స్టాకు ఎక్స్చేంజిలో ఇండియను స్టాకులు వెంటనే పడిపోయెను. కాని అట్టిపనికి భారతీయులు పూనుకొనుచో ప్రభుత్వమువారు ఊరకొనక తగినచర్యను దీసికొనెదరని ప్రకటించుటచే మరల ధర పెరిగినది.

ఈజిప్టులో నల్లమందు

నుపయోగించువారు

(వైర్లెస్)

రుగ్బీ, జనవరి 28:— ఈజిప్టులో 500000 మంది నల్లమందు సేవించెదరనియు ఇతరదేశములకంటె ఈజిప్టులో ఈ విషయమై చాలఘోరముగనున్నదనియు క్రింది మధ్యమ తరగతులలోను, రైతులలోను ప్రాకినదనియు ఎంతతీవ్రముగ పనిజేసి తగ్గించుటకు పాటుబడుచున్నను పరిస్థితులు ఆవశ్యకముగ నున్నవనియు ఈ పాతకమును రూపుడంచవలెననియు ఈజిప్టు కయిరో పోలీసు ప్రధానాధికారి తెలిపెను.



మనీలాల్ కొఠారి

కఠియవాడులోని భావనగర్ సత్యాగ్రహమును జయప్రదముగ నిర్వహించిన వీరుడు. (ప్రె. ఫో. సీ.)



శ్రీమతి చిన్నలక్ష్మమ్మగారు

అనంతపురమందు విద్యాసంఘసభ్యురాలుగ నియమింపబడెను. (పి. యస్. ఎ.)

పంచదారపరిశ్రమవిచారణ

(వైర్లెస్)

రుగ్బీ, జనవరి 28:— వెస్టిండీసు పంచదార పరిశ్రమను విచారించుటకు నియమింపబడిన కమిషనరులు తమ నివేదికను పూర్తి చేసిరి. వచ్చేదది అది అధినివేశ మంత్రి కండజేయబడును. వెస్టిండీసులో పంచదారపరిశ్రమ మందగించుటకు కారణము ప్రపంచములో పంచదారను ఎక్కువగా తయారు చేయుట యని అభిప్రాయ పడుచు తెలియజేసెను.

స్పెయినులో నిరంకుశత్వమూర్తి

అధికారము అంతరించినది

(రూటరు)

మాడ్రిడ్, జనవరి 28:— ప్రిమో డిరివేరా గారు రాజీనామా నిచ్చిరి. బెరంగరుగారు క్రొత్త మంత్రివర్గము నేర్పాటుచేయుచున్నారు.

ఇండియాలో బ్రిటిషుసైన్యము

60,500 సైనికు లున్నారు

(రూటరు)

లండను, జనవరి 28:— ఇండియాలో 60500 మంది బ్రిటిషు సైనికులున్నారనియు, ప్రస్తుతము మార్పు కల్పించుటకు తలపెట్టుట లేదనియు వెడ్జివుడ్ బెన్నుగారు కామన్సుసభలో ప్రత్యుత్తరము నిచ్చిరి.

భారతదేశ రసాయన పరిశ్రమ రక్షణమును గూర్చి నివేదికను ప్రకటించుటలో అనవసరమగు ఆలస్యముండదని ఇండియా మంత్రి తెలిపెను.

వాతావరణస్థితి

1930 సం॥ జనవరి నెల 29 వ తేదీ బుధవారము

ముఖ్యజిల్లాలు	గత 24 గంటలలో అత్యధిక ఉష్ణోగ్రత	గత 24 గంటలలో అత్యల్ప ఉష్ణోగ్రత	గత 24 గంటలలో వర్షము	జనవరి 1-వ తేదీనుండి వర్షము	సాధారణముకంటె హెచ్చుతగ్గులు
గోపాల్ పూర్	85	64	...	0	— 0 2
విశాఖపట్టణము	82	70	...	0	— 0 4
కాకినాడ	88	70	...	0	— 0.2
మచిలీపట్టణము	86	68	...	0	— 0.2
కర్నూలు	95	67	...	0	— 0.2
బళ్లారి	93	67	...	0	— 0.1
అనంతపూర్	...	...	...	0.1	0
కడప	93	67	...	0.4	0
నెల్లూరు	89	69	...	0 1	— 1.5
మద్రాసు	84	65	...	1.5	+ 0.1
కడలూరు	83	67	...	8.5	+ 7.1
వెల్లూరు	87	62	...	1.4	— 0.1
సేలము	94	65	...	0 2	— 0 1
కోయంబత్తూరు	91	66	...	0.3	— 0.2
తిరుచునాపల్లి	90	65	...	1.5	+ 0.8
నాగపట్టణము	83	70	...	13.8	+ 12.1
మధుర	89	68	...	0.6	0
పాంబన్	83	75	...	4.4	+ 2 4
పాలంకోట	...	...	...	0.7	— 0.7
తిరువేంద్రము	84	74	...	0.6	— 0.1
కొచ్చిన్	88	76	...	0 3	— 0.4
కాలికట్టు	92	76	...	0	— 0.4
మంగుళూరు	88	76	...	0.1	0
బెంగుళూరు	88	61	...	0.2	0
మెర్కారా	83	58	...	0.1	0
కొడైకనాల్	67	44	...	1.7	— 1.1
ఊటూర్	71	46	...	1.9	

సర్కారులు:— శీతోష్ణస్థితి మామూలుకంటె ఎక్కువగానే యున్నది.

దక్కను:— కర్నూలులో శీతోష్ణస్థితి 5 డిగ్రీలు ఎక్కువ.

కర్నాటకము:— శీతోష్ణస్థితి మామూలుగ నున్నది.

ఎ. ఎ. నారాయణయ్యరు,

సహాయ వాతావరణశాస్త్రజ్ఞుడు.

రాజమహేంద్రవరమున జరిగిన పూర్ణస్వరాజ్య దినోత్సవము

డా॥ శ్రీ శ్రీ శ్రీ [illegible] గారు రాజమహేంద్రవర జాతీయ విద్యాలయములో సంపూర్ణ స్వాతంత్ర్య పతాకమును ఎత్తుచుండుట. వారిప్రక్కను దువ్వూరి సుబ్బమ్మగారు నిలుచుని యున్నారు.

స్త్రీలు రాజమహేంద్రవర దేశీయ విద్యాలయమునకు వెడలుచుండగా ఊరేగింపు [illegible] మొదటి వరుసవారు:—1. శ్రీ శ్రీ [illegible] రామమంత్రరావుగారి సతీమణి, 2. పాలకోడేటి శ్యామలాంబగారు, 3. జాతీయ విద్యాలయము, [illegible] సేవాసదనము బాలికలు, తదితరులు పాల్గొనిరి.

రాజమహేంద్రవర దేశీయ విద్యాలయములో డాక్టరు [illegible] రామారావుగారు జాతీయ పతాకను స్థాపించిరి. వారిప్రక్కను పాలకోడేటి సూర్యప్రకాశరావు, [illegible] ఆంజనేయ [illegible] గారు నిలుచుని యున్నారు.

రాజమహేంద్రవరములో మధ్యాహ్నము ఊరేగింపు సందర్భమున [illegible] అలంకరింపబడిన [illegible] బండి.

వాయువిమానము కూలుట

[illegible] దెబ్బలు తగిలినవి

బొంబాయి, జనవరి 28:—అహమ్మదు నగరమునకు పోవుచున్న వాయువిమానము [illegible] అను స్థలమువద్ద కూలిపోయినట్లు [illegible] టైమ్సు ఆఫ్ ఇండియా పత్రికావిలేకరి వ్రాయుచున్నాడు. ఆ విమానాధికారి యగు పి. డి. [illegible], ఎయిర్ గన్నరగు [illegible] గారికి దెబ్బలు తగిలెను. (అ. ప్రె)

అఖిలభారత ముస్లిమ్ సమితి

ఫిబ్రవరి 9 తారీఖున సమావేశమగును

ఢిల్లీ, జనవరి 28:—అఖిలభారత ముస్లిమ్ సమితియొక్క సభ ఢిల్లీలో ఫిబ్రవరి 9 తారీఖున జరుగును. రాజప్రతినిధిపై బాంబు వేయుటను ఖండించుట, రౌండుటేబిలు సమావేశము విషయమై రాజప్రతినిధి ప్రకటనను విచారించుట, సమితిని ఈ సంవత్సరము జరుపవలసిన స్థలమును నిర్ణయించుట, ఆ సమావేశమునకు అధ్యక్షుని నిర్ణయించుట మొదలగు విషయములు చర్చింపబడును. (అ. ప్రె)

విట్లీకమిటీ పర్యటనము

జేరియా బొగ్గుగనుల పరిస్థితులను విచారించుచుండుట

కలకత్తా, జనవరి 28:—విట్లీ [illegible] సంఘము జేరియా బొగ్గుగనులయందలి ఆరోగ్యాధికారిని, ఇండియన్ మైనింగు ఫెడరేషనువారి (భారతీయ బొగ్గుగనుల సంఘము) వారి ప్రతినిధిని పరీక్షించిరి. ఈ రోజు కొందరుసభ్యులు జేరియా బొగ్గుగనులను దర్శింతురు. రేపు ఇండియన్ మైనింగు అసోసియేషన్ ప్రతినిధులను వారు పరీక్షింతురు. [illegible] వారు పరీక్షించి, గిరిడీ బొగ్గుగనులను దర్శించి, కలకత్తాలో ఫిబ్రవరి 3 తారీఖున తిరుగుదురు. (అ. ప్రె)

ది 26 1-30 తారీఖున రాజమహేంద్రవర నగర కాంగ్రెసు సంఘమువారిపక్షమున ఉదయము 8 గంటలకు నగర కాంగ్రెసుసంఘ కార్యదర్శి యగు శ్రీయుత పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు స్వాతంత్ర్యపతాకము ఎత్తుచున్న దృశ్యము.
(ఫోటో. వి. యస్. యస్. శాస్త్రి)

కలకత్తా విశ్వవిద్యాలయ చాన్సలరు నియామకము

ప్రభుత్వమువారు ఆమోదింపకుండుట

సైమను సంఘ బహిష్కార కారణము

కలకత్తా, జనవరి 27:—ఇనుకుచాయలకు సంబంధించిన ఆర్థికవిషయములను బోధించుటకు కలకత్తా విశ్వవిద్యాలయమువారు యుక్తులైన నళినాక్ష సన్యాల్ గారిని విశ్వవిద్యాలయాచార్యునిగా నియమించిరి. ఆ నియామకమును బెంగాల్ ప్రభుత్వమువారు అంగీకరింపలేదని తెలియుచున్నది. అండమునగరమున సైమన్ సంఘబహిష్కార ప్రదర్శనములలో పాల్గొని, అందను రోడ్డులలో గడబిడచేసిన నళినాక్ష సన్యాల్ గారు (శ్రీ ప్రెస్)

నాసిక్‌లో దేవాలయ సత్యాగ్రహము

డాక్టరు అంబేడ్కరుగారి నాయకత్వమున ఆందోళన జరుగుచుండుట

నాసిక్, జనవరి 27:—నాసిక్ పురమునందలియున్న [illegible] అంబేడ్కరుగారి నాయకత్వమున కొలదిమంది బ్రాహ్మణేతర పంచములు సాయముతో కాలారామ్ దేవాలయమును ప్రవేశించుటకు ఆందోళనము జరిపించుచున్నారు. తమ హక్కులు [illegible] నింపబడనిచో సత్యాగ్రహమును చేయుటకు తమకు హక్కు [illegible] దని వాదించుచున్నారు. సత్యాగ్రహసంఘ కార్యదర్శి కాంతిపై [illegible] కులమండి వాలంటీరులను ప్రోత్సహించుచున్నారు. సత్యాగ్రహమును చేసిన మరి యింతవరకు 1000 మంది ప్రమాణములతో సంతకములు చేసినని తెలియుచున్నది. (శ్రీ ప్రెస్)

వైద్యపరీక్షలు

ఐ. యం. ఎస్. పోటీపరీక్షలు 1915 సంవత్సరము వరకు జరుగుచుండెడివి. ఆకస్మాత్తుగ నవి నిలిచిపోయెను. మరల నవి పునరుద్ధరింపబడవలెను. భారతశాసనసభలో నిట్టి పరీక్షలను తిరిగి నెలకొల్పవలయునని కోరుచు జయకరుగారు తీర్మానమును ప్రతిపాదించిరి. హిందూదేశమునందే వీనిని జరుపవలయు ననియు, అది సాధ్యపడనిచో ఇంగ్లండునందును హిందూదేశమునందును ఏకకాలమునందే వీనిని జరుపవలయుననియు, జయకరుగారు కోరిరి. జయకరుగారి కోర్కె సమంజసమయినది. ఉన్నత వైద్యోద్యోగములందు భారతీయులకు తగిన యవకాశము నొసగవలయునని మాత్రమే వీరు కోరిరి. బ్రిటీషు వారికి కష్టియిబ్బంది లేకుండుటకు, ఇంగ్లండునందును హిందూదేశమునందును ఏకకాలమునందు పరీక్షలను జరుపవలయునని వీరు కోరిరి. యూరపియను సభ్యులకు గూడ ఈ తీర్మానము వెగటుగ దోపలేదు. కాని, ప్రభుత్వముతరపున ముచ్చటించుచు యంగుగారు తీర్మానమును సవరణను గూడ ఎదిర్చిరి. తీర్మానము ఆచరణయోగ్యము కాదనియు, దీని నమలులో పెట్టుటకు తగిన సమయము రాలేదనియు, వీరు వాదించిరి. ఇట్టి స్వల్పసౌకర్యముల నొసగుటకు గూడ తరుణము రాలేదని చెప్పెడి అధికారులు, హిందూదేశము స్వపరిపాలన బడయుటకు తరుణ మాసన్నమయినదని యంగీకరింతురా? కొంతకాలము క్రిందట జరుగుచున్న పోటీపరీక్షలనే జయకరుగారు మరల జరుపగోరిరి. 1915 సంవత్సరమునకు సాధ్యము ఆచరణసాధ్య మయిన ఏర్పాటులు 1930 సంవత్సరమున ఏల అసంభవమగుచున్నవో యూహించుట కష్టసాధ్యము. యూరపియను సభ్యులు గూడ అంగీకరించిన తీర్మానము ప్రభుత్వమువారికి దుస్సాధ్యముగ నుండుట విచిత్రము. జయకరుగారి తీర్మానము భారతశాసనసభచే నంగీకరింపబడినను, ప్రభుత్వమువారు దీనిని అమలులోనికి దేరని స్పష్టమగుచున్నది.

డెయిలీ ఎక్స్‌ప్రెసు—సైమను సంఘము

సైమను కమిటీ రిపోర్టు సూచనలు గూర్చి డెయిలీ ఎక్స్‌ప్రెస్సు ప్రచురించిన సంగతులు కట్టుకథ యయినను, అవి యింతకన్నను విశాలముగ నుండునా యను సందియము గలదు. ప్రస్తుతసందర్భముల గుర్తించిన ఆశకవకాశము గనుపింపదు. ఈ పత్రికకు వర్తమానమును దెలిపిన కరాంచీకారుగారు, రిపోర్టును జూచియుండక పోవచ్చును గాని, ఇతరులు తెలిపినవదంతుల నాధారపరచికొని, కథ నల్లి యుండరు. వీరి కథకు గూడ కొంత యాధారముండు నని తోచును. సైమను కమిషనువారు అధినివేశ స్వాతంత్ర్యమును వెంటనే హిందూదేశమున ప్రవేశపెట్టవలయు నని కోరియుండరు. దీనిని చేరుటకు చాలదూరము ప్రయాణము చేయ వలసివచ్చునని, రస్సెలు ప్రభువుగారును, రాజప్రతినిధిగారును గూడ తేటపరచియుండిరి. ఇట్టి యభిప్రాయముచే సైమను కమిషనువారు తెలిపిన నాశ్చర్యముండదు. కమిషనులోని అల్పసంఖ్యాకులగు కన్సర్వేటివు సభ్యులు, ఇప్పుడున్న సంస్కరణములను గూడ నూడ బెరుకవలయునని, కోరియున్నను ఆశ్చర్యముండదు. డెయిలీ మెయిలు, మార్నింగు పోస్టు పత్రికలిట్టివాదమునే కావించుచున్నవి. సైమనుగారింత ఉలికిపడి, కామన్సుసభలో అట్లాన్ని జనరలుగారిని డెయిలీ ఎక్స్‌ప్రెస్సు పత్రికపై చర్య తీసికొనవలయు నని కోరుట కవసరము గనుపింపదు. హిందూదేశమునందు, ఎక్స్‌ప్రెస్సు పత్రిక ప్రకటన వలన, ఎట్టి కలవరము గలిగియుండలేదు. సైమను కమిషను రిపోర్టు ఏతీరుననుండునని, భారతీయు లాతురము జూపుటలేదు. ప్రజలకోర్కెల నిది తీర్చదని, నమ్మువా రదరుగ నున్నారు. సైమనుగారిందుచే, తత్తరపాటు చెందక, సుఖముగ కాలము గడుపవచ్చును.

రౌండుటేబిలు సమావేశము జాతీయపక్షము

ఇంతవరకు రౌండు టేబిలు సమావేశమునకు పోవలెనని వాదించిన జాతీయపక్ష నాయకు లిప్పుడు కొనసాగుటకు రాజప్రతినిధిగారి ప్రసంగమే కారణమయ్యెను. వీరికి గూడ భ్రమ తొలగి సత్యము తేటపడెను. జాతీయపక్షముఖ్యులగు అనీగారు, సప్రూగారి ఆహ్వానమునకు జవాబిచ్చుచు, తాము సర్వప్రతినిధిసమావేశమునందు పాల్గొనజాలమనియు, ఢిల్లీనాయకుల ప్రకటనము నందలి షరతులు చెల్లనియెడల సప్రూగారు రౌండు టేబిలు సమావేశమునకు వెడలకూడదనియు, కోరియుండిరి. ఢిల్లీ ప్రకటనము వెలువడిన వెంటనే సప్రూగారందలి షరతులను చులకన జేసిరి. వీని విషయమై పట్టుదల చూప నవకాశము లేదనిరి. అట్టివారిగాను ఢిల్లీప్రకటనమును జవదాటరని తెలచుటకన్న వ్యర్థపు తలంపు చేయుదురా? డాక్టరు మూంజీగారు గూడ రాజప్రతినిధిగారి ప్రసంగము, నిజస్థితిని తేటపరచెనని చాటిరి. రౌండుటేబిలు సమావేశముద్వారా అధినివేశ స్వాతంత్ర్యము లభించునను ఆశ యడుగంటెనని తెలిపిరి. ఇట్టి స్థితిలో వీరు త్రిశంకు స్వర్గస్థానమున నుండక కాంగ్రెసుతో చేతులుగలిపి, పాటుబడుట యవసరము గాదా? బ్రిటీషు కన్సర్వేటివు పత్రిక లిదివరకు రాజప్రతినిధిగారి ప్రకటనముపట్ల అసంతృప్తి జూపియుండెను కాని, వారిటీవల గావించిన ప్రసంగముపట్ల తృప్తి గనుపరచుచున్నవి. ఇట్టి సందిగ్ధసమయమున దేశస్వాతంత్ర్యము గోరువారందరును భిన్నమార్గముల ద్రొక్కక, ఏకముఖముననే నడిచి, గమ్యస్థానము జేరుట శ్రేయస్కరమగును.

కాంగ్రెసు వాలంటీరులు

కాంగ్రెసువాలంటీరులనిన, బ్రిటీషు పత్రికలకును, బ్రిటీషు ప్రముఖులకు కొందరకును, కంటక మేర్పడెను. లాహోరు కాంగ్రెసుసభలో, వాలంటీరులే శాంతిరక్షణాబాధ్యతను వహించి, పోలీసువారి సహాయము లేకుండ దానిని జయప్రదముగ నిర్వహించిరి. భారతీయులు స్వపరిపాలనార్హులనియు, లా అర్డరులను కాపాడగల సమర్థులనియు, వీరు తేటపరచిరి. వీరిసమర్థతవలన, పోలీసు ప్రాధాన్యము మరుగుపడెనని, నగుచువారు గలరు. ఇట్టివారు కాంగ్రెసు వాలంటీరుల నణచివైచి, వారిని చెదరగొట్టవలయునని కోరుట వింతగాదు. పార్లమెంటుసభలో బ్రాకెనుగా రివిషయమై యడిగిన ప్రశ్నకు జవాబిచ్చుచు, ప్రభుత్వవైఖరి రాజప్రతినిధిగారు గత శనివారమునా డిచ్చిన ప్రసంగమునందు గనుపించు ననియు, ఇంతకన్నను తా మెక్కువగ నేమియు చెప్పజాలమనియు, ఇండియామంత్రి యగు వెడ్జివుడ్డు బెన్నుగారు నుడివిరి. శాసనోల్లంఘనము అక్రమమని, రాజప్రతినిధిగారు చెప్పియుండుటచే, దీని నవలంబించునపుడు కాంగ్రెసు వాలంటీరులను అణచివేయవచ్చును. అంతవరకు బ్రాకెను ప్రభృతులకు ఓపిక యుండునో లేదో, లేక యీలోపుగనే వాలంటీరు సంఘము నణచివైచుటకు వీరు పురికొల్పెదరేమో, చూడవలయును. సుశిక్షితులగు కాంగ్రెసు వాలంటీరులు శాంతిరక్షణ కధికముగ తోడ్పడ గల్గుదురు. వీరిని అణచివైచుటవలన, ప్రభుత్వమునకు లాభము లేకపోగ నష్ట మధికముగ గలుగవచ్చును.

సి. ఐ. డి. శాఖా వ్యయము

నిన్నటిదినము మదరాసు శాసనసభలో నడుగబడిన ప్రశ్నకు జవాబిచ్చుచు హోం మెంబరు గారు పది సంవత్సరములలో సి. ఐ. డి. శాఖకై వినియోగింపబడిన సొమ్మును వివరించిరి. 1919-20 సంవత్సరమున సి. ఐ. డి. శాఖా వ్యయము 207416 రూపాయలు గాగ, 1928-29 సంవత్సరమున ఇది 241962 రూపాయలయ్యెను. అసహాయోద్యమదినములలో నిది విపరీతముగ పెరిగెను. ఇప్పటి నిది కొలదిగ తగ్గినను మరల పెరుగునని తలంపవచ్చును. 1921-22 సంవత్సరమున ఈవ్యయము 270706 రూపాయలయ్యెను. మిగిలిన సంవత్సరములలో వ్యయము కొలదిగ తగ్గుదల జూపినను, 1919-20 సంవత్సరపు వ్యయముకంటె తగ్గియుండలేదు. ఈ శాఖవారు కనిపెట్టిన కేసుల సంఖ్య గూర్చిగాని, విచారణ కంపబడిన కేసుల సంఖ్య గూర్చిగాని, తమకు సమాచారము తెలియదని, హోంమెంబరు గారు చెప్పిరి. సి. ఐ. డి. శాఖవారు నిర్వహించుచున్న కార్యముల గూర్చి కనుగొనుటకు, ప్రజల కిట్టి అవకాశము గలుగుట లేదు.

ఆంధ్రదేశము బౌద్ధమతము

ఆంధ్రదేశమున ప్రాచీనకాలమున బౌద్ధమతము విశేషవ్యాప్తి గాంచెననుటకు నిదర్శనము లనేకములు గనుపించెను. ధరణికోట విశ్వవిద్యాలయమునకు నిలయమగు అమరావతియందు దొరకిన బౌద్ధవిగ్రహములు పెక్కు మ్యూజియముల నలంకరించుచున్నవి. అశోకుని శాసన మొకటి యిటీవల ఆంధ్రదేశమున గనుపించెను. గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలో నాగార్జునకొండలో గనుపించిన బౌద్ధస్తూపమునకు చారిత్రికపు విలువ చాల గలదని లాంగుహర్స్టుగారు ప్రమరించుచున్నారు. ఆంధ్రదేశమునందు రెండవ మూడవ శతాబ్దములలో నేలిన [illegible] కాలములో నీస్తూపము స్థాపింపబడెనట. ఈ విషయమును భారతీయ చారిత్ర పరిశోధకులు పరిశీలించి సత్యమును కనుగొని హిందూదేశ చరిత్రాన్వేషణకు తోడ్పడుట యవసరము.

డిరివెరాగారి రాజీనామా

స్పెయిను దేశమునందు ప్రజాస్వాతంత్ర్యము నంతరింపజేసి, పూర్ణనిరంకుశాధికారమును చలాయించుచున్న, స్పెయిను ప్రధాన మంత్రియగు డిరివెరాగారు రాజీనామా నిచ్చిరని నేటివార్తలు తెలుపుచున్నవి. జనరల్ బరెంగ్వరుగారు మంత్రి

వర్గము నేర్పరచుచున్నారని, తెలియుచున్నది. వీరయినను, సైనికపరిపాలనమునే సాగించెదరని తోచును. నూతనపుఖాంపెమునందు ప్రజాపరిపాలనము సంతరింపజేయుటలో ఇటలీలో ముసోలినీ గారును, స్పెయినులో డి రివెరాగారును పేరెన్నిక గాంచిరి. డి రివెరాగారికి కడవరకు సైన్యపు అండ యుండెను. ఈనాడు అదికూడ తొలగిపోయినది. నిరంకుశపరిపాలనము చిరకాలము నిలువజాలదనుటకిదియే తార్కాణము.

రాజకీయనిర్బంధితులవిడుదల జరుగదు

రాజకీయ నిర్బంధితుల విడుదల గావింపబడు లేదని భారత సభలో హోం మెంబరుగారు నేటిదినము నుడివిరి. ఢిల్లీ నాటక ప్రకటనలోని రాజకీయ నిర్బంధితుల విడుదల సంగతి కూడ నిరాకరింపబడినది. ఇటువంటిస్థితిలో మితవాదులయినను రౌండుటేబిలు సమావేశమునకు వెడలుట ఎంతయవమానకరమో దెలుప నక్కరలేదు.

గౌతమబుద్ధుని యస్థికలు గుంటూరుజిల్లాలో దొరకినవి

బౌద్ధసన్యాసులవిహారములు, స్తూపములు
పల్నాడు తాలూకాలో భూగర్భమున కన్పించినవి
18 శతాబ్దములనాటి నిర్మాణములు

పురాతనవస్తు పరిశోధనశాఖాధికారు లైన లాంగ్‌హర్స్టుగారు ఇంకను భూగర్భశోధన చేయుచున్నారు

ఢిల్లీ, జనవరి 28 — ఢిల్లీనుండి యీక్రింది వార్త వచ్చినది — గుంటూరుజిల్లాలోని పల్నాడు తాలూకాయందలి నాగార్జున కొండవద్ద (కృష్ణానదియొక్క దక్షిణతీరమున) భూమిని త్రవ్వగా ప్రాచీన 3 స్తూపములయొక్క శిథిలభాగములు కన్పించినవి. బౌద్ధయుగములోని ఇక్ష్వాకు వంశములోని (బహుశః ఇక్ష్వాకుశిష్ట కృతము) రాజకుమార్తెయగు చాంతిశ్రీ (బహుశః శాంతిశ్రీ) అను నామె కాలమున యీ స్తూపము ప్రతిష్ఠింపబడియున్నట్లు తెలియుచున్నది. పైజెప్పిన ఇక్ష్వాకువంశపురాజులు ఆంధ్రదేశమును క్రీ॥ శ॥ 3 వ శతాబ్దమునందును మూడవ శతాబ్దమునందును పరిపాలించియుండిరి. ఇటువంటి స్తూపములు ఇంతకుప్రాచీనమైనవి మరి ఏ రాజ్యమునందు కన్పించుచున్నవి.

ఇండియా గవర్నమెంటువారి పురాతన వస్తుపరిశోధన శాఖోద్యోగియైన లాంగ్‌హర్స్టుగారు ఈ భూగర్భపరిశోధన జరుపుచున్నారు.

నాగార్జున కొండవద్ద ఉత్తరదిశనున్న బౌద్ధసన్యాస విహారములోని ఉత్తరదిశనున్న మందిరములో త్రవ్వుచుండగా, ఒక చిట్టి మట్టి దొంతి కనబడెను. ఇది గట్టి ఎర్రమట్టితో నింపబడియుండెను. ఈ మట్టిలో వెల్లని వన్నెకలిగిన బూడిద కొన్ని కలవు. ఈ బూడిద పాత్ర పైభాగమున నుండెను. మన్ను తొలగించి చూడగా ఒక చిన్న గుండ్రని పెట్టె యుండెను. దీని ఎత్తు మూడుంగుళములు. ఇది మంచి భటానీగింజ పరిమాణముగల రెండు ముక్కలుకొలది యుండెను. ఈ ఎముక ముక్కలతో కొన్ని బంగారుపూవు లుంచబడెను. కొన్ని ముత్యములుకూడ కలవు. స్ఫటికపు పూసలు మాత్రము ముట్టెములు [illegible] నుంచబడియుండెను. ఈ పెట్టె ఎనిమిది చిన్న స్తూపముయొక్క ఆకారమున నుండెను. రెండున్నర అంగుళముల పొడవుండెను. ఇందున్న ఎముకముక్కలు బుద్ధునివనియే యూహింపబడుచున్నవి. బౌద్ధమతస్థులకు ఇది పరమపూజ్యమైయున్నది. బుద్ధుని స్థలము ఇచ్చటనే యుండినట్లు తెలియుచున్నది. బుద్ధుని యస్థికలని పెక్కుమంది [illegible] నమ్ముచున్నారు.

ఈ పట్టు కొండవద్ద సన్యాసుల విహారములు కొన్నియును ఆశ్రయదేవళములును ఎనిగొన్ని చిన్న స్తూపములు బయల్పడినవి. ఇంకను పరిశోధన జరుగుచున్నది (అ. ప్రె)

రాజకీయ నిర్బంధితుల విడుదల

భారతశాసనసభలో ప్రభుత్వప్రకటన

శాసనోల్లంఘన, స్వాతంత్ర్యోద్యమములు ప్రజ్వరిల్లుచుండగా రాజకీయ నిర్బంధితుల నెల్ల విడుదల చేయుటా? — శ్రీ రావు ప్రశ్న

క్రొత్త ఢిల్లీ, జనవరి 27 — పోయిన దినమునుండి [illegible] భారతశాసనసభ గారు సమావేశమైరి. ఈ సిట్టింగు మిక్కిలి ప్రాముఖ్యమయినది.

ప్రశ్నలు కడు ముఖ్యమైనవి వేయబడినవి

రాజకీయ నిర్బంధితుల విడుదలగూర్చి ప్రశ్న

రాజకీయ నిర్బంధితులనందరను విడిచిపెట్టుటను గూర్చి ఠాకూరుదాస్ భార్గవాగారు ప్రశ్నించిరి. హోం మెంబరగు సర్ జేమ్సు క్రేరుగారు ప్రశ్నకు జవాబొసంగుచు నిట్టులబలికిరి. రాజకీయములకు సంబంధించిన యుద్దేశ్యములతో శాసనములకు వ్యతిరిక్తముగా నేరములను గావించిన నిర్బంధితులను ప్రభుత్వమువారు విడిచిపెట్టవలయునని కొందరు యోచించుచున్న సంగతిని ప్రభుత్వమువారు కనిపెట్టియున్నారు. కాని, మనదురదృష్టమువలన ప్రస్తుతము వ్యాపించియున్న వాతావరణములో, నీయాశయమును ప్రభుత్వమువారు నెరవేర్పజాలరని వారెట్లు తలంచుచున్నారో బోధపడుటలేదు. సంపూర్ణ స్వాతంత్ర్యము నొకవైపు ప్రకటించి సాగింపబడుచున్నది. వేరొకవైపు శాసనోల్లంఘనము గావించెదమని బెదరించుచున్నారు. యువకులకు దౌర్జన్యమార్గములను, విప్లవ లక్ష్యమును బోధించు తీవ్రోపన్యాసములు జరుగుచున్నవి.

ప్రభుత్వవిధానము మార్పును గాంచజాలదు

విప్లవకారకములగు నిట్టి రాజకీయ ప్రకటనలను ప్రభుత్వమువారు లెక్కపెట్టవలసినదే కాని, పైన మావిధానములను యుపాయములను ఉద్యమమును సరిపెట్టుటయే ప్రభుత్వమువా రవలంబించిన విధానము. ఈ విధానమును వారు విడనాడజాలరు. భారతప్రభుత్వమువారికి తెలియవచ్చినంతవరకు రాజప్రతినిధిగారి 31-వ అక్టోబరు ప్రకటన యనంతరము హిందూదేశమునందంతటను కేవలము రెండే రాజద్రోహపు (కుట్ర) కేసులు గొనిరాబడినవి.

నిర్బంధవిధానమునకు గిరాకినందని కోరియుండలేదు.

ఇట్టి యభియోగములను గొనిరాజాలదని రాష్ట్రప్రభుత్వములవారికి భారత ప్రభుత్వమువారు మానించి యుండలేదు.

లాహోరులో స్త్రీ చికిత్సాలయము

మాల్కం హెయిలీ సతి శంఖుస్థాపన గావించుకొనుట

లాహోరు, జనవరి 27 — సంయుక్తరాష్ట్రపు గవర్నరుగారి భార్యయగు హెయిలీ సతి ఉత్తరహిందూస్థానములో మిక్కిలి పెద్దదను స్త్రీ చికిత్సాలయమునకు శంఖుస్థాపనము గావించెను. స్థానిక స్వపరిపాలన మంత్రియగు మలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు హెయిలీ సతి కాహ్వానించుచు యీ ఆసుపత్రికి మొదటచేయు ఖర్చు 31,60,000 రూపాయలనియు సంవత్సరమునకు 2,30,000 రూప్యములు ఖర్చగుననియు చెప్పెను. ఆసుపత్రిలో 148 మంచము లుండును. ఆసుపత్రికి వచ్చువారికి యునానీ ఆయుర్వేద మందు లిచ్చుశాఖ కూడ నుండును. పాఠశాలకు సంబంధించిన వసతిగృహములో 60 మంది విద్యార్థు లుందురు.

దేశీయుల ఆరోగ్యము యెడ విద్యయెడల శ్రద్ధవహించు పురుషులకన్న శ్రద్ధను హెయిలీ సతి ప్రకటించెను. హెయిలీ సతి నభినందించుచు పంజాబు గవర్నరుగారు ఆమె స్త్రీలయెడ జూపుచున్న శ్రద్ధను ప్రశంసించిరి. అ. ప్రెస్.

గురుద్వారా ఎన్నికలు

ఎన్నికలలో విభేదములను తొలగజేయుచున్నవి

అమృతసరసు, జనవరి 28 — రాబోవు గురుద్వారా ఎన్నికలు అకాలీ పార్టీకిని సిక్కులలో మితవాదులకును కక్షలు కలిగించుచున్నవి. ఈ విషయమునను పరిష్కారమునకుగాను ప్రయత్నింపసాయము కోరబడినది (అ. ప్రె)

కుంభమేళా వృత్తాంతము

బైరాగి అల్లరినిగురించి అధికారుల ప్రకటన

అలహాబాదు, జన 28 — కుంభమేళలో జరిగిన దెబ్బలాటను గురించి అలహాబాదు నగరములో విపరీత వార్తలు వ్యాపించియున్నవి.

కమిషనరుగారి ప్రకటన

అలహాబాదు కమిషనరుగారు క్రింది ప్రకటనను గావించియున్నారు — బైరాగీ అల్లరిని గురించి వివరము లింతవరకు తెలియలేదుగాని, జనవరి నెల 27 వ తారీఖు మధ్యాహ్నమున నిర్వాణసమితికి చెందిన కొందరికిని, బైరాగీల కొందరికిని, అలహాబాదునందలి అలోపీబాగులో కలహము కలిగెనని తెలియుచున్నది. అచ్చట సాధువులకు మహాంతుచే యాహారము పంచిపెట్టబడుచున్నపు డీకలహము జరిగినది. దీనికి ఫలితముగా, బైరాగీలు స్పెషల్సును కొట్టబోయిరి. కుంభమేళాస్థలమునందుగల వారిబసలవరకు వారిని తరిమికొనుచు వెళ్లిరి. పిమ్మట బైరాగీ సమూహ మొకటి వారి గుడారములపైననే దండెత్తివెళ్లి పోలీసులు యడ్డురాగా, పోలీసు స్టేషనులోనికి వీరు బలవంతముగా ప్రవేశింప యత్నించిరి. స్టేషను కార్యాలయముయొక్క, ధైర్యమువలన సమయోచిత జ్ఞానమువలనను బైరాగీలు వెళ్ళిపోవుటకు అంగీకరించెను. కార్యాలయపు పేరు చౌద్రీ రిసాల్ సింగు.

ఒకప్పుడు భయముకలిగినది

ఒకతూణమున స్థితిగతులు భయంకరముగా నుండెను కాని, తుములయుద్ధము కొంతసేపు జరిగియుండినను, యిరుపక్షములవారికిని విశేషము దెబ్బలు తగిలియుండలేదు. ఇంతవరకు తెలియవచ్చినంతవరకు ఏడుగురు బైరాగీలకు చిన్నగాయములు తగిలినవి. ఒక కనిష్టేబిలుకు కంటిదగ్గర దెబ్బతగిలినది. మరి 20 గురు కనిష్టేబిలులకు మిక్కిలి చిన్నదెబ్బలు తగిలినవి. స్పెషల్సుకు కూడా పదిమందికి దెబ్బలు తగిలినవి. వారిలో నొకనికి యపాయకరముగు పోటు తగిలినది. సాయుధులగు రక్షకభటులును అశ్వారూఢులగు పోలీసులును యుక్తకాలములోనే యల్లరిజరుగుచున్న స్థలమును జేరుకొనిరి. ఆటుపిమ్మట అల్లరి యేమియు జరిగియుండలేదు (అ. ప్రె)

కలకత్తా వైద్యకళాశాలాధ్యక్షపదవి

భారతీయునకు నేటికి లభించుట

వేరొకస్థలమునను 'మామూలు' యతిక్రమింపబడుట

కలకత్తా, జనవరి 28 — వైద్యశాఖలోని యున్నతపదవులకు హైందవులనే నియమించు యాచారమును స్థానిక స్వపరిపాలనా మంత్రులగు కుమార శివశేఖరేశ్వర రాయ్‌గారు త్రోసిపుచ్చియున్నారు. దీని కనుగుణ్యముగా కలకత్తా వైద్యకళాశాల ప్రధానాధ్యాపక పదవికి, హౌరా సివిలు సర్జనగు లెఫ్టినెంటు కల్నల్ ద్వారక ప్రసాద్ గోయెల్‌గారిని వారు నియమించియున్నారని తెలియుచున్నది. ఈ పదవిని హైందవు డెవడును యిదివరకు పొందియుండలేదు.

వేరొక శుభవార్త

క్యాంబెల్ మెడికల్ స్కూలు ప్రధానాధ్యాపకులుగా బెంగాలు వైద్యశాఖకు చెందిన డాక్టరు కె. కె. చాటర్జీ గారు నియమింపబడిరనియు తెలియుచున్నది. ఈపదవి యిదివరకు ఐ. ఎమ్. ఎస్. కు చెందినవారికే లభించుచుండెడిది.

(అ. ప్రె.)

బెంగాల్ రాష్ట్రములో పోలీసు సోదాలు

కలకత్తాలో బాంబులు దొరకిన సందర్భమున

కలకత్తా, జనవరి 28 — కలకత్తాలో విస్ఫోటక పదార్థములు దొరకిన సందర్భమున రాష్ట్రమునందంతటియందును తీవ్రముగు పోలీసుసోదాలు జరుగుచున్నవి. నిన్న పోలీసులు ఖాదీభట్టమువద్దనున్న యువసంఘమువారి కార్యాలయమును సోదాచేసి, పత్రికలను, కొన్ని పుస్తకములను పట్టుకొనిపోయిరి. ఒక కర్మశాల [illegible] సోదాచేయబడెను. 'చినాలో యువజనోద్యమము' అను గ్రంథమును, 'స్వాతంత్ర్యము' అను [illegible] పుస్తకములను వారికి దొరకెను.

హౌరాలో ఒక [illegible] గుప్తాగారి దుకాణమును పోలీసులు సోదాచేసినను ఏమియు దొరకలేదనియు తెలియుచున్నది.

(ఫ్రీ ప్రెస్)

అస్పృశ్యత హిందూమతములో భాగముకాదు

హిందూసంఘముయొక్క దౌర్బల్యముచే ఆచారముగా నేర్పడినది

బాబు పురుషోత్తమదాసు టాండన్‌గారి యుపన్యాసము

అలహాబాదు, జనవరి 27 — ప్రయాగలో కుంభమేళ సమయమున జరిగిన అస్పృశ్యతా నివారణసభకు అధ్యక్షత వహించిన బాబు పురుషోత్తమదాసుగారు ఈ క్రిందివిధముగా నస్పృశ్యతను గురించి, ఈ ఎడ్ల ఢిల్లీలోని అఖిలభారత పతితోద్ధార సంఘముగారి యాజమాన్యమున జరిగిన * చెప్పిరి —

తరతరములనుండి హిందూసంఘము, హిందూమతశాస్త్ర సిద్ధాంతములకు సంబంధములేక వర్తించుచున్నది ఒక్క ఉదాహరణము చెప్పెదను. నేను రామేశ్వరము మధురలోని దేవాలయములను దర్శించితిని అప్పట హిందువులు తమ చెప్పులను వెలుపల పెట్టి లోనికిపోవలెను ఐరోపియనులు బూట్సుతో ద్ధుకొని పోవచ్చును దేవాలయమునకు కొలదిమార్గములో మహమ్మదీయుల దుకాణములున్నవి కాని అస్పృశ్యులు చాల దూరముననుండవలెను. అస్పృశ్యత హిందూమతములో భాగము కాదు హిందూ సంఘములోని బలహీనతలవలన నీయాచారము వచ్చినది హిందూ సంఘములో నున్న దళాలుగల వారు కల్పించిన కృత్రిమ విభేదములను రూపుమాపవలెను. దేశహితాభిలాషులను యువకులు హిందూసంఘమునం దేర్పడిన పాపములను నిర్మూలము గావించి అస్పృశ్యతా సమస్యను పరిష్కరింపవలెనని కోరుచున్నాను"

తీర్మానములు

అంటరాని అస్పృశ్యులకు కష్టముగలిగించుచున్న ఆచారములను తొలగింపవలసినదని తీర్మానములు చేయబడెను దొంగ వృత్తి చేసి జీవించు వారిని పంపరించుటకు హిందూసంఘములే నియమింపబడవలెనుగాని క్రైస్తవసంఘములు నియమింపబడరాదని ఒకతీర్మానమును నిర్వచించెను క్రైస్తవసంఘములను నియమించినందులకు ప్రభుత్వమువారు తీర్మానములో ఖండింపబడిరి. ఈతీర్మానముపై తీవ్రచర్చ జరిగెను హిందూసంఘములు కూడ నాకార్యమునకై నియమింపబడరాదనియు, అస్పృశ్యులచే నిర్వహింపబడుచున్న సంఘములే నియమింపబడవలెనని సవరణ ప్రతిపాదింపబడెను కాని సవరణ వీగిపోయెను. (ఫ్రీ ప్రెస్)

అమానుల్లాకును నాకును స్నేహభావ మంతరించియుండలేదు

నాదిర్‌ఖాన్ నూతనవైఖరి

క్షీణదశలోనున్న ఆఫ్ఘనిస్థానము వైద్యుడునాదిర్‌షా

పెషావరు, జనవరి 27 — "ఆఫ్ఘనిస్థానమును బచాయ్ సకావ్ పరిపాలించుచుండెను కొన్నాళ్లలో విఖ్యాతిగాంచిన ప్రాచ్యరాజ్యముగ పరిణమించునని ఆశించుట పొరపాటు దేశము అనేకదశలు పొందెను సహాయము ప్రొఫెసర్ల గ్రూపుచే పంపబడియుండిరి వారికి నాయుకుండైన నాయకత్వము నెర్పరచిరి ఆఫ్ఘనిస్థానము ప్రస్తుతము క్షీణించియున్నను నాదిర్‌షా తగిన వైద్యుడుగాన యాతని పరిపాలనక్రింద నా దేశము తిరుగా వర్ధిల్లునని నాయకులుతలచినారని వ్రాసిరి

వదంతుల ఖండనమునకు నాదిర్‌షా జవాబు

నాదిర్‌షాగారి వర్తక ప్రతినిధి ఫ్రెంచి పత్రికా ప్రతినిధితో పలుకుచు యీవార్త, అమానుల్లాకును నాకును ముఖ్యముగా స్నేహభావమున్నదని, తాముగాపించిన స్థానమునకు త్యాగము చేసి ఆప్తుడు సింహాసనము నధిష్ఠించెనని తన్మూలమున కొట్టివచ్చినట్లు దీనికి దెలిసిరి మరియు నిట్లుబలికిరి — "అమానుల్లా కట్టుబాటు వాగ్దానము నే నెన్నడును యువరించియుండలేదు వారికిని, నాకును నడుమ స్నేహభావము మంతరించియుండలేదని ప్రపంచమంతటికిని తెలిసినదే యున్నది"

అంత్యజుల హక్కులు

తిరువాంకూరు సంస్థానము వంటి కట్టడములు, రోడ్లు సత్రములు మొదలగు వన్నియు వారికి నిషిద్ధములే యెల్లరికిని యుపయోగార్థములై యుండవలెనని తిరువాంకూరు శాసనసభవారు, తీవ్రమైన చర్చ జరిగిన పిమ్మట, తీర్మానించియున్నారు

హైందవ పరక సంఘము వార్షికసమావేశము

పాతఅభ్యుదయమునకు [illegible],

నూతనాధ్యక్షుల [illegible] యుపన్యాసములు

[illegible]

[illegible]

నూలువ[illegible]శము

[illegible]

స్వదేశీప్రచారమును గావింపుము

[illegible]

నూతనాధ్యక్షుని యుపన్యాసము

[illegible]

[illegible]

[illegible]

నూతన మహా[illegible]యసభను స్థాపింపవలయును

[illegible]

శ్రీ ప్రకాశం పంతులుగారి సమాధానమునకు ప్రత్యుత్తరము

27 వ తేది ఆంధ్రపత్రికయందు [illegible] 25 వ తేది [illegible] 28-1-30 [illegible] ఆంధ్రపత్రికలో సమాధానము వ్రాసి [illegible] శ్రీ పంతులుగారి సమాధానము [illegible]

[illegible]

[illegible] వారి [illegible] నిరాధారమని చెప్పకతప్పదు. [illegible] ఆంధ్రులెల్లరకు [illegible] కలుగకపోదు.

సీ. శా. శ్రే.

కాంగ్రెస్ శాంతి సైనికులకు జరిమానాలు

మూడునెలలోగా జరిమానా చెల్లించనిచో ఖైదువారంట్లు

జారీ చేయబడును

[illegible] జరిమానా [illegible] ఖైదువారంట్లు జారీ చేయ బడును

[illegible]

చెన్నపురి శాసనసభ

లోకల్ బోర్డుల సవరణబిల్లు

సభ ప్రారంభించుటకు తగినందరు సభ్యులు లేకపోవుట

విశ్రాంతి ఫలాహారానంతరము చెన్నపురి శాసన సభవారు సమావేశమైనపుడు మదరాసు లోకలుబోర్డు చట్టపు సవరణ బిల్లుపై చర్చ జరిగెను. సభకు హాజరైన సభ్యుల సంఖ్య 60 మంది క్రంటె యేమియు అధికముగా లేకుండెను. 2.30 గంటలకు సభ ప్రారంభము కావలసియుండెను గాని, సభ జరుపుటకు అవసరమగు 30 మంది కనీససంఖ్యాకులైనను సభలో లేకుండుటచే కార్యదర్శి గంట మ్రోగించుచునే యుండెను. 5 నిముసములైన పిమ్మటనే సభ నిర్ణీత సంఖ్యాకులతో ప్రారంభమాయెను.

"ఆదిద్రావిడులకు ప్రత్యేక ప్రాతినిధ్యము"

"4 వ అధ్యాయములో వివరింపబడిన రీతిగా అన్ని స్థానిక సంఘములయొక్క సభ్యులందరును ఎన్నుకొనబడవలెను" అను 8 వ శెక్షనులో చివర "వారిలో కనీస మొకరైనను ఆదిద్రావిడులుగా నుండవలెనను" సవరణను చేర్చవలసినదిగా యం వి గంగాధర శివగారు ప్రతిపాదించిరి.

శ్రీ వి. ఐ మునిస్వామి పిళ్లెగారు సవరణను బలపరచిరి.

గౌ॥ ప్రధానమంత్రిగారు సవరణ నాక్షేపించుచు మ్యునిసిపాలిటీలందువలెనే ఏ సంఘమునకుగాని ప్రత్యేక ప్రాతినిధ్య మొసంగు నుద్దేశము లేదని పల్కిరి. పిదప సవరణ వోటునకు పెట్టబడి నిరాకరింప బడెను.

"స్థానముల ప్రత్యేకించుట"

"ఏ జిల్లా బోర్డునందు గాని స్థానిక ప్రభుత్వము తమ కుచితమని తోచినపుడు (ఏ) మహమ్మదీయులకు (బి) భారత క్రైస్తవులకు, (సి) ఆదిద్రావిడులకు, (డి) యూరోపియనులకు, (ఇ) ఆంగ్లో హైందవులకు లేక (యఫ్) స్త్రీలకును స్థానములను ప్రత్యేకింతురు" అను శెక్షనులో మొట్టమొదటనే "హిందువులకు" అనుపదమును చేర్చవలసినదిగా శ్రీ ఆర్ శ్రీనివాసన్ గారు సవరణ నుపపాదించిరి. సవరణ వోటుకు పెట్టబడి వీగిపోయెను.

'క్రైస్తవ మహమ్మదీయ సంఘములకును స్థాననిర్ణయము'

ఏ పంచాయతియందు గాని స్థానిక ప్రభుత్వమువారవసరమని తలంచిన పక్షమున ప్రకటనద్వారా అప్పుడప్పుడు ఆదిద్రావిడులకు స్థానములను ప్రత్యేకించి ఎన్నికస్థానములో నిర్ణయింతురు అను సబ్ శెక్షనుకు బదులు ప్రతి పంచాయితీలోను (ఏ) ఆది ద్రావిడులు (బి) మహమ్మదీయులు (సి) భారత క్రైస్తవులకు ప్రత్యేకస్థానముల నొసంగవలెనను సవరణను చేర్పవలసినదిగ శ్రీ ఆర్ముదస్వామి ఉడయారుగారు ప్రతిపాదించిరి.

శ్రీ రా సా ఆర్ శ్రీనివాసన్ గారు సవరణ నెదుర్చుచు క్రైస్తవులలో సవర్ణ క్రైస్తవులనియు తదితరులనియు విభేదము చేయరాదని పల్కిరి.

శ్రీ ఉప్పి సాహెబుగారు సవరణను బలపరచుచు సభయందిపుడు ప్రత్యేకసాంఘికాభిమాన మంకముగ నున్నదనియు జనసంఖ్యయందతిస్వల్పమగు యూరోపియనులకు, ఆంగ్లోహైందవులకును ప్రత్యేక సౌకర్యము లొసంగుటకు మంత్రిగారును, ప్రతిపక్షముగారును జస్టిసుపక్షమువారును సమ్మతించినపిదప మహమ్మదీయుల పక్షమున కామేల ఈ సౌకర్యముల వాంఛింపరాదో దెలియుటలేదనియు అందుచే నీ సవరణను బలపరచుచున్నామనియు పల్కిరి.


శ్రీ సి యస్ రత్నసభాపతి మొదలియారుగారు సవరణను బలపరచుచు మహమ్మదీయులకు, భారత క్రైస్తవులకును ప్రాతినిధ్య ముండవలెననిరి.

శ్రీ ఏ. రంగనాథమొదలియారుగారు సవరణ అనావశ్యకమని పల్కుచు, పట్టణములందు వలె పల్లెగ్రామములలో హిందూ మహమ్మదీయులకు గాని, క్రైస్తవులకు, తదితరులకు గాని ఎట్టితగాదాలుగాని లేవని పల్కిరి.

కె ఏ సల్దానా, కలీపుల్లా సాహెబుగార్లు సవరణను బలపరచిరి.

శ్రీ గంగాధరశివగారు సవరణను ఆక్షేపించుచు అన్ని సంఘములకంటెను నిమ్నజాతుల సంఘములు తమ సంఘసేవ్యవిధముల వెనుకబడి యున్నదనియు, మహమ్మదీయులు, భారత క్రైస్తవసంఘములట్టి దుస్థితిలో లేవనియు అందుచే సవరణ ఆమోదింపబడరాదనియు పల్కిరి.



గౌ॥ ప్రధానమంత్రిగారు మాట్లాడుచు భారత క్రైస్తవులు, మహమ్మదీయులును నిమ్నజాతులకంటెను సర్వవిధముల అభివృద్ధియందే యున్నారనియు, నిమ్నజాతులవారు ఉన్నత సంఘములవారిచే వెనుకకు నెట్టివేయబడిరనియు, పల్లెటూళ్లలో మహమ్మదీయులును, క్రైస్తవులు గూడ దేవాలయవీధులలో సైతము నడువ సాధ్యమైయుండ పంచమ సోదరులు మాత్రమే సర్వహక్కులు నిరాకరింపబడి యున్నారనియు, మహమ్మదీయులును, క్రైస్తవులును అధికముగా నున్న తావులందు సామాన్య నియోజకవర్గముల ద్వారానే ఎన్నుకొనబడగలరనియు పల్కిరి.

పిదప సవరణ వోటుకు పెట్టబడి 12 అనుకూలురు 40 ప్రతికూలురతో సవరణ ఓడింపబడెను.

ప్రత్యేక స్థానముల సంఖ్య

1, 2, 3 సబ్ శెక్షనుల క్రింద ఏ లోకల్ బోర్డునందు ప్రత్యేకింపబడిన స్థానములుగాని, 10 వ శెక్షను క్రింద లోకల్ బోర్డునకు నిర్ణయింపబడిన సభ్యుల సంఖ్యలో నాలవభాగమున కధికముగా నుండరాదు అను శెక్షనులోని నాల్గవభాగమనుటకు బదులు "మూడవభాగము" అనుపదమును చేర్పవలసినదిగ కె ఏ సల్దానాగారు ప్రతిపాదించుచు, సంఘములకు స్థానములను ప్రత్యేకించునెడల అన్ని పక్షములకును న్యాయము జరుగవలెననిరి.

రా సా ఆర్. శ్రీనివాసన్ గారు సవరణను బలపరచిరి.

శ్రీ ఉప్పిసాహెబుగారు సవరణను బలపరచుచు మహమ్మదీయులకు గూడ న్యాయము కలుగవలెననిన ప్రత్యేకస్థానముల సంఖ్యను వృద్ధిచేయవలెనని పల్కిరి.

గౌ॥ మంత్రిగారు సవరణ నాక్షేపించిరి. సవరణ వోటుకు పెట్టబడి వీగిపోయెను.

జిల్లాబోర్డు అధ్యక్షులు - శాసనసభ్యత్వము

"శాసనసభకు లేక అసెంబ్లీకి ఎన్నుకొనబడినగాని లేక నామినేటు చేయబడినగాని జిల్లాబోర్డు అధ్యక్షులు తమపదవిని వదలుకొనినవారయ్యెదరు" అను సవరణను 12-వ క్లాజునకు చేర్పవలసినదిగా శ్రీ ఆర్ నాగన్నగౌడగారు ఉపపాదనగావించుచు శాసనసభాసమావేశములందు పాల్గొనవలసియుండు వారు జిల్లాబోర్డు పనులనుగూడ నిర్వహించుకొనజాలక పోవుచున్నారనియు ఇందుమూలమున అనేక అసౌకర్యములు కలుగుచున్నవనియు, తమ శక్తినంతయు ఏదైన ఒకపనిపై కేంద్రీకరించిననేగాని జిల్లాబోర్డునం దెట్టి ప్రయోజనకరమైన పనిని గావింపలేదనియు పల్కిరి.

శ్రీ ఏ. వి. పార్థసారథి అయ్యంగారు సవరణను బలపరచుచు జిల్లాబోర్డు అధ్యక్షులు తమ తమ బోర్డులందెంతయో పనిచేయవలసి యున్నారనియు, శాసనసభా సభ్యత్వమువలన వారు చేయవలసిన పనులకు చాల భంగము కలుగునవియు, పల్కిరి.

సర్ ఏ పి పాత్రోగారు సవరణ నాక్షేపించుచు జిల్లాబోర్డు అధ్యక్షులు శాసనసభయందు సభ్యులుగా నుండి నచో వారి జిల్లాబోర్డు అనుభవమువలన శాసనసభ కెంతయో ప్రయోజనకారులుగ నుండగలరనియు, విదేశములందును యిట్టి పద్ధతి అమలునందు కలదనియు పల్కిరి.

శ్రీ కె ఏ సల్దానాగారు సవరణను బలపరచుచు సర్ పాత్రోగారి ప్రసంగము లెల్లపుడును అన్యోన్య విరుద్ధముగా నుండుననియు, జిల్లాబోర్డుల అనుభవముగలవారు శాసనసభలకు వెడలరాదని సవరణ సూచించుట లేదనియు జిల్లాబోర్డు అధ్యక్షులుగ నుండువారే శాసనసభలందు సభ్యులుగ నుండరాదని మాత్రమే సవరణ తెలుపుచున్నదనియు జిల్లాబోర్డు అధ్యక్షులు శాసనసభ్యులైనచో తమ యధికారమును దుర్వినియోగము చేయుట కాక సరిగా తమ విధులను నిర్వర్తింపకుండుటగాని జరుగు ననియు కావున సవరణ ఆమోదింపబడవలెనని పల్కిరి.

శ్రీ ఏ రంగనాథ మొదలియారుగారు సవరణపై మాట్లాడుచు నాగన్నగౌడుగారే శాసన సభా సభ్యులై యుండుటగాక, అనేక సంస్థలకు, సంఘములకు సంబంధించి వాని కార్యముల నెల్ల నిర్వర్తించుచు, శాసన సభయందు తమ విధులను తృప్తికరముగ నిర్వర్తించుచున్నారనియు అటులే జిల్లాబోర్డు అధ్యక్షుల యనుభవజ్ఞానములు గూడ శాసనసభవారు గోల్పోరాదని పల్కుచు నాగన్న గౌడుగారిని సవరణ నుపసంహరించుకొనవలసినదిగ గోరిరి.

అంతట సవరణ ఉపసంహరించుకొనబడెను.

మరికొన్ని సవరణలు చర్చింపబడిన పిదప సభ ముగింపబడెను.

భారతశాసనసభ

జయకరుగారి ఐ. ఎం. ఎస్. తీర్మానముపై చర్చ

సైనిక కార్యదర్శి ప్రతిఘటన

ప్రేక్షకప్రాంగణమును గురించి సభ్యుని ప్రశ్న

అధ్యక్షుని సమాధానము

నూఢిల్లీ, జన 28:— అధికారేతరులు ప్రతిపాదింపనున్న తీర్మానములు పెక్కులు కార్యక్రమపట్టికలో నున్నను కేవలము సభ్యులు కొలదిమందియే హాజరయిరి. ఆదాయవ్యయ చర్చకు వారును సాధించిన ధనమునకు తగినట్లుగా, భారత శాసనసభ ప్రేక్షకప్రాంగణములో బందోబస్తుపని చేయుటకై అధ్యక్షుడు పటేలుగారు పదుగురను నియమించుటకు యాజ్ఞను జారీ చేసియున్నారని శాసనసభాసభ్యులు చెప్పుకొనుచుండిరి.

ఆర్థర్ మూర్ గారి ప్రశ్న

ప్రేక్షకప్రాంగణమును కాలపరిమితిని నిర్ణయింపకమూసివేయుంచినందుల రక్షకునిపై యభిశంసనతీర్మానమును గొనితెచ్చుటకు ప్రయత్నించి, యపజయము గాంచియుండిన ఆర్థరు మూరుగారే వివిషయమునుగురించి నేడధ్యక్షులను ప్రశ్నించిరి. సభవారి యభిప్రాయమును దెలిసికొనకయే, ప్రేక్షకప్రాంగణమును కలకాలము మూసివేసి సభ్యుల కిబ్బందిని గలిగించుటకు అధ్యక్షులు సమకట్టియున్నారా యని వారు ప్రశ్నించిరి.

అధ్యక్షులు:— గౌరవనీయులగు సభ్యులు వాకు తగినంత యవకాశ మొసగవలయును.

హోక్ కమిటీ నివేదికలో గావింపబడిన సిఫారసుల విషయమై ప్రభుత్వమువారు వాస్తవమైనంతత్వరలో కార్యరూపమున కడుగిడుదురని సర్ ఫ్రాంకునాయిస్ గారొక యవసరప్రశ్నకు జవాబొసంగిరి.

జయకరుగారి తీర్మానము

పిమ్మట శ్రీ ఎం. ఆర్. జయకరు (ప్రతిపక్షోపనాయకులు) గారు యీ క్రిందితీర్మానమును ప్రతిపాదించిరి. కడచిన పదునాలుగువత్సరములలో జరిగియుండని ఇండియన్ మెడికల్ సర్వీసు వైద్యశాఖ యున్నతోద్యోగముల పోటీపరీక్షను తిరుగా ప్రారంభింపవలయునని సభయొక్కటులగు గవర్నరు జెనరలుగారికీసభవారు సిఫారసుగావించుచున్నారు. హిందూదేశములో తగినవిధమున ప్రతిసంవత్సరమున పరీక్షలు జరుపవలయుననియు, హిందూదేశములో చేలామణిగల వైద్యశాస్త్రపట్టాదులుగల వారికే నిపరీక్షలో వ్రాయుటకు వీయుపలయుననియు కూడసీసభవారు గవర్నరు జెనరలుగారికి సిఫారసుగావించుచున్నారు.

జయకరుగారి యుపన్యాసము

తీర్మానముపై నుపన్యసించుచు శ్రీ జయకరుగారిట్లనిరి:— 1915 సంవత్సరమువరకు నీపరీక్ష క్రమముగా జరుగుచు వచ్చెను. ఆ సంవత్సరమున యుద్ధము జరుగుచున్నందువలన సైనికోద్యోగములను త్వరితముగా నెన్నుకొనవలయునను కారణమున పైనోస్పడిన యీపోటీపరీక్ష నన్నట్లుండ నిలిపివేసిరి. యుద్ధము ముగిసి పది సంవత్సరములైనను కాని హిందూస్థానమున నీపరీక్ష తిరుగా ప్రారంభింపబడలేదు. నేడు వైద్యశాఖయందలి యున్నత ఐ. ఎం. ఎస్. ఉద్యోగములు ప్రభుత్వము వారి నియామకముల గావించుచుండిరి. అవస్థ దేశీయులకు సంతృప్తిని గలిగించియున్నది. హైందవయువకులు లండనునందలి పరీక్షలకు నెన్నికలవిధానమును వ్యాసపెట్టుకొనుచుండిరి. అటువంటి పరీక్షలకు వారింగ్లండునకు వెడలి, అచటనే తమ పేర్లను రిజిస్టరు చేయించుకొనినగాని ఐ. ఎం. ఎస్. పరీక్ష యిచ్చుటకు వీలులేదు. ఇంగ్లండునకు జ్ఞానాభివృద్ధికై వారు వెళ్లలేరు. సామాన్యస్థితిగతులగు హైందవ యభ్యర్థుల కిందువలన మిక్కిలి కష్టము సంభవించుచున్నది. వారెట్లాగునను ధనమును సేకరించి ఇంగ్లండునకు వెళ్లి ఐరోపియను యభ్యర్థులతో వారి స్వస్థలమున నే పోటీ నిలువవలసియున్నది. ఇన్ని యిబ్బందులున్నను హైందవ యభ్యర్థులు ప్రశంసనీయమగు జయమును గాంచుచుండిరి. (కొంతకాలమునకు క్రితము) 1914 సంవత్సరములో హిందూస్థానములో జరిగియుండిన పరీక్షలో 100-కి 66 స్థలములు హైందవులు పొందియుండిరి. ప్రస్తుత విధానముక్రింద 100-కి 16 స్థలములనే హైందవులు పొందగలుగుచున్నారు. అంతర్విశ్వవిద్యాలయముల సమావేశములోను అఖిలభారత వైద్యసమావేశములోను కూడా ప్రస్తుత తీర్మానమువంటి తీర్మానము గావించబడి యుండెను. ఇందుమూలకముగా హైందవ యభ్యర్థుల యిక్కట్టులు ప్రకటింపబడి యుండెను.

సంపూర్ణ స్వాతంత్ర్యమును కోరినమీదట నీతీర్మానమేల?

అధినివేశప్రతిపత్తినిగాక, పూర్ణస్వరాజ్యమునే హైందవులు కోరుచుండు నీసమయమున నీ తీర్మానమేల గొనిరావలెనని కొందరకు సందేహము కలుగవచ్చును. కాని కష్టము ననుభవించుచున్నాము; తీర్మానమును పంపియుంటిని కాని, ప్రతిపాదించు చున్నాను. 1915 నాటిస్థితిగతు లిప్పుడు లేవు. భారతయభ్యర్థుల సంఖ్య హెచ్చినది. వారిజ్ఞానమును యుక్తియుక్తినే గాంచియున్నది. సగటున, ఏడాదికి ఐ. ఎం. ఎస్. లో 20 ఖాళీలేర్పడును. కాని,ఏడాదికి 500 మొదలుకొని 600వరకు వైద్యశాస్త్రపరీక్షలలోను తేరుచున్నారు. హైందవయభ్యర్థుల శాస్త్రజ్ఞానమును, ప్రపంచము నందంతటను విఖ్యాతిని గాంచియున్న డాక్టరు మెక్రాగోగారును, డాక్టరు వాసన్ గారును వినుతించియున్నారు. ఐ. ఎం. ఎస్. పరీక్షకు హాజరగుటకు మునుపు ఇంగ్లాండునకు వెడలవలసి యుండుట భారత యభ్యర్థులకు మిక్కిలి యవమాన కారకము.

తమ యుపన్యాసమును ముగించుచు, తీర్మానము నంగీకరించి హైందవ యభ్యర్థుల యిక్కట్టుల బాపుడని ప్రభుత్వమువారిని జయకరుగారు ప్రార్థించిరి.

సైనిక కార్యదర్శి ప్రతిఘటన

జయకరుగారి తీర్మానమును ప్రతిపాదించిన పిదప సైనిక కార్యదర్శియగు మ్యాకువర్తు యంగ్ గారు ప్రభుత్వమువారి తరఫున మాట్లాడిరి. ప్రస్తుతస్థితిగతులంతగా సంతుష్టికరముగా నుండుటలేదని వారును వొప్పుకొనిరి. కాని స్థితిగతుల చక్కబరచుటకు ప్రభుత్వమువారు గట్టిగా పనిచేయుచుండిరి. పోటీ పరీక్షలను వెంటనే జరుపవలయునని తీర్మానము కోరుచున్నందున ప్రభుత్వమువారు దానికి యొప్పుకొనజాలరు. పోటీపరీక్షలను హిందూస్థానమునందు మాత్రమే జరుపవలయుననియా లేక యిప్పటివలె ఇంగ్లాండులోను కూడా యేకకాలమున జరుపవలయుననియా జయకరుగారు కోరునది?

సైనిక కార్యదర్శి ప్రశ్నకు జవాబొసంగుచు హిందూస్థానమునందు మాత్రమే యీ పరీక్షలు జరుగుట తమకిష్టమనియు నను ఇప్పటివలె ఇంగ్లండులోను కూడా పరీక్షలు జరుగుటకు తమాక్షేపణమని జయకరుగారు నుడివిరి.

ఐ. ఎమ్. ఎస్. చరిత్ర

మ్యాకువర్తు యంగ్ గారు తిరుగా నుపన్యసించుచు, ఐ. ఎం. ఎస్. ను గురించి కొన్ని వివరముల దెలిపిరి. 1910 సంవత్సరమునకు మునుపు ఐ. ఎం. ఎస్. శాఖలో ప్రవేశించిన 218 గురు యుద్యోగస్థులలో భారతీయులు పదునేడుగురు మాత్రమే గలరు. 1910—15 సంవత్సరములలో హైందవులసంఖ్య హెచ్చెను. చివరసంవత్సరమున 107 గురు ఐరోపియనులును, 39 గురు హైందవులును గలరు. యుద్ధకాలమునకు పూర్వము మొత్తము ఐరోపియనులు 273 గురును, హైందవులు 39 గురు నుండిరి. ప్రస్తుత మాచరణయందున్న విధానమవలంబింపబడకపూర్వము, ప్రతి 7 గురు ఐరోపియనులకును నొక్క భారతీయుడుండెను. యుద్ధము జరిగిన కాలపు సంవత్సరములలో 44 ఐరోపియనులకును, 18 గురు హైందవులకును ఐ. ఎం. ఎస్. ఉద్యోగము లొసంగబడెను. యుద్ధము ముగియగానే హైందవుల సంఖ్య మిక్కిలి హెచ్చినను, 1920-24 సంవత్సరములలో నొక్క భారతీయుడైనను నీశాఖలో నుద్యోగము పొందియుండలేదని సైనిక కార్యదర్శి యొప్పుకొనెను. కాని, 1920-24 సంవత్సరములలో 88 గురు ఐరోపియనులును, 83 గురు హైందవులు నీశాఖలో పనిచేయుచుండిరి. అందరిపదవులను ఖాయమైనవే. అసమయమున సకల పరిస్థితులసాధారణమైనవనియు, నూతన నియామక పద్ధతియు నసాధారణమైనదనియు నెల్లరు యొప్పుకొనియుండిన సంగతియే. 1925 సంవత్సరములో, 11 గురు ఐరోపియనులకును, పదుగురు హైందవులకును యుద్యోగములు లభించెను. 1926 సంవత్సరములో ఇండియన్ మెడికల్ సర్వీసు నూతన రూపమును దాల్చెను. ఆపుడు, చెరి యర్ధరు ఐరోపియనులకును నొక హైందవుడీశాఖలో నుండవలయునని నిర్ణయింపబడెను. నాటినుండి నేటివరకు, 86 గురు ఐరోపియనులును, 47 గురు హైందవులు నీశాఖలో నుద్యోగములబడసియున్నారు. కావున, 'పిరకాను' పద్ధతి నమష్టించుటవలన, స్థితిగతులు చాలబాగుపడియున్నవి.

కొన్ని సంవత్సరములలో హైందవులకు నష్టము కలుగవచ్చును

ఇరువురు ఐరోపియనుల కుద్యోగ మొసగబడిన, నొక హైందవునకుకూడా యుద్యోగ మొసగవలయునను నీవిధానము నవలంబించుటవలన, నూతన ఐరోపియనునియామక సంఖ్య మీదనే, భారతీయుల నియామకసంఖ్యయు నాధారపడియుండవలసివచ్చినది. ఏ సంవత్సరమునందైనను ఐరోపియనుల సంఖ్య తగ్గిన భారతీయయభ్యర్థులకు యనుచితమగు నష్టము సంభవించుట నిజమేయని సైనిక కార్యదర్శి యొప్పుకొనెను. అట్టిదివరకు సంభవించియుండెను కూడాను. ఈ విషయమును భారతప్రభుత్వమువారు ఇండియామంత్రికి విన్నవించియుండిరి. ఇందుకు ఫలితముగా, యికముందు ఐ. ఎం. ఎస్. లో భారతీయు లాక్రమించుచుండెడి పదవులు ఖాళీపడినపుడు, పైన సూచింపబడిన సంఖ్యా విధానమునకు భంగము వాటిల్లకుండా, ఐరోపియను ఖాళీస్థలములకు దరఖాస్తులు పెట్టెడి ఐరోపియనుల సంఖ్య తగ్గుచున్నను, భారతీయుల నా ఖాళీస్థలములకు నియమింపవలయునని ఇండియా మంత్రిగారిప్పుడు ఆజ్ఞాపించియున్నారు.

ఐ. ఎం. ఎస్. ముఖ్యముగా సైన్యముకొరకే యుద్దేశింపబడినది

తీర్మానముపై వింకస్యు ముప్పటించుచు, సైనిక కార్యదర్శి వెరోపియను యుద్ధవైద్యులసంఖ్య, భారత యుద్ధవైద్యుల సంఖ్యకు రెండింత లుండవలయునని నిర్ణయించుటకు గల యావశ్యకతను వివరించిరి. ఐ. ఎం. ఎస్. ముఖ్యముగా సైన్యము కొరకే యుద్దేశింపబడినది. పైపద్ధతిని మార్చుట కవకాశము లేకపోలేదు గాని సార్వజనిక ప్రభుత్వమువారు కనుగొనిన గో, మార్పు జరుగును. తీర్మానమేమో యీ తరుణమున ఐ. ఎం. ఎస్. శాఖలో గొప్ప మార్పులను గావింపవలయు ననుచున్నది. ఇంతలకు తగిన సమయ మింకను యింకరాలేదు. ఈ సూచనలను గావరములో పెట్టుట కనేక ప్రతిబంధకములు గలవు. ఈ శాఖలో పనిచేయుచున్న లభింపగల యుత్తమ సరగతి మనుష్యుల క న్యాయము గలిగించుట కాదుగాను. తాత్కాలికముగా వీశాఖలో పనిచేయుచున్న యుద్యోగస్తులకు కూడా, పోటీపరీక్షల వలన యన్యాయము జరుగగూడదు. ఇంగ్లాండు నందలి యే విశ్వవిద్యాలయము నందైనను పోటీపరీక్షలు జరుగుట సాధ్యమై యుండదు. హిందూదేశములో నీశాఖ యుద్యోగుల నియమించుట కేర్పరుపబడిన పరీక్షాధికారులు తగినవారలని యేమో కొందరు చుండిరి. జయకరుగారు సూచించినట్లుగా, వారు తమ యిచ్చిన చాలికే యుద్యోగముల నొసంగుచుండుట లేదు. ఆంగ్లవైద్యులు గలవారికే ముఖ్యముగా నెన్నుకొనుటకు సంభవించి యుండలేదు. ఆంగ్ల పరీక్షలయందు యుత్తీర్ణులై యుండని యొకనికే పోయినసంవత్సరం వుద్యోగ మొసంగబడి యుండెను. నేను గావింపబడిన యుపన్యాసముల ననుసరించి మెలగింతు కొని, యీ న్యాయసహాయమంతను పరీక్షించుటకు ప్రభుత్వమువారు సంసిద్ధులు కాని, యనుచితసమయమున గొనిరాబడినట్టియు, అంగీకరించుటకు వీలులేనట్టియు నీ తీర్మానమునకు మాత్రము ప్రభుత్వమువా రంగీకారము నొసంగజాలరు.

గిడ్నీగారి సానుభూతి

ఎం ఆర్ జయకరుగారి పక్షమును తాము వహించు చున్నామని కల్నల్ గిడ్నీగారు నుడివిరి (హర్షధ్వానములు). 'కాని, హిందూదేశమునందు మాత్రమే ఐ. ఎం. ఎస్. పరీక్ష జరుగవలయునని తీర్మానము కోరుచున్నదా, లేక, భారత, ఆంగ్ల దేశముల రెండింటిలోను యేకకాలమున పరీక్ష జరుగవలయునని మాత్రమే తీర్మానము కోరుచున్నదా?' యీ సంగతిని గిడ్నీగారు దెలియ గోరిరి. రెండవదియే నిజమయిన యీ మాతీర్మానము బలపరచెదను.

జయకరుగారు — నా తీర్మానమేమో పరీక్ష హిందూస్థానమునందే జరుగవలయునని కోరుచున్నది, కాని, గిడ్నీగారి సవరణతో నా తీర్మానమునకు ప్రభుత్వమువా రొప్పుకొనెదరని గొప్పవారలగు సభ్యులు నాకు దెలుపగలిగినచో, భారత, ఆంగ్ల దేశముల రెండింటియందు నీపరీక్ష జరుగుటకు నే నొప్పుకొందును.

కల్నల్ గిడ్నీగారు — ప్రభుత్వమువారి సూచనలను నే నంగీకరించను. నేను! కాని, యీ సవరణకు జయకరుగారు సుముఖులైనారు కాన, వెరోపియను సభ్యులు వారి తీర్మానమును బలపరచెదరు.

జయకరుగారు — అటులనే కానిండు. వెరోపియను సభ్యులు సవరింపబడిన తీర్మానము నొప్పుకొనుటకు సంసిద్ధులగుచో, సవరణకు నేనొప్పుకొనెదను.

సర్ డార్సీ లిండ్సేగారు — వెరోపియను సభ్యుల యభిప్రాయమును తగిన రీతిని కనుగొనియుండక పోయినను, యీ తీర్మానమును వారు బలపరచెదరనియే నా నమ్మకము (కరతాళధ్వనులు).

గిడ్నీగారి యుపన్యాసము

తీర్మానముపై కల్నల్ గిడ్నీగా రుపన్యసించుచు, ఐ. ఎం. ఎస్. ముఖ్యముగా సైన్యముల కొరకే యుద్దేశింపబడినదనియు, భారతప్రభుత్వముక్రింద పనిచేయుచున్న యున్నతపదవులను యుద్యోగస్థులకు వైద్యసహాయము గావించుట కయ్యది యావశ్యకముగ మరుపురాదనలో తగినంతబలము లేకపోలేదని నుడివిరి. కాని, పోటీపరీక్షలద్వారా యున్నతోద్యోగుల నియామకమును గావింపకూడదనుట కెయ్యది తగిన కారణము కాజాలదు. ప్రస్తుతము ఐ. ఎం. ఎస్. లో పనిచేయుచున్న ఆంగ్లోద్యోగస్థులు మునుపటివారియంత గట్టివారు కాగని స్వానుభవమువలన నేను కనుగొనియుంటిని (వినుడు, వినుడు) వైద్యవిషయములో హిందూస్థానమునకు స్వరాజ్య మొసంగబడవలయుననియే యనేకవ్యాపకులు మొదటినుండియు యభిప్రాయపడుచుండిరి. అంతేకాదు, హిందూస్థానమునందు మాత్రమే యీపరీక్ష జరుగవలయుననియు వారు నుడివెదరు కాని, నేను హైందవ విశ్వవిద్యాలయము లన్నింటిలో తగినశిక్షణ యొసంగబడుచుండుట లేదుగావున, పిల్లలెల్లగానే ముందుకు పోవలయునని వారి యభిప్రాయము. కావుననే భారత, యాంగ్లదేశముల రెండింటియందును యేకకాలమున పరీక్షలు జరుగవలయునని నాకు నుడువుచుండుట.

గిడ్నీగారి సూచనల నంతర్గ్రహించి మెచ్చుకొనుచు, సర్ డార్సీ లిండ్సేగారొక సవరణను ప్రతిపాదించిరి.

ఆచరణలో అధినివేశ ప్రతిపత్తి

ప్రభుత్వ సభ్యుడు ఈ విషయములో హిందూదేశమున కధినివేశ ప్రతిపత్తిని యొసంగవలయునని ప్రభుత్వమువారికి యాతురతగా నున్నదని సర్ ఫ్రాంకు నాయిస్ గారు నుడివిరి. స్వామ్యాటికి మెడికల్ కౌన్సిలు (శాసన నియమితమగు వైద్యసంఘము) నొకదానిని స్థాపించుటకు ప్రభుత్వమువారు తలపెట్టియున్నారనియు, యీ కౌన్సిలు వారికిని, ఆంగ్లదేశమందలి జనరల్ మెడికల్ కౌన్సిలువారికిని గల సంబంధము ఆస్ట్రేలియా మొదలగు అధినివేశముల యందలి కౌన్సిళ్లవారికిని, జనరల్ కౌన్సిలు వారికిని గల సంబంధమువలెనే యుండునవియు ప్రభుత్వసభ్యులు నుడివిరి. వివరముల త్వరలోనే దెలుపుటకు వాగ్దాన మొనరించిరి.

పంచదారులు ప్రకృతివిరోధములు

డాక్టరు బి. యస్. మూంజేగారు పిదప మాట్లాడుచు, ఇదివరలో హిందూస్థానమున పనిచేసియుండి సింధను గైకొనుచున్న వారలు కొందరీ దేశమును గురించి యేమేమో ప్రకృతివిరుద్ధముల వ్యాప్తి గావించుచున్నందువలన మాత్రమే వెరోపియను అభ్యర్థులు తమ్ము కిక్కడకు వేతనము మిందులు మాత్రమే సౌకర్యముల కొరకై చేరము సాగించుచుండిరని నుడివిరి. ఐ. ఎం. ఎస్. లో తాత్కాలికముగా పనిచేయుచున్న వారల పదవు లింతకాలమునకు భాయపరుపకుండా యుంచబడుట కిట్టి కారణమును తమకు గోచరించుట లేదని డాక్టరుగారు నుడివిరి.

వెరోపియనులు హైందవ వైద్యులను సలహా కోయుట లేదా?

100 కి 88 స్థలములనే భారతీయుల కొసంగవలయునని ఇండియా మంత్రిగా రేర్పరచిన మాత్రమూ కోలగినగాని యీ తీర్మానమువలనగాని, దీనికి ప్రతిపాదింపబడిన సవరణవలనగాని హిందూస్థానమున కట్టిలాభమును సమకూరనేరదని పండిత హృదయనాథ్ కుంజ్రూగారు నుడివిరి. జాతి, వర్ణవిచక్షణను పాటింపక, తగిన నేర్పుగల హైందవ వైద్యులను, వెరోపియను లావసరమొచ్చినపుడు తమసామాన్య జీవితములందు సలహా కేయుటలేదా? యని పండితులు ప్రశ్నించిరి.

సైనిక కార్యదర్శి తిరుగా నుపన్యసించుట

న్యాయవర్తి యంగ్ గారు చర్చను జవాబొసంగుచు, పరిస్థితులలో గలిగినమార్పును గ్రహించి, ముందు 100 కి 88 స్థానములను భారతీయుల కొసంగవలయుననెడి నియమమును మార్చదల పెట్టవచ్చుననియు, యీ విషయమున మాత్రము తీర్మాన మప్రస్తుతమనియు ప్రభుత్వమువారు భావింపవలసి యున్నదనియు నుడివిరి. ఇప్పటికీ, ఇంగ్లండులోను కూడా పరీక్ష జరుపుటకు చిక్కులనేకము లుండెను కావున, ప్రభుత్వమువారు తీర్మానమును గాని సవరణను గాని యంగీకరింపజాలరు.

తీర్మానము నెగ్గెను.

కాని, తీర్మానమును వోటునకు పెట్టగా, అధిక సంఖ్యాకు లంగీకారమును సూచించిరి. కావున తీర్మానము నెగ్గెనని ప్రకటింపబడెను (అధికారేతరుల హర్షధ్వానములు)

సవరింపబడిన తీర్మానము

సవరణ గావింపబడిన జయకరుగారి తీర్మానము "పదునాలుగు సంవత్సరములుగా నిలిపివేయబడిన ఐ. ఎం. ఎస్. పోటీపరీక్షను పునరుద్ధరించి, ప్రతిసంవత్సరము దానిని హిందూదేశములోను, ఇంగ్లాండునందును యేకకాలమున జరుపవలయుననియు, యీపరీక్షలో, హిందూదేశమందు తెలాయన్సుగల వైద్యవిద్యలను గలవారికే పాల్గొనవీయవలయుననియు ప్రభుత్వమువారిని కోరుచున్నది."

ఆజెండా కాగితములో గజ్జర్, కుమార్ గంగానంద సింహా, లహిరిచౌధ్రి, ఎం. కే. ఆచార్యగారి పేర్లనుగల తీర్మానములు ప్రతిపాదింపబడ లేదు.

సెటే సమావేశ మంతటు ముగిసెను. రేపటిదినా సమావేశ మగును (ఆ. ప్రె)

ఖబురులు

మద్రాసు శాసనసభ నైయెలెక్షను

జె. సింహాచలంపంతులుగారి అభ్యర్థిత్వము

గుంటూరుజిల్లాతరఫున నిదివరలో సభ్యులుగానున్న మి॥ రా॥ శ్రీ పి. ఆంజనేయులుగారు రాజీనామా యిచ్చుట చే ఖాళీయగు స్థానమునకు గుంటూరు జిల్లాబోర్డు ఉపాధ్యక్షులగు శ్రీ॥ గార్ల- సింహాచలంపంతులుగారు అభ్యర్థిగా నిలిచెదరని తెలియుచున్నది విలేఖరి

శ్రీశైల దేవాలయాభివృద్ధి మండలి

పైమండలి యొక్క-సభ రాబోవు శివరాత్రి రోజున (26-2-30) మధ్యాహ్నము 3 గం. శ్రీశైలదేవాలయమునందు జరుగును. ఈమండలి సభ్యులెల్లరు సభకు దయచేయ ప్రార్థితులు

సభాకార్యక్రమము

(1) మండలి కార్యములు నడుపుటకు పలయునిబంధనలు చేయుట. (2) కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకొనుట (3) 1930-31 సంవత్సరమున దేవాలయాభివృద్ధికై యేయేకార్యము లను జరుపవలె ననువిషయము యోచించుట. (4) ఈకార్యము లకు పలయు ధనమును ప్రోగుచేయుటకుగాను జనుల కెల్లరకును విజ్ఞప్తులు పంపుట (5) 5 లక్షల రూపాయల లాటరీవేయు విషయము ఆలోచించుట (6) తదితర విషయములు యీసభ లో చర్చింపబడును ఈసభకు రాదలచిన సభ్యులు, తాము విచ్చేయు తేదీ ముందుగా క్రింద సంతకము చేసినవారికి తెలిపిన బస ఏర్పాటులు చేయుటకు వీలుండును.

పి. రామయ్య
శ్రీశైలదేవాలయాభివృద్ధి మండలి అధ్యక్షులు

9-వ ఆంధ్రవిద్యార్థిమహాసభ

అనివార్యములగు ఆవాంతరములవలన మహాసభ ఇంతవఱకు జరుగుటకు వీలయినదికాదు

సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు అధ్యక్షులు గానుండుటకు దయతో నంగీకరించిరి. వారియనుమతిప్రకార ముగా మహాసభను ఫిబ్రవరి 8, 9 తేదీలలోగాని జరుపుటకు వీలుండదు-అని విన్నవించుచున్నాము

ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు చెందిన కళాశాల, ఉన్నత పాఠశాలాధికారులు ఆయావిద్యాలయములనుండి వచ్చు ప్రతిని ధులపేర్లు (కళాశాలకు ఆరుగురు, ఉన్నతపాఠశాలకు ఇరువురు) ప్రతినిధిరుసుము (ఒక్కొక్కరికి అర్థరూపాయి చొ॥) తో పాటు ఫిబ్రవరి 5 వ తేదీలోగా కార్యదర్శికి అందునటుల పంపింప ప్రార్థించుచున్నాము

కాన్ఫరెన్సు జరుగు తేదులు 8, 9 ఫిబ్రవరి ఎల్లరు అన్నివిధముల మనఃపూర్వక సాహాయ్యమును చేయ ప్రార్థించుచున్నాము

26—1—30 రాజమండ్రి. } బి. ఎస్. నారాయణ, కార్యదర్శి

కృష్ణామండల కరణములకు విజ్ఞాపన

కరణములకును మునసబులకును అభిప్రాయభేదము లేర్పడుటకు తగినకారణములు గలవిధులతో పనులను నిర్వర్తించవల సియుండ, 'సంయుక్తసంఘముకంటె ప్రత్యేక సంఘమొకటి యుండుట కరణముల అభివృద్ధికి కారణము కాగలదని పలువురు సలహాలనిచ్చుచుండుటచేతను, ది 1-1-30 వ బెజవాడలో సమావేశమైన ఆంధ్రరాష్ట్ర కరణముల తీర్మానము ననుసరించియు, ప్రత్యేక సభను జరుపుట యత్యవసరమైయున్నదని ఉద్యోగ ధర్మములందు నిపుణులగు సోదరులకు తెలియకపోదు కృష్ణాజిల్లా గ్రామకరణముల సభను జరుప ది 2-2-30 తేది పగలు 11 గంటలకు, బెజవాడ కరణముగారగు శ్రీయుత ఉప్పలూరి వెంకటగోపాలరావు పంతులుగారియింట (గవర్నరుపేటలో) ఆహ్వానసంఘము నేర్పరచుటకు నిశ్చయించియున్నారము కనుక అన్ని తాలూకాలనుండియు, ఆహ్వానసంఘమునందు చేరదలచినట్టియు, సభానిర్వహణమునకు తగు ప్రోత్సాహము జూపునట్టియు, అభిమానపూరితులగు ప్రతికరణమున్ను తప్పక దయచేసి పాల్గొని చేయూత నొసంగ ప్రార్థితులు

ఆంధ్రరాష్ట్ర కరణముల మహాసభను జరుపు భారము కృష్ణామండల కరణములకు ఆంధ్రసోదరోద్యోగియులు వదలిన అవకాశమును పోగొట్టుకొనక యీసభకు కూడను పైసమావేశ సమయమున ఆహ్వానసంఘము నేర్పరచి ఆంధ్రరాష్ట్ర సభను జరుపుటకు తగుసాయమును చేయవలెనని కృష్ణా మండలము వారి విన్ని రాష్ట్రము నందలి యితర మండలముల సోదర కరణములను కోరుచున్నాము

కాటూరు రామకృష్ణయ్య-కరణం-కాటూరు
కొటికలపూడి దుర్గాప్రసాదరావు-కరణం-కొటికలపూడి
కొటికలపూడి కుటుంబరావు కరణం కేతవరొండ
ఉప్పలూరి వెంకట గోపాలరావు-కరణం-బెజవాడ
వల్లూరి వెంకట సుబ్బారావు-కరణం-నేకునపల్లూరు
ఆదిదం శ్రీరాములు-కరణం-చాగంటిపాడు
నండూరి సింహాద్రి అప్పలాచార్యులు-కరణం-కానుమోలు
మానికొండ సత్యనారాయణ-కరణం-మానికొండ
చిన్నకోట వెంకట కృష్ణారావు కరణం-చంద్రాల

కాంగ్రెసు; యువకులు

ప్రస్తుత రాజకీయపరిస్థితులు కడు సందిగ్ధావస్థయందున్నవి దేశీయనాయకు లనబడువారిలోనే పరస్పరభేదాభిప్రాయములు జనించి క్రొత్త క్రొత్త పార్టీలను సృజించి కాంగ్రెసు గడించినప్రతిష్ఠకు భంగ మాపాదింపనున్నారు కాంగ్రెసుయొక్క అత్యంత ప్రమాదయుతమైనదను, పలుకుబడితోడను ఉన్నతస్థితికివచ్చిన నాయకు లిపుడు కాంగ్రెసును తీవ్రముగా నిరసించుచున్నారు కాంగ్రెసునందలియలజడి గ్రహించి మితవాదులు తమ యిష్టానుసారము కాంగ్రెసును దూషించుచున్నారు పండితమాలవ్యా మొదలగు జాతీయవాదులు సైతము కాంగ్రెసును తృణీకరించి కాంగ్రెసు నిర్ణయములకు భిన్నముగా ప్రవర్తించుచున్నారు కావున కాంగ్రెసుయొక్క ఆదేశములను నిర్విఘ్నముగా, దొర్జన్యరాహిత్యపద్ధతిపైని కొనసాగించుటకు యువకు లమితోత్సాహులై, అనుపమాన ధైర్యసాహససమేతులై, అత్యంతత్యాగశీలురై యుండవలయును రాజకీయ, సాంఘిక, ఆర్థిక సమస్యలన్నియును యువకుల సహాయ, కష్టములమూలముననే పరిష్కరింపబడుచున్నవి భారతదేశ దాస్యవిముక్తి యువకులహస్తములందే కలదు మాతృభూమియందభియనురాగమును, మమతను, కృతజ్ఞతను వెల్లడించుటకు అపూర్వావకాశము కన్పట్టుచున్నది లాహోరులో పండితజవహర్ లాల్ నెహ్రూగారు ఎత్తిన స్వాతంత్ర్యపతాకమును దింపకుండుటకు యువకులు ఆత్మార్పణమున కయినను సంసిద్ధులై ఉండవలెను దేశశ్రేయోభిలాషులగు యువకులకు ఇట్టి అమూల్యావకాశముదొరకుట దుర్లభము అసమానకార్యదక్షత ధైర్యోత్సాహపరతంత్ర, కష్టసహిష్ణుత మొదలగునవియే భావి భారత స్వరాజ్య సౌధనిర్మాణమునకు పునాది కుపయోగపడు ఉపకరణములు. నిర్మింప కంకణముకట్టికొనిన దేశసేవాపరతంత్రులు గాంధి, జవహరిలాల్ నెహ్రూలు. సౌధమునందు సకలభోగముల ననుభవించునది భారతజాతి అప్పుడే భారతమాత షోడశకళలతో విరాజిల్లుచు తదితర దేశములకంటె అగ్రస్థానము వహించి పూర్వౌన్నత్యమును పొందగలదు ఆంధ్రయువకులు మాతృభూమిసేవయందలి అసమాన సేవాధురీణులై, మహాత్ముని ఆజ్ఞల శిరసావహింపుచు, భారతదేశ కల్యాణమునకు తోడ్పడి ఖ్యాతి గాంచెదరుగాక.

బెజవాడ ఇంటూరి వెంకటేశ్వరరావు.

నిమ్నజాతులవారికి గవర్నమెంటు సహాయము చేయుటలేదు

విజయనగరం మహారాజావారి కాలేజిలో చిరకాలము నుంచి, నిమ్నజాతుల విద్యార్థులకు, సగముజీతము వసూలు చేయుచుండిరి అందుచే నిమ్నజాతులవారికి చదువుకొనుటకు ప్రోత్సాహకరముగానుండి ఎక్కువమంది నిమ్నజాతి విద్యార్థులు చుట్టుపట్ల గ్రామములనుంచివచ్చి ఈ కాలేజిలో చదువు నభ్యసించుచున్నారు కాని ఈ సంవత్సరము, నిమ్నజాతి విద్యార్థులందరూ, పూర్తిజీతములు చెల్లించవలసినదనియూ, అట్లు చెల్లించనియెడల, విద్యార్థులపేర్లు రిజిష్టరునుంచి తీసివేయబడుననియూ కాలేజి అధికార్లు, విద్యార్థులకు తెలియజేసిరి ఈ విషయకరముగ వచ్చి విచారించుటకే నిమ్నజాతీయ విద్యార్థులందరు కలసి కాలేజి ప్రిన్సిపాలుగారి దగ్గరకువెళ్ళి, తమకు ప్రతిసంవత్సరం ఇచ్చుచున్న కన్సెషను ఈ సంవత్సరం తీసివేయుటకు కారణమడుగగా "గవర్నమెంటు ప్రతిసంవత్సరం, నిమ్నజాతి విద్యార్థులనిమిత్తమై కొంత గ్రాంటు ఈకాలేజికి ఇచ్చుచుండిరనియూ, ఆ గ్రాంటు 2 సంవత్సరములనుండియూ ఈకాలేజికి ఇవ్వుటలేదనియూ, కాలేజి అధికారులు గవర్నమెంటుకు ఈవిషయముపై ఎన్ని ఉత్తరములు వ్రాసిన, జవాబు ఇప్పటికి రాలేదనియూ, తెలియజేసిరి అందుచే నిమ్నజాతీయ బాలురందరూ ఇటుపై పూర్తిజీతములు చెల్లింపవలసియున్నది ప్రస్తుతము ఈకాలేజిలో నిమ్నజాతీయ విద్యార్థులు 100, 105 మందికి మించియుందురు వీరందరూ స్వయప్రయోజనములేపనికి ఇంతవరకూ చదివి ఈవార్త తెలిసి, చదువుమానివేసి పెట్టుకొనుటకు మనస్సొప్పక, చదువుకొనుటకు సామర్థ్యతలేక కట్టిబిక్కుగా పడియున్నారు.

పంచముఖేశ్వరరావు.

మదరాసు మార్కెట్ రిపోర్టు

(29-1-30)

సీమజవుళి దినుసులు

ఇరువది గజముల పీస్ ధరలు రు అ పై

కోరకంబళ్లు — "మంగినమార్కు" 22 × 22 (బి) రు 7-15-0 సాధారణరకము రు 7-5-0 "సింహము" 23 × 23 (బి) రు 7-11-0 సాధారణరకము రు 7-1-0 "ఇంజను" 32 + 22 (బి) రు 7-11-0 "సింహము పాము" 22 + 22 (బి) రు 7-10-0 సాధారణరకము రు 7-0-0 "అమెజాను" 23 + 23 (బి) రు 7-11-0

చలువ — "మంగిన" 22 + 23 (బి) రు 9-0-0 సామాన్యరకము రు 7-15-0 "సింహము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-10-0 "సింహము, పాము" 23 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-9-0 "అమెజాను" 22 + 22 (బి) రు 8-6-0 సామాన్యరకము రు 7-8-0 "ఏనుగు" 23 + 22 (బి) రు 8-5-0 సామాన్యరకము రు 7-7-0.

చలువమల్లు — 1708 (సెట్) రు 11-9-0 1508 రు 11-8-0 1808 రు 10-10-0 సై 4 రు 6-7-0 సై 5 రు 7-8-0 78078 రు 7-9-0 టి. టి. 78 రు 7-10-0 గ్లాస్ గో "9000" రు 12-0-0

నూలు

40 నంబరు (సీమ 5 పౌ కట్టలు) — టాప్రి రు 5-6-0 చలువ (8°ంX) చలువ ('ఎనిటిక్యాట్') రు 6-0-0 చలువ (నాగకన్యక) రు 6-1-0 చలువ (గుప్తి) రు 6-5-0 చలువ (గ్రద్దజెండా) రు 6-1-0 కచ్చగుత్తము (ఎఱ్ఱ) రు 7-6-0 టి. రక్ క్రాస్ట్రీక్ అనాన్ రు 8-6-0

40 జపాను (పదిపౌనులకట్ట) అయిదు పత్రములు కలర్ బాల్ రు 10-10-0 కెమరీ రు

60 సీమ (5 పౌనులకట్టలు) — అడక త్తెర రు

టి. (ఎఱ్ఱ) "సాక్టీలంకల" మార్కు రు 14-12-0
పై రుదుకారము రు 8-4-6 ఎద్దుగడియారము రు 7-10-0
పాల్లుబల్లు రు 8-0-0
కెన్నిల్స్ రు 7-12-0
కిరాబాడ్డి రు 8-0-0
కెల్ల "బంగారు" రు 9-13-0
ఇండియా బ్రిటానియామార్కు కెల్ల రు 9-13-0
2/64's Rs 8-4-0 2/84's రు. 12-12-0
ఇత్తడిరేకులు — (డిట్ రేక్) రు 243-0-0
డిటో (క్రూపాయర్) రు 287-0-0
రాగిరేకు రు 827-0-0
డిటో రు

సిమెంటుపీపా వెల:—

బిర్డ్ హౌస్ ("చెయ్యి") రు 11-2-0
జర్మను "స్టాగ్" రు జర్మను "టవర్" రు 9-8-0

చక్కెరమార్టుయొక్క ధర:—

జావా "కలి" రు 23-14-0, ఫిబ్రవరి 23-12-0. మార్చి రు 23-12-0 ఏప్రెల్ రు 23-12-0

వేరుసెనగ నూనె

కీపాలకు రు 95

ఆముదము

(మిల్ డెలివరి) రు 102

వడ్లుచేసినతోలు ఒక 1-కి ధరలు

ఆవుతోలు (8 టు 9) "ఆర్కంప్రైన్" రు 0-14-0 టు 0-14-6
" (సిరి) " రు 1-0-9 టు 1-1-4
" (7-9) వెంకటాపట్నం రు 0-14-7 టు 1-0-0
" (కేరిక) రు 1-1-3 టు 1-1-6
" 6½ టు 8½ బెజవాడ్సు రు 0-14-6 టు 1-0-3
" (6 టు 7½) విజయనగరము రు 0-15-8 టు 1-0-6
" (7 టు 7½) ఏలూరు రు 0-15-1 టు 0-15-4
గొఱ్ఱెతోలు రు 0-9-8 టు 0-9-6
గొఱ్ఱెకూడతోలు రు 1-0-9 టు 1-1-6
ఆవుకూడతోలు రు 1-9-5 టు 1-12-5

వెండి బంగారముల ధరలు

వరహ 1 కి (టోపధర) రు 18-5-9
బంగారము (ఇంగ్లీషుబార్) తులం 1 కి రు 21-10-0
" (దింటు బార్) " రు 21-6-0
వెండి బార్ 100 తులములు రు 49-12-0

చెన్నపురి కార్పొరేషను

చిన్నఉద్యోగులకు సెలవులు పెన్షనులు

నత్యమూర్తిగారి ప్రతిపాదన

చెన్నపట్నము, జనవరి 28 — "కార్పొరేషనువారు, కొంత ఉద్యోగులను పనివారిని ఇంక ఘోరమగు స్థితియందుంచి యున్నారని నాకింతవరకును తెలియదు. ఎన్ని వత్సరములు సేవచేసినను గూడ, ఎంత జబ్బుపడినను వారికి జీతముమీద సెలవు నొసగకపోవుచుండుట ఘోరముగాదా?" అని నుడువుచు జె. ఎ. నటేశనుగారు నిన్న సాయంత్రము కార్పొరేషను సభయందు సత్యమూర్తిగారి ప్రతిపాదనను బలపరచిరి. కార్పొరేషను సభ నిన్న సాయంత్రము సరిగా 5 × 15 నిమిషములకు సమావేశమాయెను. అధ్యక్షులు ఎ. రామస్వామి మొదలియారు కంఠవరమునందనివార్యములగు కారణములచే నిలచిపోవుటచే ఎస్. ఇ. జేమ్సుగారు నిన్నటిసభకు అగ్రాసనాధిపతులుగ నెన్నుకొనబడిరి.

సత్యమూర్తిగారు, ప్రధమమున "స్పెన్సర్ హ్యాము రోడ్డుమీది టేకవర్తకులపై ప్రాసిక్యూషనుల నిలుపవలెనని అత్యవసరమగు ప్రతిపాదనను గావించుటకు కనుమతిని గోరగా సభవారంగీకరించిరి.

రైల్వేకంపెనీ—కు కుంట్ను

రైల్వేకంపెనీవారిపైగూడ కేసులపెట్టవలెనని కేసు టకు ప్రభుత్వమువారి అనుమతిని గోరుచు తీర్మానింపగా— భారతప్రభుత్వమువారంగీకరింపనందుకు కారణముచే స్థానిక ప్రభుత్వమువారు త్రోసివేసిరి. ఈ తీర్మానమును భారతప్రభుత్వమువారి కందజేయవలెననియు, లేనియెడల అందుకు కారణములైన దెంపవలసినదనియు గోరుచు సత్యమూర్తిగారు ఉపపాదింపగా నంగీకరింపబడెను.

కార్పొరేషను ఉద్యోగులు—సెలవులు పెన్షనులు

కార్పొరేషనునందు దొక్క వత్సరముకంటె నెక్కువ కాలము సేవచేసిన ప్రతివారికిని, పర్మనెంటు ఉద్యోగులకొసగబడు సెలవులు మొదలగు హక్కుల నొసగవలెను. నూతనము నిరకరించుచు స్థాయిసంఘమువారు గావించిన తీర్మానముపైనను పెమ్మటవచ్చు జరిగెను. చిరకాలముగా గుమాస్తాలుగా పనిచేయుచున్న వారి సంఖ్య 28 వందలలోపు అనియు, వీరికి సెలవులు 5, 10 వేలవరకగుననియు కార్పొరేషనునందు గల పనివారిని బంట్రోతులను గూడ గలుపుకొని వారికి గూడ సెలవుల అలవెన్సుల నొసగుచెడల సం॥ కు లక్షరూప్యములకంటె ఎక్కువ ఖర్చగుననియు స్థాయిసంఘమువారు మాదించిరి.

"ఈ విషయమును తిరిగి స్థాయిసంఘమువారికి పంపి దానిని సాదరముగ విచారణచేయవలెనని గోరవలెను" అని సత్యమూర్తిగారు ఉపపాదించుచు పర్మనెంటు ఉద్యోగములకు అనేకఉద్యోగములను ఉద్యోగశాఖలను గూడ ఖర్చు తగ్గించుకొనుటకుగాను 'టెంపరరి' అని పేరొక్కనుమి సదరు పదవులను దుర్వినియోగ కొనసాగించుచున్నారని నుడివిరి. 10,15, 20 వత్సరములుగా పనిచేయుచున్న వారును వారి యుద్యోగపదవులను గూడ టెంపరరీ అను పేరు క్రిందనే యుంచబడుచున్నారు. వారికి పర్మనెంటు ఉద్యోగులకుండవలసిన హక్కులన్నియు నుండవలెను. అన్ని యుద్యోగశాఖల సందర్భమున ఈ పద్ధతిని వెంటనే అమలులోనికి దీసుకొని రావాలెనియెడల కొన్నిశాఖల సందర్భమునకైనను వెంటనే అమలులోనికి దెచ్చి పిమ్మట క్రమముగా నితరశాఖలకుగూడ వర్తింపజేయవలెను అని సత్యమూర్తిగారు నుడివిరి.

వి. చక్కరైచెట్టి, పి. రంగస్వామి చెట్టిగార్లు మాటలాడుచు ఉద్యోగులయెడల కాంతకనికర మున్నను, ధనము లేనపుడు చేయదగిన దేమియు లేదని నుడివిరి.

కొన్ని శాఖలలో గుమాస్తాలకును, చిరకాలముగా పనిచేయుచున్న బంట్రోతులకును ప్రివిలేజి లీవుగాని సిక్ లీవుగాని లేదా యని జె. ఎ. నటేశనుగారు ప్రశ్నింపగా లేవని కమిషనరు ప్రత్యుత్తర మొసగెను. అందుపై నటేశనుగారు ప్రతిపాదనను బలపరుచుచు ఇది చాలఘోరమనియు, హైకోర్టుకంటెను, స్థానికులకుగూడ ఇట్టిసెలవుల నొసగుచుండగనియు, కార్పొరేషనుద్యోగులస్థితి ఇంత అధ్వాన్నముగ నున్నదని తనకంతవరకు తెలియదనియు నుడివిరి.

మదనగోపాలునాయుడుగారు ప్రైవేటు...

బి. బ. గోవిందనారాయణస్వామిచెట్టిగారు ప్రతిపాదనకెదురుచెప్పుచు, స్థాయిసంఘమువార్లు తిరిగి విచారించి లాభములేదనియు, పన్నులను హెచ్చించుట కెవ్వరు నంగీకరింపరనియు, అంతగా అవసరముచో, సభవారే తీర్మానించవలసినదనియు నుడివిరి.

ప్రతిపాదనను వోటునకు బెట్టగా అంగీకరింపబడెను.

సిడెన్హాము రోడ్డునందు టేకు కలపవర్తకులు రోడ్డు ప్రక్క ప్రదేశమున కలపను నిలువచేసినందుకు శిక్షార్హులగుటకు పన్నును విధించి ప్రాసిక్యూషను గావించుటను గురించి చర్చించుటకు సభాకార్యక్రమము నిలుపవలసినదని సత్యమూర్తిగారు ప్రతిపాదించుచు, ఇంగు కార్పొరేషను అధికారులు, సభా తీర్మానముల నములులో పెట్టిరిగాని, ఇంకెట్టి తప్పును చేయలేదని నుడివిరి. కలపవర్తకులు 40 వత్సరములుగా, రోడ్డు ప్రక్క ప్రదేశమున కలపను నిలువజేసికొనుచున్నారు. అయితే బాల మొక్కమారుగా మానుట కష్టము. ఇందుకు రెండు మూడు వత్సరములుపట్టును. ఈలోగా, అధికారులు కఠిన చర్యలను దిగుటము ంచిది గాదు. కలపవర్తకు లిపుడు ఎక్కువ లాభకరముగ లేదు. అందుచే నిట్టి హెచ్చుపన్నులవలన నా వర్తకము పడిపోవును. ఇది పట్టణమునకు మంచిదిగాదు. ప్రాసిక్యూషనులను నిలిపి, వర్తకులతోగూడి యొకవిధముగు రాజీకుదుర్చుకొనుటకు కమిషనరును గోరుచున్నాము అని సత్యమూర్తిగారు నుడివిరి.

కె. శ్రీరాములునాయుడు, మదనగోపాలునాయుడుగార్లు కల్మంటపము, వాల్టాక్సు రోడ్డు లందలి కలప వర్తకుల విషయమునుగూడ నీ సందర్భమున విచారణ చేయవలెనని గోరిరి.

కమిషనరు మాటలాడుచు, మెస్సూలు ప్రకారము పన్నుల వసూలు చేసితీరవలెననియు, దానిని తగ్గించుటకుగాని, మానుటకుగాని తనకధికారము లేదనియు నుడివిరి.

వి. చక్కరైచెట్టిగారి ప్రతిపాదనపైన, సిడెన్హాం రోడ్డున దుకాణములయెదుట మూడుఅడుగుల భూమిని, న్యాయముగు రేటునకు వర్తకులకు కవులునకిచ్చు విషయమును ఆలోచించుటకును, అవిషయమున న్యాయశాస్త్రజ్ఞుని అభిప్రాయమును గైకొనుటకును, ఈలోగా ప్రాసిక్యూషనుల నిలిపియుంచుటకును తీర్మానింపబడెను.

ఉచిత పఠనాలయములు

పిమ్మట సభవారు కార్యక్రమపట్టికయందలి యంశముల చర్చించుచు ప్రతినిధిజనునందును సామాన్యముగా నాల్గుకంటె మించకుండ ఉచిత పఠనాలయముల నేర్పరుచుటకును, పఠనాలయముల కగు ఖర్చులో సగము మొత్తమును, నెల 1 కి రు 10 లకు మించకుండ విరాళముల నొసగుటకును తీర్మానించిరి.

మాంబళమునందు నీటి కొళాయిల నేర్పరుచుటకు రు. 16 లక్షల వ్యయమును ఆమోదించిరి.

మహాభారత విమర్శన

98-2

గ్రంథకర్త:—పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు

పాండవులు భారతీయులుగాక త్రివిష్టపదేశీయులనియు, కౌరవపాండవులు [illegible] ద్రౌపది [illegible] కాదనియు, ద్రౌపదీ వస్త్రాపహరణాదికి మూలము [illegible] మహాభారతచరిత్రము" అను పేరితో నీ గ్రంథము [illegible] భాగములు [illegible] ప్రత్యేకముగ అచ్చొత్తించి చేర్పబడినవి [illegible] 260 పేజీల గ్రంథము వెల రు 1-4-0 మాత్రమే.

కొవ్వూరు, రాయవరము తూర్పుగోదావరిజిల్లా.



Printed and published by K. Nageswara Rao. Editor, Andhrapatrika Power Press, 6 & 7, Thambu Cherty Street, Madras.